ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-10-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 267 పేజీలు: 8 వెల: 6.50

మూడోసారి పోటీకి ఇష్టమే: ట్రంప్

భారత్, పాక్ సరిహద్దులు మళ్లీ ఉద్రిక్తం

5లో



# అల కల్లోలం

# 'మొంథా' టెర్రర్

## అంతర్వేది సమీపంలో తీరాన్ని తాకిన తుఫాన్

## గంటకు 90 నుంచి 100 కి.మీ వేగంతో ఈదురుగాలులు



విశాఖలో పెనుగాలులకు చెట్టు కూలిపడిన దృశ్యం

భారీగా ఆస్తి, పంట నష్టం

వణికిన తీరప్రాంత జనం..

లోతట్టు ప్రాంతాల నుంచి పునరావాస కేంద్రాలకు తరలింపు

కోనసీమలో మహిళ మృతి

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను తీరాన్ని తాకింది. కాకినాడ మచిలీపట్నం మధ్య అంతర్వేదిపాలెం సమీపంలో తీరాన్ని తాకింది. పూర్తిగా తీరం దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కి.మీ వేగంతో గాలులు వీచినట్లు అంచనా తీరం దాటే ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో తీర ప్రాంత జిల్లాల్లో భారీగా గాలులు వీస్తున్నాయి. తుపాను ప్రభావంతో కాకినాడ, కోనసీమ, ఏలూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 24 గంటల్లో తీరప్రాంతంలో 15 నుంచి 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అంతర్వేదిపాలెంలో తీరం తాకిన మొంథా తుపాను గడిచిన దాదాపు 12 గంటల్లో గంటకు 17 కి.మీ. వేగంతో కదిలిన తుపాను మచిలీపట్నానికి 20 కి.మీ.దూరంలో తుపాను >>2



కాకినాడ తీరంలో సముద్ర అలల ధాటికి ఛిద్రమైన రహదారి

# తెలంగాణలో హై అలర్ట్

## రాష్ట్ర వ్యాప్తంగా 3 రోజులు భారీ వర్షాలు

## పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ

## కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబరు28:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మొథా ప్రభావంతో తెలంగాణలో భారీ వర్షాలు పడటం ప్రారంభించాయి. రాగల మూడురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది. ఈ మేరకు ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. ఈ మూడు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరం లేకుండా బయటకు వెళ్లరాదని సూచించింది. 24 గంటల్లో మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిద్దిపేట, భువనగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హన్మకొండ, జనగాం, సిద్దిపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. గడిచిన 24గంటల్లో ఆసిఫాబాద్, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండతో పాటు పలు చోట్ల మోస్తరు >>2

# తుఫాన్‌పై పూర్తి అప్రమత్తం



మంగళవారం మొంథా తుఫానుపై డిప్యూటీ సిఎం పవన్‌తో కలిసి సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

క్షేత్రస్థాయిలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది

ప్రజలకు అండగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ

## నష్టాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుఫాను ప్రభావం నుంచి ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రకృతి పరీక్షిస్తే, పరిపాలన రక్షణ కోసం ప్రయత్నిస్తోంది. రాష్ట్రంపై మొంథా తుపాను ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీజీఎస్ నుంచి సమీక్షించారు. ప్రస్తుతం తుపాను తీరానికి దగ్గరగా వస్తోందని, కోస్తాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీరప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఉందని చెప్పారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. గతంలో వచ్చిన తుపానుల నష్టాన్ని బేరీజు వేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను తీరం దాటే కాకినాడ, ఆ పరిసర ప్రాంతాలకు రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశాలు జారీ చేశారు. విశాఖ, ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇప్పటికే తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని సీఎస్ విజయానంద్ వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నేడు, రేపు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. తిత్లీ, హుద్‌హుద్ తుపాను వచ్చినప్పుడు కూడా సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని సీఎం గుర్తు చేశారు. చెట్లు,స్తంభాలు వంటివి కూలినా యుద్ధప్రాతిపదికన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తుపాను ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని, వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామన్నారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. సీఎం ఆదేశాల మేరకు కోస్తా జిల్లాల్లోని 26 తీరప్రాంత గ్రామాల్లో ప్రయోగాత్మకంగా మొంథా తుపాన్ హెచ్చరికలు పంపే వ్యవస్థను ఏర్పాటు చేశారు. రియల్ టైమ్ వాయిస్ అలర్ట్‌లను క్షణాల్లో అందిస్తున్నారు. విద్యుత్ అంతరాయం జరిగినా 360 డిగ్రీల్లో హార్న్ స్పీకర్ వ్యవస్థ, ఒక >>2



# 8వ వేతనసంఘం ఏర్పాటు

## 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి

## 18 నెలల్లో నివేదిక తయారు

## రూ. 36,792 కోట్ల ఎరువుల సబ్సిడీ

## కేబినెట్ కీలక నిర్ణయాలు

## వెల్లడించిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లకు మోడీసర్కార్ శుభవార్త చెప్పింది. లక్షలాదిమంది ఉద్యోగుల జీతాలు, విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు పెంచేందుకు 8వ వేతన సంఘం ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. ఈ కమిషన్‌కు జస్టిస్ రంజనప్రకాశ్ దేశాయ్ సారథ్యం వహించనుండగా ఐఐఎం బెంగ >>2

# 'అద్వికా' ఛీటింగ్ కేసు ప్రధాన నిందితుల అరెస్ట్

## 139 మంది డిపాజిటర్లకు రూ.143 కోట్ల మేర టోకరా

## రూ.23లక్షలు, బంగారం స్వాధీనం

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 28,ప్రభాత వార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన అద్వైక ట్రేడింగ్ మార్కెటింగ్ కంపెనీ ప్రజల నుండి డిపాజిట్‌లు సేకరించి బోర్డు తిప్పేసిన ఘటనలో ఫిర్యాది అయిన వీరమల్లు గణేష్ చంద్ర ఫిర్యాదు మేరకు మాచవరం పోలీసులు కేసు నమోదు చేసి సిపి రాజశేఖర బాబు ఆదేశాల మేరకు లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. వివరాల ప్రకారం గణేష్‌చంద్ర తమ కుటుంబ సభ్యులు సదరు ట్రేడింగ్ కంపెనీ అధినేత తాడేపల్లి ఆదిత్యకు చెందిన కంపెనీలో రూ.53 లక్షలు డిపాజిట్ చేశారు. దానికి గాను >>2

# 40లక్షల మంది ప్రభావితం



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తుఫాన్ తీవ్రత

మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలోనే..

## రెండుగంటలకోసారి పరిస్థితి సమీక్షిస్తున్న సిఎం: మంత్రి లోకేష్

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను వల్ల రాష్ట్రంలో సుమారు 40లక్షల మంది ప్రజలు ప్రభావితమవుతున్నారు. కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు అత్యధిక తీవ్రత కలిగిన ప్రాంతాలుగా గుర్తించామన్నారు. ఆ ప్రాంతాల్లో ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలు రెడ్ అలర్ట్‌లో ఉన్నాయి. ప్రజాప్రభుత్వం లక్ష్యం ఒక్కటే, ఎటువంటి ప్రాణ నష్టంఉండకూడదు, ముఖ్యమంత్రి ఆదేశాలపై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి హోంమంత్రి అనితతో కలిసి మంగళవారం సాయంత్రం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ తుపాను సహాయ చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఒకపక్క డిజాస్టర్ మేనేజర్ మెంట్ మంత్రి అనిత, మరోవైపు ఆర్టీజీఎస్ మంత్రిగా నేను సమన్వయంతో గత 24గంటలుగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామన్నారు. మంగళవారంరాత్రి 11.30 గం.లకు అమలాపురం సమీపంలో తుపాను తీరం దాటబోతోంది. ఈ సందర్భంగా 90 నుంచి 100 కి.మీల వేగంతో అక్కడ ఈదురు గాలులు వీచే అవకాశం పరిసర ప్రాంతాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

**1906 తాత్కాలిక షెల్టర్ల ఏర్పాటు.:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ నెల 23వ తేదీ నుంచి నేరుగా పర్యవేక్షిస్తున్నారు. యుఏఈకి వెళ్లే ముందు, అక్కడ నుంచి వచ్చిన తర్వాత 12 రివ్యూ మీటింగ్‌లు, టెలీ కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా తుపాను >>2

## తిరుమలలో వైకుంఠద్వార దర్శనం

# 10 రోజులు యధాతథం



మంగళవారం టిటిడి బోర్డు సమావేశంలో చైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ సింఘాల్, అదనపు ఇఒ చౌదరి

టిటిడి అన్ని ఆస్పత్రులకు ఒకే డైరెక్టర్‌గా డా.జగదీశ

రూ.30కోట్లతో కరీంనగర్‌లో శ్రీవారి ఆలయం

ప్రొక్యూర్‌మెంట్ సెల్ అవకతవకలపై ఎసిబితో విచారణ

టిటిడి బోర్డు కీలక నిర్ణయాలు

**తిరుమల,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా పూజలు జరిగే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది డిసెంబర్‌లో కూడా పదిరోజులపాటు వైకుంఠద్వారాలు తెరిచి భక్తులకు దర్శనం కల్పించేలా టిటిడి నిర్ణయించింది. వైకుంఠద్వార దర్శనాల టోకెన్లు జారీ విధానం అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌లో 30కోట్లరూపాయలతో టిటిడి ఆలయాన్ని నిర్మించేందుకు నిర్ణయించారు. మంగళవారం తిరుమల అన్నమయ్య భవనం లో టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. >>2



## హైదరాబాద్ నుంచి 18 విమానాలు నిలిపివేత

'మొంథా' ఎఫెక్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు28:** మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో శంషాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిన 18 విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. వాతావరణం అనుకూలించని కారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్టణం, రాజమహేంద్రవరానికి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. విజయవాడ, విశాఖ, రాజమహేంద్రవరం నుంచి శంషాబాద్‌కు రావాల్సిన 17 విమాన సర్వీసులను కూడా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. రద్దయిన వాటిలో విశాఖపట్టణం నుంచి 9, రాజమహేంద్రవరం నుంచి 5, విజయవాడ నుంచి 5 విమానాలు ఉన్నాయి. మొంథా తుపాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో ఏపీ రాష్ట్రంలోనిఇ కోస్తా ప్రాంత జిల్లాలకు వెళ్లే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. 107 రైళ్లను రద్దు చేసింది. బుధవారం,గురువారం కూడా రైళ్ల రద్దు ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు. మంగళవారం 70, బుధవారం 36, గురువారం ఒక రైలును రద్దు చేసినట్లు వెల్లడించింది.



## 107 రైళ్ల రద్దు.. 10 దారి మళ్లింపు

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 28 ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ నేపథ్యంలో 107 రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే అధికారులు వెల్లడించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రయాణికుల భద్రత దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటుంది. కొన్ని రైళ్లను ఇప్పటికే దారి మళ్లించింది. మరికొన్ని రైళ్ల గమ్యం కుదించింది. ఎపి నుంచి హైదరాబాద్ వైపు వచ్చే పలు రైళ్లు రద్దుచేసినట్లు దక్షిణ మధ్యరైల్వే పేర్కొంది. సోమవారంతో పాటు రేపు, ఎల్లుండి బయలుదేరే పలు ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్, రైళ్లు రద్దు చేశారు. అదేవిదంగా పార్సిల్ రైళును, మరో 10 రైళ్లను దారి మళ్లించారు. మరో 28 రైళ్లను రీషెడ్యూల్డ్ చేశారు. మరో రైలును రిస్టోరేషన్ చేయడంజరిగింది. తుఫాన్ తీవ్రతను బట్టి రైల్వే సర్వీసులను పునరుద్దరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గోదావరి, ఉదయ్ ఎక్స్‌ప్రెస్, గరీబ్‌రథ్, విశాఖపట్నం.. తిరుపతి ఎక్స్‌ప్రెస్,చెన్నై సెంట్రల్ వీక్లి ఎక్స్‌ప్రెస్, ఎల్టిటీతో పాటు పలు ప్రధాన రైళ్లు, పలు పాసింజర్ రైళ్లు ఉన్నాయి. విశాఖ మీదుగా సాగే రెల్వే సర్వీసుల జాబితాను రైల్వే శాఖ ఇప్పటికే విడుదల చేసింది. స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు జిఎం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.



కాకినాడ తీరంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న అలలు

# 10 రోజులు యధాతథం

>> ఉదయం 10గంటలకు మొదలైన సమావేశం సాయంత్రం 6గంటల వరకు సుదీర్ఘంగా కొనసాగింది. ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలను టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్,అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి, ఎంఎస్‌రాజు, శాంతారామ్, నర్సిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, జానకీదేవితో కలిసి మీడియాకు వెల్లడించారు. తిరుమల ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి పదిరోజులా,రెండురోజులా అనే అనుమానాలకు చెక్‌పెడుతూ సామాన్యభక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా పదిరోజులపాటు వైకుంఠ దర్శనాలకు మొగ్గుచూపారు. డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినం మొదలవుతుంది. 31వతేదీ ద్వాదశితో పాటు 2026 నూతన సంవత్సరం జనవరి 8వతేదీ వరకు వైకుంఠద్వారాలు తెరచి ఉంచుతారు. పదిరోజులపాటు పవిత్రమైన వైకుంఠద్వారాలను తెరచి ఉంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో ఐదువేల ఆలయాల నిర్మాణాలకు ఆమోదం తెలిపారు.దేశంలోని అన్ని టిటిడి ఆలయాల్లో అన్నప్రసాద వితరణ ప్రారంభిస్తారు.కడపజిల్లా ఒంటిమిట్టలో 37కోట్ల రూపాయలతో వసతి సముదాయం నిర్మాణానికి ఆమోదం. మరో 3కోట్ల రూపాయలతో ఒంటిమిట్టపవిత్ర వనం నిర్మాణానికి ఆమోదించారు.టిటిడి గోశాల నిర్వహణను గోసంరక్షకులకు అప్పగించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేశారు. చిత్తూరుజిల్లా కాణిపాకం వరసిద్ధివినాయకస్వామి కొలువైన చోట 25కోట్ల రూపాయలతో టిటిడి అతిథిగృహం, కల్యాణమండపాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. సాధ్యమైనంతమంది ఎక్కువమంది భక్తులకు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు చేయించేందుకు ఇదివరకు లాగే పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలకే ఆమోదం తెలిపారు. టిటిడి ప్రొక్యూర్‌మెంట్ సెల్‌లో భారీగా అవకతవకలు జరిగినట్లు గుర్తించడంతో ఏసిబితో విచారణ చేయించాలని బోర్డు నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో టిటిడి కొనుగోలుచేసిన అన్ని వస్తువుల్లోనూ భారీగా అవినీతి అక్రమాలు జరిగాయనేది బోర్డు నిర్ధారించింది. ఆ అక్రమాలపై సిబిఐతో సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షించేలాచూస్తామన్నారు. టిటిడి వైద్యవిభాగంలో అన్ని ఆస్పత్రులను మరింతగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఒకే డైరెక్టర్‌క్రిందకు తీసుకురానున్నామన్నారు. ప్రస్తుతం బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జగదీశ్‌ను అన్ని ఆస్పత్రుల డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వ అనుమతికి సిఫార్సు చేశారు. అంతకుముందు నవంబర్ 17నుండి 25వరకు జరిగే తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.

## తెలంగాణలో హై అలర్ట్

>> నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లో 6.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ చెప్పింది.వాతావరణ హెచ్చరికలు బుధవారం 9 గంటల వరకు కొనసాగుతాయని ఐఎండీ తెలిపింది. మెదక్ జిల్లాలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల పలు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది.

# 8వ వేతనసంఘం ఏర్పాటు

>> ళూరు ఆచార్యుడు పాలుక్ ఘోష్ తాత్కాలిక సభ్యుడిగా, పెట్రోలియం కార్యదర్శి పంకజ్ జైన్ సభ్య కార్యదర్శిగా ఉంటారు. జస్టిస్ దేశాయ్ కమిషన్ 18నెలల్లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. 8వ వేతన సంఘం సిఫారుసులు జనవరి ఒకటి నుంచి అమలయ్యే అవకాశం ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది. ఈ కమిషన్ సిఫార్స్‌లతో 50లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69లక్షల మంది పింఛనుదారులకు ప్రయోజనం కలుగనుందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

**ఎరువుల రాయితీకి ఆమోదం:** మరోవైపు రూ.37,952 కోట్ల ఎరువుల రాయితీకి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి ఫాస్పేట్ అండ్ పొటాషియం ఎరువులపై సబ్సిడీ రేట్లను నిర్ణయించే ప్రతిపాదనను కేంద్రం ఆమోదం తెలిపిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఎరువుల రాయితీకి రూ.37,952 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఇది 2025 ఖరీఫ్ సీజన్ కంటే రూ.736 కోట్లు ఎక్కువ అని చెప్పారు. డై అమ్మోనియం ఫాస్ఫేట్, నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులపై ఆమోదించిన రేట్ల ప్రకారం సబ్సిడీలు అందించనున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు సబ్సిడీతో, సరసమైన ధరలకు ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# 'మొంథా' టెర్రర్

>> విశాఖకు 220 కి.మీ. దూరంలో తుపాను కేంద్రీకృతమైంది.ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు సమీపంలో మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. పూర్తిగా తీరాన్ని దాటేందుకు మూడు నుంచి నాలుగు గంటలు సమయం పట్టే అవకాశం ఉందని వాతావరణ అధికార యంత్రాంగం పేర్కొంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని స్పష్టం చేసింది. ఉపరితలమంతా మంగళవారం రాత్రి పరిస్థితుల్లో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. దాదాపు 10 జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఏదు జిల్లాల్లో పంటనష్టంతో రహదారి వ్యవస్థ దెబ్బతింది. కాకినాడ-మచిలీపట్నం మధ్య మొంథా తుపాన్ తీరాన్ని తాకిందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గడిచిన 12 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో తుపాన్ కదిలిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తానికి మచిలీపట్నానికి 120 కిమీ, కాకినాడకి 110 కిమీ, విశాఖపట్నానికి 220 కిమీ దూ రంలో కేంద్రీకృతమైందని తెలిపారు. పూర్తిగా తీరం దాటడానికి 34 గంటల సమయం పడు తోందన్నారు. దీని ప్రభావంతో కోస్తా వెంబడి గంటకు 90-100 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వివరించారు. ప్రజలు సురక్షి తంగా ఇంట్లోనే ఉండాలన్నారు, కృష్ణా జిల్లాలోని గుడివాడలో తుఫాను ప్రభావంతో భారీ గాలులతో పలుచోట్ల ప్రధాన రహదారుల్లో చెట్లు నేలకూలాయి. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గుడివాడ ముదినేపల్లి ప్రధాన రహదారిలో వృక్షాలు నేలకూలాయి. దీంతో రోడ్డుకి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచి పోయింది. హుటాహుటిన విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. చిమ్మ చీకటిలో ఆధునిక యంత్ర సామాగ్రితో రోడ్లపై కూలిన చెట్లను బృందాలు తొలగిస్తున్నాయి. అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో 222 పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించి వాటిలో అవసరమైన 177 కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పటివరకు మొత్తం 11317 మందిని పునరావాస కేంద్రాలకు చేరవేసింది. అంతేకాకుండా ఉచితంగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరము, జలుబు, దగ్గు,వాంతులు, విరోచనాల నివారణకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగింది. సముద్ర తీర ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించి కాపాడుటకు ఎక్కడికక్కడ మొత్తం 196 పడవలు, 296 గజఈతగాళ్లను లైఫ్ జాకెట్లతో సిద్ధంగా ఉంచారు. నాగాయలంకలోనీ శ్రీపాద క్షేత్రం నుండి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుటుంబాలు దెబ్బలో చిక్కుకుపోయిన నలుగురు గొర్రెల కాపరులను మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది ఎంతగానో కృషి చేసి సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. మచిలీపట్నం నగరంలోని సాయిబాబా గుడి దగ్గర ఉన్న మురికి కాలువలో ఆవు దూడ ఇరుక్కుపోగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 1962 వాహన సిబ్బంది ఆ పశువులను సురక్షితంగా బయటకు తీసి కాపాడారు. జిల్లాలో ప్రమాదాలను ప్రమాదాలు జరిగితే కాపాడేందుకు వీలుగా రెండు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను జిల్లాకు రప్పించి మచిలీపట్నం గుడివాడ డివి జన్లలో ఉంచడం జరిగింది. కృత్తివెన్ను మం డలం వాలంక గ్రామానికి చెందిన కోయ సుబ్బా రావు (55) పై చెట్టు విరిగిపడటంతో కాలు పెరిగింది. 108 వాహనంలో ఎక్కించి చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేర్చారు. తుఫాను ప్రభావానికి జిల్లాలో 12 మండలాల్లోని 68 గ్రామాలు, 5 పట్టన ఆవాసాలల్లో 41,729 మంది ప్రజలు ప్రభావితం అవుతున్నారని, ఇప్పటి వరకూ 35,114 మందిని సురక్షిత ప్రదేశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. మొత్తం 401 పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు సిద్దం చేసి ఇప్పటి వరకూ 81 కేంద్రాలను తెరిచామని, లోతట్టు ప్రాంతాల లోని 9901 పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని, 52 మంది పశువైద్యులతో 30 పశువైద్య శిభిరాలు ఏర్పాటు చేసి 200 మెట్రిక్ టన్నుల పశుగ్రాసం, 17 వేల వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచామన్నారు. సముద్ర వేటవలో ఉన్న బోట్లన్నిటినీ తీరానికి రప్పించామని, 4,573 బోట్లు కొట్టుకుపోకుండా ఉప్పుటేరు, క్రీక్ లలో ఉంచుకోవాలని మత్స్యకారులకు సూచించామని తెలియజేసారు. విజయవాడ డివిజన్‌లోని ప్రధాన రైల్వేస్టేషన్లలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లుఅధికారులు తెలిపారు.ప్రధాన రైల్వేస్టేషన్ల హెల్ప్‌డెస్క్‌ల నంబర్లు ఇలా ఉన్నాయి.

విజయవాడ - 0866 2575167
గూడూరు - 08624 250795
నెల్లూరు - 90633 47961
ఒంగోలు - 78159 09489
బాపట్ల - 78159 09329
తెనాలి - 78159 09463
ఏలూరు - 75693 05268
రాజమండ్రి - 83319 87657
సామర్లకోట - 73823 83188
తుని - 78159 09479
అనకాపల్లి - 75693 05669
భీమవరం - 78159 09402
గుడివాడ - 78159 09462

.ఇక మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో రైలు సర్వీసులను రైల్వే శాఖ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం నుంచి నడిచే దాదాపు 100 మేర విమాన సర్వీసులు రద్దయ్యాయి. కోస్తా జిల్లాల మీదుగా నడిచే మొత్తం 95 రైళ్ల సర్వీసులను రద్దు చేసినట్లు విజయవాడ డివిజనల్ రైల్వే తెలిపింది.



స్వాధీనం చేసుకున్న చరాస్థులను ప్రదర్శిస్తున్న దృశ్యం

## 'అద్విక' ఛీటింగ్ కేసు: ప్రధాన నిందితుల అరెస్ట్

>> రూ.13 లక్షలు ఇచ్చి కంపెనీ క్లోజ్ చేసి పారిపోయినట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసు వివరాలు బయటకు రావడంతో సుమారు 1355 మంది మోసపోయినట్లు వెల్లడైంది. దీంతో ఈ కేసును తీవ్రంగా పరిగణించిన సిపి రాజశేఖరబాబు ఆదేశాలతో క్రైం డిసిపి తిరుమలేశ్వరరెడ్డి,అధ్వర్యంలో సెంట్రల్ ఏసిపి దర్యాప్తులో టాస్క్‌ఫోర్స్ ఏసిపి లతకుమారి, వారి సిబ్బంది,10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగించారు. ప్రధాన నిందితుడైన ఆదిత్య,మిగిలిన నిందితుల బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను, టెక్నికల్ సాక్షాలను సేకరించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక బృందాల సమాచారం మేరకు సెంట్రల్ ఏసిపి దామోదరరావు వారి సిబ్బందితో కలిసి బల్లెం వారి వీధిలోని శ్రీ లక్ష్మిఎంక్లేవ్ అపార్ట్‌మెంట్ వద్ద నలుగురు నిందితులు, ఏజెంట్లైన తాడేపల్లి వెంకట ఆదిత్య, తాడేపల్లి అలియాస్ గంట సుజాత,గాదంశెట్టి బాలకృష్ణమూర్తి,(బృందావన్‌కాలని), గాదెంశెట్టి నాగలక్ష్మి(బృందావన్ కాలనీ)అను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో ప్రధాన నిందితుడైన ఆదిత్య అతని భార్య అయిన రెండవ నిందితురాలు సుజాత 2022లో అద్విక ట్రేడింగ్ కంపెనీ స్థాపించి రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టి,దుబాయిలో ఉన్న 'కబానా అకౌంట్' ద్వారా ట్రేడింగ్ ప్రారంభించారు. మొదట్లో పెద్దగా లాభాలు రాకపోయిన డబ్బులు సంపాదించాలన్న ఆశతో అధిక లాభాల పేరుతో ప్రధాన నిందితుడైన ఆదిత్య,అతని భార్య సుజాత,ఏజెంట్లు అయిన బాలకృష్ణమూర్తి, నాగలక్ష్మీ కుమారి,ఇతర ఏజెంట్ల సహాయంతో నెలకు 5% వడ్డీ ఏజెంట్లకు 3-4% మోసపూరిత హామినిచ్చి ప్రజలనుండి అధిక మొత్తంలో డిపాజిట్‌లు సేకరించారు. ట్రేడింగ్‌లో లాభాలు లేకపోయినా కొత్త డిపాజిటర్స్ కట్టిన డబ్బులతో పాత డిపాజిటర్స్‌కు వడ్డీ చెల్లించారు. 2023లో వార్షికోత్సవం నిర్వహించి మరిన్ని డిపాజిట్లు సేకరించారు. విచారణలో 2022 నుండి ఇప్పటి వరకు సుమారు 1450 మంది వద్ద నుండి సుమారు 400 కోట్లు డిపాజిట్‌లు సేకరించి దానిలో కొంత భాగాన్ని దుబాయిలో ఉన్న కబానా ట్రేడింగ్ మల్టీ బ్యాంకింగ్ ఫోరెక్స్ వంటి విదేశీ ప్లాట్‌ఫారంలకు బదిలీ చేసినట్లు వెల్లడైంది. ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో సుమారు 14 కోట్లు లాస్ వచ్చినా కొత్తగాసేకరించిన డిపాజిట్స్‌నే పాత వారికి వడ్డీ కింద ఇచ్చారు. డిపాజిట్‌లలో సుమారు 4కోట్లతో ఆదిత్య చరాస్తులు కొనుగోలు చేశాడు. డిపాజిట్స్ దారులకు వడ్డీ కట్టలేని స్థితికి వచ్చేసరికి పలాయనం చిత్తగించాడు. అద్విక ట్రేడింగ్ కంపెనీలో మూసివేసే సమయానికి సుమారు 1450 మంది డిపాజిటర్స్,60 మంది ఏజెంట్లు ఉండగా వారిలో 1150 మంది డిపాజిటర్స్ నష్టపోయిన డబ్బులు సుమారు 135కోట్లు. సుమారు 25 ఏజెంట్లు నష్టపోయింది 9 కోట్లు. మొత్తం 144 కోట్లు. ఈ కేసులో నిందితులకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన చరాస్థులను పోలీసులు గుర్తించి, వారినుండి రూ.23 లక్షల నగదు,580 గ్రాముల బంగారపు వస్తువులు,8.3 కిలోల వెండి వస్తువులు,టాటా సఫారి కారు,కంప్యూటర్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.కేసు విచారణలో కృషి చేసిన సెంట్రల్ ఏసిపి దామోదరరావు,టాస్క్‌ఫోర్స్ ఎసిసి లతకుమారి,సిఐ ఎ.సుబ్రహ్మణ్యం, సిహెచ్ ప్రకాష్,వాసిరెడ్డి శ్రీను,ఎ.పవన్ కిషోర్,ఎన్. రాజశేఖర్, డి.చవాన్, బి.చంద్రశేఖర్, కె.కిషోర్‌బాబులను,క్రైం డిసిపి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డిని సిపి రాజశేఖర బాబు ప్రత్యేకంగా అభినందించారు.

# 9 జిల్లాల్లో 544 క్యాంపుల ఏర్పాటు

### కోనసీమ జిల్లావాసులు బయటకు రావొద్దు: స్పెషల్ సిఎస్ అజయ్‌జైన్

**విశాఖపట్టణం, అక్టోబరు 28 :** మొంథా తుపాను మంగళవారం సాయంత్రం 5.00 గంటల సమయానికి కాకినాడ తీరానికి 120 కి.మీ. దూరంలో ఉందని, రాత్రి 10 నుంచి 12 గంటల మధ్యలో రాజోలు వద్ద తీరం దాటే అవకాశం ఉందని కోస్తాంధ్ర 9 జిల్లాల తుపాను ప్రత్యేకాధికారి, రాష్ట్ర స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ పేర్కొన్నారు. 9 జిల్లాల్లో 554 క్యాంపులు ఏర్పాటు చేశామని, 31,600 మందిని తరలించామన్నారు. కోనసీమ జిల్లా వాసులు బైటకు రావద్దని హెచ్చరికలు చేస్తున్నామన్నారు. కొబ్బరి, పామ్ ట్రీలు విరిగిపడే ప్రమాదం ఉందని, కోనసీమలో పవర్ సప్లైకి విఘాతం కలిగే అవకాశం ఉందని అజయ్ జైన్ పేర్కొన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 18 వేల విద్యుత్ స్తంభాలను సిద్ధంగా ఉంచామని వివరించారు. కోనసీమ జిల్లా మామిడికుదురులో చెట్టుపడి 48 ఏళ్ల మహిళ దురదృష్టవశాత్తు మృత్యువాత పడిందని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన మినహా ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్పష్టం చేశారు. మరీ అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.ప్రతి చోటా తక్షణ సహాయక బృందాలను అందుబాటులో ఉంచాం : జిల్లా కలెక్టర్27వ తేదీ ఉదయం నుంచి 28వ తేదీ ఉదయం 8.30 గంటల వరకు విశాఖపట్టణం జిల్లాలో 147 మి.మీ. వర్షపాతం నమోదైందని, 28వ తేదీ ఉదయం 8.30 నుంచి సాయంత్రం 3.00గంటల వరకు 1.3 సెం.మీ. వర్షపాతం నమోదైందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారంతో పోల్చితే మంగళవారం జిల్లాలో వర్షపాతం తగ్గిందని స్పష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు.

### చెట్టుకూలి కోనసీమలో
# మహిళ మృతి

**అమలాపురం, అక్టోబరు 28:** మొంథా తుపాను తీరం తాకే సమయంలో ప్రకృతి భీభత్సం సృష్టించింది. కోనసీమ జిల్లాలోని మాకనగూడెం గ్రామంలో చెట్టుకూలి మీదపడి ఒక మహిళ చెందినట్లు అధికారులు తెలిపారు. కోస్తాతీరంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ తుపాను భీభత్సానికి ప్రజలు వణికిపోతున్నారు. మొత్తం 19 సహాయ శిబిరాల్లో 700 మందిని చేర్పించామని అధికారులు చెపుతున్నారు. 22 జిల్లాల్లో రాష్ట్రప్రభుత్వం మొత్తం 3174 పునరావాసకేంద్రాలను ఏర్పాటుచేసింది. 3778 మంది అధికారులను నియమించింది. ఒక్క కోనసీమ జిల్లాలోనే అత్యధికంగా 650 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసింది. 110 కిలోమీటర్ల వేగంతో వస్తున్న ఈదురుగాలులకు విద్యుత్‌సరఫరా స్తంభించిపోయింది. అనేక చోట్ల విద్యుత్‌స్తంభాలు కూలి పోవడంతో సరఫరానున నిలిపివేసారు. విశాఖ ఎయిర్‌పోర్టునుంచి మొత్తం 32 విమానసర్వీసులు రద్దయ్యాయి.

## వారం - వర్జ్యం

29-10-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
సప్తమి ఉ.9.21
ఉత్తరాషాఢ సాం.5.25
వర్జ్యం : రా.9.35-11.15
దు.ఉ.11.29-12.15
రాహుకాలం - మ.12.00-1.30

## వారాఫలం

**మేషం :** పెద్దల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** బంధు, మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఉద్యోగయత్నాలు.

**మిథునం:**షేర్లు, భూముల క్రయవిక్రయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** సంఘోద్ధరణకు మీ వంతు సహాయాన్ని అందిస్తారు.

**సింహం:** కారణం లేని చికాకులు మానసిక ప్రశాంతతకు భంగం కలిగిస్తాయి.

**కన్య :** ముఖ్యమైన విషయాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

**తుల :**స్త్రీలతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి. వాహన సౌఖ్యం.

**వృశ్చికం:** పురోభివృద్ధిలో స్వల్ప మందగమనం ఏర్పడిందని గుర్తించి కొత్త వ్యూహాలను అనుసరిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, ఉద్యోగాలలో ఏర్పడిన చికాకులను కుటుంబసభ్యులపై ప్రదర్శిస్తారు.

**మకరం:** సేవక బృందము యొక్క బాగోగులు పరిశీలించి వారికి సహాయం అందిస్తారు.

**కుంభం:** ప్రతి చిన్న పనికి శ్రమించి చివరకు పూర్తి చేస్తారు. ప్రయాణాలు.

**మీనం :** సంతానం విద్యా విషయంలో బాధ్యతతో వ్యవహరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తుఫాన్‌పై పూర్తి అప్రమత్తం

>> కిలోమీటరు పరిధిలో కూడా స్పష్టమైన హెచ్చరికలను అందిస్తుంది. గడచిన 24 గంటల్లో విశాఖ, కోనసీమ, శ్రీకాకుళం, అనకాపల్లి, పశ్చిమగోదావరి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు. మొంథా తుపాను ప్రభావం కారణంగా వర్ష ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి భారీ వర్ష సూచనలకు సంబంధించిన సమాచారాన్ని మొబైల్ ఫోన్లకు పంపామని తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా 2,703 జనరేటర్లను కూడా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎంకు తెలిపారు. సచివాలయాల వారీగా నిత్యావసర వస్తువులను కూడా సిద్ధం చేసుకున్నట్టు వివరించారు. అత్యవసర సమయంలో కమ్యూనికేషన్ కోసం పోలీసు విభాగం 81 టవర్లతో వైర్ లెస్ సిస్టంను ఏర్పాటు చేశామన్నారు. జేసీబీలు, యంత్ర పరికరాలను కూడా యాప్ ద్వారా పర్యవేక్షి స్తున్నట్టు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పశువులకు కావాల్సిన గ్రాసం కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాన్ని, చెట్లు, టవర్లు, హోర్డింగ్ లు పడిపోయిన ప్రాంతాలను గుర్తించి తక్షణం పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వర్ష ప్రభావంతో ఇప్పటి వరకూ 43 వేల హెక్టార్ల పంట నీట మునిగిందని అధికారులు తెలిపారు. కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నీటమునిగిందని సీఎంకు వివరించారు. అయితే పంట నష్టం వివరాలను రైతులు కూడా పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో మార్పు చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తుఫాను కారణంగా రోడ్లపై చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్ల ధ్వంసం వంటివి జరిగితే ఊళ్ల మధ్య రాకపోకలకు ఇబ్బంది అవుతుందని అలాంటి పరిస్థితి రాకుండా చూడాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్ర స్థాయి యంత్రాంగంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని, అందరూ ఫీల్డులో ఉన్నారని మంత్రి నారా లోకేష్ సీఎంకు వివరించారు. సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్ , అనిత, నారాయణ, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు హాజరైయ్యారు. ఇక ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ లో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోంది. మంగళవారం రాత్రికి సివియర్ సైక్లోన్ గా మారి మచిలీపట్నంకళింగపట్నం మధ్య తీరం దాటుతుంది.కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామన్నారు.

# 40లక్షల మంది ప్రభావితం

>> పరిస్థితులపై సమీక్ష చేశారు. ప్రధాని నరేంద్రమోడీ సీఎంతో మాట్లాడి ముందస్తు ఏర్పాట్లపై వాకబు చేశారు. తుపాను ప్రభావం, ముంపు తీవ్రత అధికంగా ఉండే 1,328 గ్రామాల్లోని ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాం. 3,465 గర్భిణీలను తరలించి, వారికి కావాల్సిన పౌష్టికాహారం, నిత్యావసరాలను అందజేస్తున్నాం. 1,906 తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటుచేసి పునరావాసానికి అవసరమైన సామగ్రి అంతా పంపించామన్నారు.

**ఎన్ డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం:** 14,798 పాఠశాలలకు సెలవులు ప్రకటించాం, 364 స్కూళ్లను పునరావాస కేంద్రాలుగా మార్చాం. ఈ నెల 29వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీచేసి, నిషేధాజ్ఞలు విధించాం. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల కోసం 11 ఎన్ డీఆర్ఎఫ్, 12 ఎస్ డీఆర్ ఎఫ్ టీమ్ లు, రిజర్వ్ టీమ్ లు కూడా సిద్ధంగా ఉన్నాయి. అవసరమైతే రావడానికి ఆర్మీ కూడా హైదరాబాద్ లో సిద్ధంగా ఉన్నారు. 145 ఉడ్ కటింగ్ టీమ్స్ సిద్ధంగా ఉన్నారు, ఇప్పటికే విశాఖపట్నం, తదితర ప్రాంతాల్లో చెట్లు పడిపోయిన చోట వారు సేవలందిస్తున్నారు. మెడికల్ అండ్ హెల్త్ కు సంబంధించి 325 శిబిరాలు సిద్ధం చేశాం, 876 ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ కూడా రెడీగా ఉన్నాయి.

**సహాయ చర్యలపై ముందస్తు ఏర్పాట్లు:**
తుపాను తీరం దాటిన తర్వాత పునరుద్ధరణ కార్యక్రమాలు చాలా కీలకం. ముఖ్యంగా విద్యుత్ శాఖకు సంబంధించి 11,347 స్తంభాలు, 1210 ట్రాన్స్ ఫార్మర్లు రెడీ చేశాం. సైక్లోన్ డైరెక్షన్ ను బట్టి సేవలందించేందుకు 772 రిస్టోరేషన్ టీమ్స్ ను కూడా సిద్ధంగా ఉంచాం. ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి 7,289 జేసీబీ, క్రేన్స్, వాహనాలు సిద్ధంగా ఉంచాం. ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో పక్కాగా చర్యలు చేపట్టి 1,037 డీజిల్ జనరేటర్లను ఆయా ప్రాంతాలకు పంపించాం. ఎయిర్ టెల్, జియో, ఇతర సర్వీసు ప్రొవైడర్లు సెల్ ఫోన్ టవర్లకు అవసరమైన డీజి సెట్లు సిద్ధం చేశారు, డీజిల్ కూడా అందుబాటులో ఉంచాం.

**రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం:** డ్రోన్స్, లోలెవల్ ఫ్లయింగ్ వెహికల్స్ తో పంట నష్టం, ఇళ్లు, ఆస్తి నష్టంపై రియల్ టైమ్ ట్రాకింగ్ పెట్టి యుద్ధప్రాతిపదికన సహాయ, పునరావాస చర్యలు ప్రారంభిస్తాం తీరం దాటాక కూడా భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. గోపాలపురం ఎమ్మెల్యే ఎర్రకాలువ సమస్య ఉందన్నారు. వెంటనే తగు చర్యలు చేపట్టాం. తుపాను తీరం దాటాక క్షేత్రస్థాయిలో గ్రామాలు, పంటపొలాలకు వెళ్లి సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాల్సిందిగా ప్రజాప్రతినిధులకు సూచించాం. ఇప్పుడు మా దృష్టి అంతా ప్రజలను చైతన్యవంతం చేసి, అప్రమత్తం చేయడమే. ప్రభుత్వం ఈ నెల 23నుంచే అప్రమత్తంగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఇప్పటికి 12సార్లు సమీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులంతా ఫీల్డ్‌లోనే ఉన్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం.07/ఈఈ/2025-26 తేది: 24.10.2025
కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, అమలాపురం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కల్వర్టు & రోడ్లు అత్యవసర మరమ్మతులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. పై పనికి అంచనా విలువ: రూ.49.00 లక్షలు. టెండర్లు స్వీకరణకు చివరి తేదీ: 14.11.2025, సా.5.00గం.ల వరకు. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్: 9440818052.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, అమలాపురం.
DIPR.NO. 17885/CL/ADVT/1/1/2022-23 తేదీ: 28.10.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 46-48/2025-26, తేది: 23.10.2025
కాకినాడ జిల్లా కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్, కాకినాడ శాఖలో 35 పనులు మొత్తం అంచనా విలువ : రూ.13.00 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్ల తేదీ: 30.10.2025 సా.4.30గం.ల నుండి www.tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్, కాకినాడ.
DIPR.NO. 17877/CL/ADVT/1/1/2022-23 తేదీ: 28.10.2025

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
NIWAS HOUSING FINANCE
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

| క్ర. సం. | స్థానం/రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ | డిమాండ్ నోటీస్‌ప్రకారం మొత్తం |
|---|---|---|---|---|
| 1. | కాకినాడ LNKKN0HL-07220025931 | 1. సతీష్ కొత్తివేలు (ఋణగ్రహీత) 2. నాగేశ్వరరావు కొత్తాల (సహ- ఋణగ్రహీత) 3. మహాలక్ష్మి కొత్తాల (సహ- ఋణగ్రహీత) 4. విజయ కొత్తివేలు (సహ- ఋణగ్రహీత) | 14-అక్టోబర్-2025 | రూ.807179/- ([illegible] మాత్రమే) |
| | ఆస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్ - 533401, తూర్పు గోదావరి, తుని మండలం, [illegible] గ్రామం మరియు గ్రామ పంచాయత్, ప్లాట్ నం.9, ఇం.నం. 2-11/3 దగ్గర, ఎస్.నం. 50/2 కలిగిన ఆస్తి యొక్క మొత్తం ఆదంతా 189.44 చ.గ. కలిగి వున్నది. [illegible] తూర్పు: Ft 32.0 ప్లాట్ సైట్ నం.11, పడమర : Ft 30.0 దారి బాట, దక్షిణం : Ft 55.0 ప్లాట్ సైట్ నం.10, ఉత్తరం : Ft 55.0 ఇతరుల ఇల్లు. | | | |
| 2. | రాజమండ్రి LNRAJ0HL-09230035307 | 1. శ్రీనివాసు గుంటు (ఋణగ్రహీత) 2. సువార్త గుంటు (సహ- ఋణగ్రహీత) | 14-అక్టోబర్-2025 | రూ.499914/- ([illegible] మాత్రమే) |
| | ఆస్తి వివరణ : ఏలూరు జిల్లా, పోలవరం సబ్ రిజిస్ట్రార్, పోలవరం మండలం, పోలవరం పంచాయత్ ఏరియా, RS No. 306/1.4వ బ్లాక్, 96-8 చ.గ. ఖాళీ స్థలం, ఇం.నం. 4-145 సమీపంలో నరిహద్దులచే: [illegible] ఉత్తరం: [illegible] ఇల్లు, స్థలం, విస్తీర్ణం : 96-8చ.గ. ఖాళీ స్థలం. | | | |
| | రాజమండ్రి LNRAJ0HL-10230036478 | 1. భూషణం బొమ్మోతి (ఋణగ్రహీత) 2. రజని బొమ్మోతి (సహ- ఋణగ్రహీత) | 14-అక్టోబర్-2025 | రూ.502508/- ([illegible] మాత్రమే) |
| | ఆస్తి వివరణ : తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం సబ్ రిజిస్ట్రార్, సీతానగరం మండలం, [illegible] గ్రామ పంచాయతీ [illegible], ఇం.నం: 5-28, RS No. 50/1, 113.77చ.గ. విస్తీర్ణ ఖాళీ ఇంటి స్థలం, ఇం.నం. 5-28 దగ్గర, నరిహద్దులచే: తూర్పు: పంచాయత్ సిసి రోడ్ 16'-0", దక్షిణం: [illegible] 64'-0". పడమర : [illegible] ఇల్లు 16'-0". ఉత్తరం : [illegible] ఇల్లు -64'-0". విస్తీర్ణం - 113-77చ.గ. ఖాళీ ఇంటి స్థలం. | | | |

ప్రదేశం : కాకినాడ, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్
తేదీ : 29.10.2025
సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

# ప్రజలు ఆందోళన చెందవద్దు



## మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ

### తుఫాన్ ప్రభావిత తీర ప్రాంత గ్రామాల్లో పర్యటించిన కేంద్రమంత్రి , ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

**నరసాపురం, ప్రభాతవార్త :** మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేసిందని, తీర ప్రాంత ప్రజలు ఆందోళన చెందవద్దని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. మంగళవారం నరసాపురం నియోజకవర్గంలోని తీరప్రాంత గ్రామాలలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ గొట్టిపాటి రవికుమార్, నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తదితరులు పాల్గొన్నారు. మొగల్తూరు మండలం పేరుపాలెం, కేపీ పాలెం గ్రామాలలో పర్యటించి పునరావాస కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రాల్లో వసతి సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న తుఫాన్ బాధితులతో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకుందని, ఆందోళన పడవద్దని మంత్రులు శ్రీనివాస వర్మ, గొట్టిపాటి రవికుమార్ భరోసా ఇచ్చారు. అనంతరం నర్సాపురం మండలం పెద్దమైనవానిలంకలోని పునరావాస కేంద్రాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, జిల్లా ఇన్చార్జి మంత్రి రవికుమార్, నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సందర్శించారు. పునరావాస కేంద్రంలోని ఏర్పాట్లపై తుఫాన్ బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని, ప్రజలు ధైర్యంగా ఉండాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కోరారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన వారికి మంచి భోజనం, అల్పాహారం అందించాలని, ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అధికారులను ఆదేశించారు. సముద్రపు కోత నుండి పెద్దమైనవాని లంక గ్రామానికి పూర్తి రక్షణ కల్పిస్తాం.. సముద్రపు కోతకి గురవుతున్న పెద్దమైనవానిలంక తీర ప్రాంతాన్ని పరిశీలించారు. సముద్రపు కోత నివారణకు జరుగుతున్న అడ్డుకట్ట పనుల పురోగతిని నరసాపురం ఆర్డీవో దాసిరాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ మొంథా తుఫానును ఎదుర్కొనేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకుందని, జిల్లాలో మొగల్తూరు మండలంలో 8, నరసాపురం మండలంలో 8 చొప్పున మొత్తం 16 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం కూడా నరసాపురం ప్రాంతానికి చేరుకుందని తెలిపారు. రాష్ట్రంలో తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీకి ఫోన్లో తెలిపారని, తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లలో నుంచి బయటికి రావద్దని ఆయన సూచించారు. అనంతరం వేములదీవి వెస్ట్, ఈస్ట్ గ్రామాలలో పర్యటించి పునరావాస కేంద్రాలను సందర్శించారు. పర్యటనలో మంత్రుల వెంట ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు పాల్గొన్నారు.



# తిరుమలపై 'మొంథా'!

### - కూలిన భారీ చెట్టు, కారు ధ్వంసం
### - ఎడతెరపిలేకుండా కురుస్తున్న వాన

**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** 'మొంథా"తుఫాన్ ప్రభావం తిరుమలపై తీవ్రంగా చూపుతోంది. మంగళవారం ఉదయం నుండి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు తిరుమల బాలాజీనగర్‌లో భారీ వృక్షం కూలింది. ఆ సమయంలో దానిక్రింద పార్కుచేసిన కారుపై పడటంతో ధ్వంసమైంది. అదే ప్రాంతంలో భక్తులు, స్థానికులు కూడా లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. కూలిన చెట్టును టిటిడి అటవీశాఖ అధికారులు గంటలోపే తొలగించారు. ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమల జలమయంగా మారింది. కొండపై ఐదు ప్రధాన జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి. మంగళవారం ఉదయం నుండి ఎడతెరపిలేకుండా వర్షం కురుస్తోంది. ఓ వైపు ఎడతెరపిలేని వర్షం మరోవైపు విపరీతమైన చలితో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీగా కురుస్తున్న వానలతో వాతావరణం మారి చలితీవ్రత పెరిగింది. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు చలికి వణుకుతున్నారు. మంగళవారం ఉదయం కూడా భారీ వర్షం కురవడంతో భక్తులు ఆలయంలోపలకు శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వర్షంలో తడిసి లడ్డూవితరణ శాలకు చేరుకోవాల్సి వస్తోంది. భారీ వర్షాల కారణంగా తిరుమల ఘాట్‌రోడ్లలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం వుందని, వాహనదారులు ,భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి విజిలెన్స్ హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలు పడుతుండటంతో ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు తలదాచుకునేందుకు షెడ్లవద్దకు పరుగులు తీస్తున్నారు. భారీ వర్షాలకు భక్తులు జాగ్రత్తలు పాటించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. వర్షం తగ్గుముఖం పట్టేవరకు భక్తులు తిరుమలలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరుతున్నారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే, తిరుగుప్రయాణమయ్యే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి జలపాతాలు జోరున పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్నాయి. తిరుమలకొండలను తెల్లటిపొగమంచు కమ్మేసి ఆహ్లాదకరంగా ఊటీని తలపింపజేస్తోంది.

# తుఫాన్ పరిస్థితులపై ప్రభుత్వం, అధికారులు అప్రమత్తం

### ఉప్పుటేరు వద్ద ప్రమాదకరంగా లేదు - పునరావాస కేంద్రాల వద్ద ఆహారం, వైద్య సౌకర్యాలు - జోరువానలో తుఫాన్ ప్రాంతాల్లో ఎంపి పర్యటన

**ఏలూరు, ప్రభాతవార్త అక్టోబర్ 28:** ఏలూరు జిల్లాలోన తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మంగళవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పర్యటించారు. ఉదయం జోరువానలోనే కొల్లేరు బయలుదేరిన ఎంపీ, కైకలూరు సమీపంలో మాదేపల్లి గ్రామంలో పంట పొలాల వద్ద రైతులతో మాట్లాడారు. కొల్లేరు సమీపంలో చెరువుల వద్ద ఆక్వా రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. కైకలూరు నుంచి ఉప్పుటేరు బ్రిడ్జి వద్దకు చేరుకున్న ఎంపీ ఉప్పుటేరు నీటి ఉధృతిని పరిశీలించారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన ఉండి ఎమ్మెల్యే, శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు తో కలిసి ఉప్పుటేరు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఎంపీ పుట్టా మహేష్ మీడియాతో మాట్లాడారు. తుఫాన్ పరిస్థితులపై ప్రభుత్వం, అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, ఎటువంటి ప్రాణ నష్టం జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుగారు, నారా లోకేష్ గారు నిరంతరం పరిస్థితులను సమీక్షి స్తున్నారని, ప్రజా ప్రతినిధులంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోనే ఉండి, సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఆహారం, అత్యవసర వైద్యం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అనంతరం అక్కడినుంచి కైకలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాసం పొందుతున్న వ్యక్తులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. సాయంత్రం ముదినేపల్లి మండలం పెనుమల్లి గ్రామంలో కూటమి పార్టీల కార్యకర్తలతో భేటీలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తుఫాను సహాయ చర్యల్లో పాల్గొనాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరం అయితే ఏలూరు కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ నెంబర్ 1800233 1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ +91 96181 94377, +91 98855 19299 కు ఎవరైనా కాల్ చేయవచ్చని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# ప్రాజెక్టులను పరిశీలించిన కడప, అన్నమయ్య జిల్లా కలెక్టర్లు

### ఫించా ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత



**రాజంపేట, అక్టోబర్28 ప్రభాతవార్త** రాజంపేట, అక్టోబర్ 28: కడప, అన్నమయ్య జిల్లాలలో "మొంథా" తుఫాను ప్రభావంతో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రెండు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తమయ్యారు. అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. స్వయంగా వారే ప్రాజెక్టులను, ప్రమాదకరమైన ప్రాంతాల్లో పరిశీలించారు. పెనగలూరుమండలం లోని పల్లంపాడు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, రాజంపేట సబ్ కలెక్టర్ భావన,రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే తో కలసి పరిశీలించారు. గ్రామాన్ని నీరు చుట్టుపడటంతో నదిలోకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎస్డిఎఫ్ బృందాన్ని అక్కడే మకాం వేసేలా ఆదేశించారు. మరోవైపు కడప కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి బుగ్గ వంక ప్రాజెక్టు ను పరిశీలించారు. రెండు జిల్లాలలో దాదాపు అన్ని ప్రాజెక్టులు నిండిపోయాయి. దీంతో వీటిని లోతట్టు ప్రాంతాలకు విడుదల చేశారు. గండికోట, మైలవరం, బుగ్గ వంక, వెలుగల్లు, పింఛ ప్రాజెక్టులు నిండిపోవడంతో నీటిని విడుదల చేశారు. అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు చెయ్యరు నది వరద ప్రవాహాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించారు. మందపల్లి గ్రామాన్ని పరిశీలించారు ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండు జిల్లాలలో తుఫాన్ ప్రభావంతో ఎక్కడా భారీ వర్ష వర్షపాతం నమోదు కాలేదు. కడప జిల్లాలో అత్యధికంగా కాసినాయన మండలంలో 6 సెంటీమీటర్లు, అన్నమయ్య జిల్లాలో పెన గలూరులో 3 సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది.

# తీర ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు

### పునరావాస కేంద్రాలను పరిశీలించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 28 (ప్రభాతవార్త):** మొంథా తుఫాను నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఇతర అధికారులతో కలిసి కాకినాడ పట్టణం ఏటిమొగ, దుమ్ములుపేట; పర్లోవపేట ఏఎంజీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, తాళ్ళరేవు మండలం గాడిమొగ ఇతర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. కాకినాడ పట్టణంలో పునరావాసక కేంద్రాలకు తరలించిన ప్రజల కోసం కాకినాడ సూర్యకళామందిరం ప్రక్కన సిద్ధం చేసిన భోజన పదార్థాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం కాకినాడ పట్టణం దుమ్ములుపేట తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజల కోసం పర్లోవపేట ఏఎంజీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ప్రజలకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు స్వయం గా మధ్యాహ్నం భోజనం వడ్డించారు. అనంతరం కాకినాడ జిల్లా తాళ్ళరేవు గాడిమొగ ధీరుబాయ్ అంబానీ కమ్యూ నిటీ హాలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు భోజన పదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మొంథా తుఫాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో 18 మండలాల్లో 67 గ్రామాలు, 5 పట్టణ ప్రాంతాల్లో తుఫాను ప్రభావం ఉంద న్నారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలను సుం ^క్షి త ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసేమన్నారు. జిల్లా వ్యాప్తంగా 401 పునరావాస కేంద్రాలు సిద్ధం చేయగా, ఇప్పటికే 76 కేంద్రాలు ప్రారం భించామన్నారు. కాకినాడ పట్టణంలో 16 పునరావాస కేంద్రాల్లోకి లోతట్టు ప్రాంత ప్రజలను తరలించడం జరి గిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికాం యంత్రాంగం పునరావస కేంద్రా ల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరి గిందని, అధికారులతో సహకరించి, ప్రజ లు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పునరావాస

# అవసరమైతే తప్ప.. ప్రజలు బయటకు రావొద్దు

### - మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి సూచన



**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి, అక్టోబర్ 28:** తీవ్ర తుఫాను ప్రభావరీత్యా మంగళవారం రాత్రికి ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో సాధ్యమైనంత వరకు బయటకు రావద్దని ఏదైనా అత్యవసర పరిస్థితుల దృష్ట్యా పోలీస్ శాఖ వారిని గాని, రెవిన్యూ శాఖ వారిని గాని, తెలుగుదేశం నాయకులనుసంప్రదించగలరని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గ అధికారలతో చరవాణి ద్వారా సమీక్ష నిర్వహించామని, నియోజక వర్గంలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో, వార్డుల్లో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# రాజధానిలో ప్రత్యేక ప్రాజెక్టులకు ఎస్పీవి ఏర్పాటు

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (సీఆర్‌డీఏ) పరిధిలో ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టేందుకు 'అమరావతి గ్రోత్,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్' పేరుతో ప్రత్యేక వాహక సంస్థ(ఎస్పీవీ)ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రత్యేక ప్రాజెక్టులు గడువులోగా పూర్తి చేసేందుకు ఎస్పీవీ అవసరమన్న సీఆర్‌డీఏ కమీషనర్ ప్రతిపాదనలు ఆమోదిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. 'అమరావతి గ్రోత్,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్'కు రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇంధన,రోడ్లు,భవనాల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,పరిశ్రమల శాఖ కార్యదర్శి,సీఆర్‌డీఏ కమీషనర్ డైరెక్టర్లుగా ఉంటారని ప్రభుత్వం పేర్కొంది.

# గ్రామీణ స్థానికసంస్థలకు రూ. 410 కోట్లు విడుదల

### గ్రామీణాభివృద్ధి సంస్థ ఉత్తర్వులు

**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ స్థానికసంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.410 కోట్లు విడుదల చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది. 202526 సంవత్స రానికి సంబంధించి మొదటి విడత అన్ టైడ్ గ్రాంట్ కింద రూ.365 కోట్లు,

అదనపు నిధులు మరో రూ.45 కోట్లు కలిపి మొత్తం రూ.410 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం వేరు వేరుగా ఆదేశాలిచ్చింది.

# ర్యాంప్ ప్రోగ్రాం పర్యవేక్షణకు కమిటీ

**వి.యవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** పరిశ్రమల శాఖ కార్యదర్శి చైర్మన్‌గా వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళిక అమలు ల క్ష్యం(ఎస్ఐపీ-ఐపీ) కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎంఎస్ఎంఈ సీఈవో కమిటీ మెంబర్ కన్వీనర్‌గా...వివిధ శాఖలకు చెందిన 7 మంది సభ్యులుగా...జిల్లా నోడల్ అధికారులు ప్రత్యేక ఆహ్వానితులుగా కమిటీలో ఉంటారని పేర్కొంది. ర్యాంప్ జిల్లా నోడల్ అధికారులు కమిటీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు.

నిర్ధేశించిన లక్ష్యాల మేరకు ర్యాంప్ ప్రోగ్రాంలో తీసుకున్న నిర్ణయాల పురోగతిని నెలకోసారి కమిటీ సమీక్షించాలి. వ్యూహాత్మక పెట్టుబడి కార్యాచరణకు అనుగుణంగా సమావేశం ఉండాలిభాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయ ప్రోగ్రాం లక్ష్యాలను నిర్ధేశిత వ్యవధిలో సాధించేలా పర్యవేక్షించాలిపెట్టుబడుల పురోగతిపై ప్రతి నెలా చివరి మంగళవారం కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖకు కమిటీ నివేదిక పంపాలి.

# తిరుమల సమాచారం

## కార్తికమాస హోమాల్లో వేదోక్తంగా నవగ్రహహోమం



**తిరుమల,అక్టోబర్ 28ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా మంగళవారం నవగ్రహహోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం శాస్త్రోక్తం గా యాగశాలలో పూజ, హోమం, లఘుపూర్ణాహుతి, నివేదన హారతి చేపట్టారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేషదీపారాధన జరిపించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు. కార్తీకమాసాన నెలరోజులపాటు హోమాలను ఏకాంతంగా జరిపించడం సంప్రదాయం.

## అంతా మంచి జరగాలి

### - శ్రీవారి సుప్రభాతసేవలో తమిళనటుడు అజిత్‌కుమార్





**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు...తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తమిళనాడు అజిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం వేకువజామున ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి సుప్రభాతసేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని దేవుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రం బహుకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన అజిత్‌ను చూడటానికి ఆయనతో చేతులు కలిపి సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి అభిమానులతో సెల్ఫీలు దిగారు. అందరి కోరికతో ఆయన స్వయంగా సెల్ఫీలు దిగడమేగాక తీశాడు. అభిమానులతో ఆనందంగా గడిపారు. ఓ అభిమానితో స్వయంగా ఆయన సెల్ఫీ దిగడం అక్కడివారిని ఔరా అనిపించింది. కొందరు అభిమానులు తల.. తల అనే నినాదాలు చేయగా ఆలయంముందు అలాంటి నినాదాలు వద్దని ఆయన సైగలతో సూచించారు.

## శ్రీవారి సేవలో జయ్‌అన్మోల్‌అంబానీ



**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్‌అంబానీ కుటుంబసభ్యుడు జయ్‌అన్మోల్‌అంబానీ దర్శించుకున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన అన్మోల్‌అంబానీ ఆనందనిలయంలోని శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన జయ్‌అన్మోల్‌అంబానీని చూడటానికి భక్తులు ఆసక్తిచూపారు. సెల్ఫీలు తీసుకున్నారు. భక్తులతో ఆయన కూడా ఆప్యాయంగా పలకరించారు. తదేకంగా ఆధ్యాత్మికభావంతోనే కనిపించారు.

# 'ఆరంజ్ అలర్ట్'తో తిరుపతిలో ముంచెత్తుతున్న వానలు

### - తీరప్రాంత మండలాలపై ప్రత్యేక ఫోకస్



**తిరుపతి,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** "మొంథా"తుఫాన్ తో తిరుపతి జిల్లాలో ప్రభుత్వం ఆరంజెఅలర్ట్ ప్రకటించినా జిల్లావ్యాప్తంగా వానలు ముంచెత్తుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం వరకు తిరుపతి,తిరుపతి రూరల్,చంద్రగిరి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, నాయుడుపేట, చిల్లకూరు ,సత్యవేడు, పుత్తూరు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 2గంటల నుండి విపరీతమైనగాలు వీస్తున్నాయి. తుఫాన్ తీరం దాటే అవకాశం ఉండటంతో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికార యంత్రాంగం హెచ్చరికలు చేసింది. మంగళవారం తిరుపతి కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్‌రూమ్‌లో తుఫాన్ పరిస్థితుల అంచనా ప్రత్యేక అధికారి అరుణ్‌బాబు, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, ఇన్‌ఛార్జి సంయుక్తకలెక్టర్ మౌర్య రెవెన్యూయంత్రాంగంతో సమీక్షించారు. తిరుపతి జిల్లాలో తుఫాన్‌ను తేలికగా తీసుకోవద్దని, వర్షాల తీవ్రత దృష్ట్యా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రాత్రినుండినేటి మధ్యాహ్నం వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తీరప్రాంత మండలాలు చిట్టమూరు. ఓజిలి, దొరవారిసత్రం, పెళ్ళకూరు.సత్యవేడు,వరదయ్యపాళం మండలాల్లో చెరువులు, రోడ్లు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని అరుణ్‌బాబు అధికారులకు ఆదేశాలిచ్చారు.

# పోక్సో కేసు నిందితుడికి 20 యేళ్లు జైలు



ఫోక్సో కేసులో 20 సంవత్సరాలు జైలు శిక్ష పడ్డ పూజారి కళ్యాణ్

**చిత్తూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** 14 సంవత్సరాల మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని ప్రేమిస్తున్నానని నమ్మించి పలుమార్లు ఆమెను శారీరకంగా అనుభవించిన కేసులో నిందితుడు పూజారి కళ్యాణ్‌కు చిత్తూరు ఫోక్సో కోర్టు జడ్జి ఎం.శంకర్‌రావు మంగళవారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 6,500 రూపాయల జరిమానాను విధిస్తూ తీర్పు వెల్లడించారు. వివరాలిలా వున్నాయి. పుంగనూరుకు చెందిన పూజారి కళ్యాణ్ 14 సంవత్సరాల వయస్సు కల్గిన మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని ఆమెను పలుమార్లు నల్లరాళ్ళ గంగమ్మ గుడి సమీపంలోని ఓ చెట్టు కిందకు తీసుకెళ్ళి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా అనుభవించాడు. ఈ విషయం మైనర్ బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో ఇద్దరం దూరంగా వెళ్ళి పెళ్ళి చేసుకుందామని చెప్పి కర్నాటక రాష్ట్రం హోస్‌కోటా తాలుకా కదరణపుర గ్రామంకు వెళ్ళి తామిద్దరం భార్యభర్తలని ఒక గది తీసుకుని అక్కడ సైతం మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. తన కుమార్తె కన్పించకపోవడంతో ఆమె తండ్రి పుంగనూరు అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే ఆ బాలిక కర్నాటక రాష్ట్రం నుండి ఇంటికి తిరిగి రావడంతో తండ్రి ఆ బాలికను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళి వివరాలను వెల్లడించాడు.

వార్త


మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి కాని, వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.

-భర్తృహరి

# రసకందాయంలో రాజకీయం!

దేశమంతటా బీహార్ శాసనసభ ఎన్నికల గురించే పెద్ద చర్చ జరుగుతోంది. రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయనే చెప్పాలి. విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఈ మధ్యనే ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార సభలో ఆర్‌జెడి పరిపాలన గురించి చెణుకులు విసరడంతో ప్రచారం వేడెక్కినట్లేవుంది. అలనాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల బీహారుకు ఒరిగిందేమీ లేదని ఇండియా బ్లాక్ మహా ఘట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్ జెడి నేత తేజస్వీ యాదవ్ ఘాటుగా స్పందించారు. ఈ కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరకపోవడం చెప్పుకోదగిన అంశం. అయినా కూటమి భాగస్వాముల మధ్య ఏదో తెలియని శంక వెన్నాడుతూనేవుంది. అక్కడ పోటీ చేస్తున్న సీట్లను బట్టి ఎవరి పరువు వారు కాపాడుకొని ఎక్కువ స్థానాల్లో తమ అభ్యర్థుల్ని గెలిచి తీసుకురావడం తప్ప వేరే ప్రత్యామ్నయమూ కనపడదు కొన్ని చోట్ల పరస్పర పోటీలో ఉండడం వారికి వ్యతిరేకఅంశం. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్జెడి ముందుకు వెళ్తుండడం కాంగ్రెస్ శ్రేణులకు రుచించడం లేదు. సహజంగానే ఇలాంటి అంశాలను ఎన్డీఎ కూటమి తమకు అనుకూల ప్రచార అస్త్రాలుగా చేసుకుంటోంది. ఎత్తిచూపుతోంది. ఆర్‌జెడి కాంగ్రెస్‌ల మధ్య పొత్తు లేదనేందుకు ఇదే ఉదాహరణంటూ ఓటర్ల ముందుకు ఎన్డీఏ తెస్తోంది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పాత్ర ప్రభావం ఏ మేరకు ఉంటుందనేది ఎన్నికల ఫలితాల నాడు కానీ తెలియదు. బీహార్‌లో పాలనపై కన్నేసి నితీష్ కుమార్ చెంతన చేరడం విభేదించి బయటకువచ్చి జన సురాజ్‌పార్టీ పెట్టడం, ఆపై జనంలోకి బాగా చొచ్చుకెళ్లిన ప్రశాంత కిషోర్ ఎలాంటి వ్యూహాలు లేకుండా ఎన్నికల గోదాలోకి దిగి వుంటారని ఎవరూఅనుకోలేరు. ఎంత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారెండు ప్రధాన కూటములను నిలవరించి ముందుకు రాగలరని ఎవరూ అనుకోవడం లేదు. రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. ఏదో ఆశయం ఉండబట్టే దింపుడు కళ్లాల ఆశతో ప్రశాంతంగా తన పనేదో తాను చేసుకుపోతున్నారు. బీహార్లో ఓటర్ల ప్రత్యేక ముమ్మర సవరణ ఎత్తుగడ ద్వారా ఎన్నికల కమిషన్ ఏదో చేస్తోందనే అనుమానాలు రేకెత్తించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాన్ని ముందుగానే చేసుకోగలిగింది. బీహార్ ప్రజల నోళ్లల్లో ఆ అంశానికి సంబంధించిన విషయాలు బాగా నానాయి. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ పాలనతో జనం విసుగెత్తి ఉన్నారన్న ప్రకంపనలు కూడా ఉన్నాయి. పదవే లక్ష్యంగా కూట ములు ఫిరాయించారని ఆయనపై ఆరోపణలున్నాయి. స్వచ్ఛమైన నేతగా పేరుండి చివరకు పదవి కోసంఅవకాశ వాద రాజకీయాలకు పాల్పడినట్లు జనాభిప్రాయం. 2020అక్టోబరు నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా ఘట్ బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్డీఎ తీర్థం పుచ్చుకొని మరోసారి తన పదవి కాపాడుకున్నారు. ఇలా ఆయన నిలకడలేని రాజకీయాలకు ఆరితేరారని ప్రత్యర్థి పార్టీలు భారీ ప్రచారం చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రశాంత్ కిషోర్ తన ర్యాలీలో ఇదే ప్రచారంతో ప్రజల్లోకి వెళ్లి చేసినప్రచారం జనం స్మృతిపథంలో మెదులుతూనేఉంది. నితీష్‌తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారని ప్రతీతి. అందుకే ఎన్డీయే తన తరపున సిఎం అభ్యర్థి ఎవరో చెప్పడానికి జంకుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి వాదనలో పసకనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. ఈ ఎన్నికల్లో ప్రత్యేకత ఏమిటంటే రెండు కూటముల్లోనూ మెజార్టీ సీట్లు సాధించిన ఏ పార్టీ అయినా తన వంతు రాజకీయం తాను చేస్తుం దని విశ్లేషకుల అభిప్రాయం. ఎవరు గెలుస్తారో ఎవరు ఎవరిని పక్కనపెడతారో వంటి అంశాల్లో ఈసారి బీహారు మార్క్ రాజకీయాలోనే తేలుతుంది. బీహార్‌లో దాదాపు 40 నియో జకవర్గాల్లో ముస్లిం ఓటర్లు నిర్ణాయక శక్తిగా ఉండబట్టే వారినాకట్టుకొనే ప్రయత్నంలో భాగంగా ఆర్జెడి తాము అధికారంలోకి వస్తే 'వక్ఫ్' చట్టాన్ని రద్దు చేస్తామని ప్రకటించింది. యాదవులు, ముస్లింలు, ఆర్థికం గా వెను కబడిన కులాలుండే బీహార్ రాజకీయ నేతలకు బిసిలు ఎటువైపో తెలియక గాభరా పడ్తున్నారు. ఎవరి ఎన్నికల మేనిఫెస్టోలు వారు రచించుకోలేక కులాల ఆకర్షణ కోసం ఏవేవో చెప్పడమే ఈ ఎన్నికల అవగా హన. నిర్దిష్టమైన పథకాలు కూడా ప్రచారం చేసుకోలేక పోవడం విశేషం. ముస్లింలంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ కు ఓటు బ్యాంకుగా మారవచ్చునని మహాఘట్బంధన్ భావిస్తున్నారు. వచ్చే యేడాది అన్ని ఎన్నికలకు బీహార్ ఎన్నికలే దిక్సూచి.

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## ప్రాణాలు గాలిలో దీపాలేనా..

అదుపులేని ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ప్రయాణీకుల ప్రాణాల్ని గాలిలో దీపాలుగా చేస్తున్నాయి. కర్నూలు దగ్గరలో జరిగిన అగ్నిప్రమాదంలో బస్సులోనే ఆహుతి అయిన 19 మానవ ప్రాణాలు ఈ దుస్థితికి ఉదాహరణ. ఆ ప్రమాద కారణాలు ప్రత్యక్షంగా ఏవైనప్పటికీ, అలాంటి ప్రమాదం ఏర్పడడానికి పరోక్షంగా దోహదపడిన పరిస్థితుల్ని చక్కదిద్దడానికి పూనుకోకపోతే మళ్లీ మళ్లీ అలాంటి దురదృష్టకర సంఘటనలకు పెచ్చరిల్లుతాయి. ఈ దుర్ఘటన జరిగాక ఆంధ్రప్రదేశ్‌లో సంబంధిత అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. రెండు రోజుల్లో 360కి పైగా అతిక్రమణలు గుర్తించారు. నలభై బస్సుల్ని సీజ్ చేశారు. కళ్లెదుట ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణించే బస్సులు ఒక్క రోజు తనిఖీలోనే పదుల సంఖ్యలో ప్రయాణింప వీలుగాని కండిషన్‌లో ఉన్నాయంటే వ్యవస్థ ఏ స్థితిలో ఉందో అర్థమోతుంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## ప్రజలకు న్యాయం చేయాలి

తెలంగాణ రాష్ట్రము లోని 12.769 గ్రామ పంచాయతీలల్లోఎస్సి, ఎస్టీ. కాలనీలలో ఇంటి యజమానులు ప్రజలు నడిచే గ్రామ పంచాయతీ రోడ్డు పై నల్లా నీళ్ల ఒడల ట్యాంక్ ప్రభుత్వ స్థలం రోడ్డు పై నిర్మించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోని అట్టి వాటిని గుర్తించి తొలగించడం అవసరం. రోడ్లు అక్రమంగా వాడుకొంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి. నోటీసులు జారీ చేసి అట్టి వాటిని గ్రామ పంచాయతీ సిబ్బంది చేత తొలగించడం అవసరం. ప్రజలకు న్యాయం చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్ జిల్లా

## రైతు సమస్యలను పట్టించుకోండి

వ్యవసాయరంగం భారత ఆర్థికవ్యవస్థకు ఆధారస్తంభంగా నిలుస్తోంది. ప్రధానంగా, 2013భూసేకరణ చట్టంప్రకారం, భూమి ని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పటికీ పూర్తిస్థాయిలోఅందడం లేదు. అలాగే, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని పునఃసమీక్షి ంచి, రైతు ఉత్పత్తులకు అనుకూల మైనవిధంగా మార్చాలి. రైతుకు వాస్తవ లాభం చేకూరేలా చేయాలి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

## రోడ్లపైనే పశువుల మందలు

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలు మండలాలు నగరాలు పట్టణ కేంద్రాల్లో రోడ్లపై స్వేచ్ఛగా ఆవులు గేదెలు, సంచరించడంవల్ల నిత్యం రోడ్డు ప్రమాదములు జరుగుతున్నాయి ముఖ్యంగా హన్మకొండ వరంగల్ పరకాల పట్టణం లో ప్రధాన రహదారిలో గుంపులుగా పశువులు ఉండి ప్రమాదాలకు కారకాలుగా నిలుస్తున్నాయి భూపాలపల్లి జిల్లా కేంద్రం లో కాటారం డివిజన్‌లో వివిధ పట్టణాల్లో రోడ్డు మధ్యనే గుంపులు గుంపులుగా ఆవులు సేద తీరడంతో వాహనదారులు నానా యాతన పడుతున్నారు ప్రతిరోజు ఇవి రోడ్లమీద సంచరించడం వల్ల ప్రజలకు ఇబ్బందికరంగా మారింది ఇకనైనా అధికారులు స్పందించి ప్రధాన నగరాల్లో రోడ్ల వెంబడి తిరుగుతున్నటువంటి పశువులను పశు శాలకు పంపించి ఆ పశువుల యజమానుల మీద కేసులు పెట్టాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## దేశీయ ఉపాధి మీదే ఆధారపడదాం

భారత ఐటీ రంగంఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నా, హెచ్1బివీసాలపై అధిక ఆధారపడటం భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతోంది. ప్రపంచ వలస విధానాలు క్రమంగా కఠినతరమవుతున్న ఈ పరిస్థితుల్లో, స్థిరమైన వ్యూహాలను అవలంబించడం అనివార్యం. స్థానిక నియామకాలను పెంచడం, రిమోట్‌డెలివరీ విధానాలను అభివృద్ధి చేయడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడం ద్వారా సంస్థలు తమ స్వావలంబనను నిర్ధారించుకోవాలి. అదే సమయంలో స్వదేశీ ప్రతిభనుపెంపొందించడం అత్యంతప్రాధాన్యం కలిగిన అంశం. భారతీయ యువత, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల విద్యార్థులు, తమ ప్రతిభను ప్రదర్శించి స్థానిక స్థాయిలో స్టార్టప్‌లను స్థాపిస్తే, దేశీయఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు, గ్లోబల్ టెక్ రంగంలో మన స్థానం మరింత బలపడుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## వ్యవస్థలు బాగా పని చేయాలి

దేశంలోని ముఖ్యమైన వ్యవస్థలు సక్రమంగా పని చేయాలి. పోలీసు, చట్టాలు, చట్ట సభలు, ఇతర రంగాల ఉద్యోగులు, పౌరులు బాగా పని చేయాలి. వ్యవస్థలను నియంత్రించి అణచివేసేది రాజకీయ శక్తులు కాబట్టి వ్యవస్థలు అప్రమత్తంగా ఉంటే సరిపోతుంది. వ్యవస్థలు ఎవరి వత్తిళ్లకు లొంగకూడదు. ప్రజా సేవలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు నిజాయితీగా పనిచేయాలి.

- డి చాంద్ బాషా, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వాతావరణ సంక్షోభాన్ని అరికట్టలేమా?

**అభివృద్ధి చెందుతున్న దేశంగా, భారతదేశానికి విద్యుత్, పరిశ్రమల కోసం శక్తిచాలా అవసరం. అందుకే మన మొత్తంకాలుష్యం పెరుగుతోంది. దీనిని తగ్గించడానికి మనం 2030 నాటికి 50 శాతం విద్యుత్తును సోలార్, పవన శక్తి వంటి కాలుష్యం లేని వనరుల నుండి పొందాలని అలాగే 2070 నాటికి పూర్తిగా కాలుష్యం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ ప్రయత్నాలు గొప్పవే. కానీ ప్రపంచ స్థాయిలో కాలుష్యం చాలా వేగంగా పెరుగుతోంది. కాబట్టి ధనిక దేశాలు తమ చారిత్రక తప్పులకు పరిహారంగా, మనకు వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి నిధులు, కొత్త టెక్నాలజీ వెంటనే ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేయాల్సిన సమయం ఇది. ఇకపై భారతదేశం వీటిని ఎదుర్కోడానికి చాలా గట్టిగా చేయాలి. కాలుష్యం లేకుండా వేగంగా కొత్త ఇంధన వనరులకు మారాలి. ప్రజలను కాపాడడానికి కరవును తట్టుకునే విత్తనాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు వంటివి నిర్మించాలి. వాతావరణ మార్పులకు ప్రపంచ వేదికపై పోరాడాలి.**

డి జయరాం

ప్రపంచ వాతావరణ సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, గాలిలో ఉండే కార్బన్ డయాక్సైడ్ పరిమాణం రికార్డు స్థాయిలో పెరిగింది. ఈ పెరుగుదల భూతాపానికి ప్రధాన కారణాలలో ఒకటిగా మారింది. 2024 సంవత్సరానికి సంబంధించిన ఈ నివేదిక చాలా ఆందోళన కలిగించే విషయాలను వెల్లడించింది. 2023 నుండి 2024 మధ్య ప్రపంచ సగటు కార్బన్ డయాక్సైడ్ స్థాయి 3.5 పీపీఎం పెరిగింది. 1957లో కొలవడం మొదలు పెట్టినప్పటి నుంచి ఒకే ఏడాదిలో ఇంత ఎక్కువ పెరుగుదల నమోదు కావడం ఇదే తొలిసారి. ఈ కారణంగా, 2024లో గాలిలోని కార్బన్ డయాక్సైడ్ వాయువు స్థాయి 423.9 పీపీఎంకు చేరుకుంది. గత 8 లక్షల సంవత్సరాలలో మానవుడు ఇంత స్థాయిని ఎప్పుడూచూడలేదు. అంతేకాకుండా 1960ల నుంచి ఈ కాలుష్యం పెరిగే వేగం దాదాపు మూడు రెట్లు ఎక్కువైంది. గతంలో నెమ్మదిగా పెరిగేది కానీ ఇప్పుడు ఒక్కసారిగా 3.5 పీపీఎంకు పెరగడం మరింత భయాన్ని కలిగిస్తోంది. దీనికితోడు, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి ఇతర వేడిని పెంచే వాయువులు కూడా రికార్డు స్థాయికి చేరాయి. ఈ వాయువులన్నీ కలిసి 1990 నుంచి భూమిపై వేడిని నిల్వ చేసే శక్తిని 54 శాతం పెంచాయి. పెరుగుదలకు కారణాలు -మనిషి తప్పులు, ఈ అతిపెద్ద పెరుగుదలకు ముఖ్యంగా రెండు ప్రమాదకరమైన కారణాలు కలిశాయి. ఒకటి మనం చేసే పనుల వల్ల విడుదలయ్యే కాలుష్యం, రెండు ప్రకృతిలో కాలుష్యాన్ని పీల్చుకునే శక్తి తగ్గడం. ఇది భూమిపై ఉన్న కార్బన్ చక్రంలో ఒక పెద్ద సమస్య ఏర్పడిందని సూచిస్తుంది. మొదటిది బొగ్గు, పెట్రోల్, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలను వాడడం తగ్గిస్తామని ప్రపంచ దేశాలు ప్రమాణాలు చేసినప్పటికీ, వాటిని మండించడం ఆగలేదు. కార్బన్ డయాక్సైడ్ వాయువు పెరుగుదలలో ఎక్కువ భాగం ఇంకా ఈ శిలాజ ఇంధనాల నుంచే వస్తుంది. రెండవది సాధారణంగా సముద్రాలు, అడవులు వంటి ప్రకృతి వ్యవస్థల. వీటిని ఖకార్బన్ సింక్‌లుఖ అంటారు. ప్రతి సంవత్సరం మనం విడుదల చేసే కాలుష్యంలో దాదాపు 50 శాతం వరకు పీల్చుకుంటాయి. అయితే, 2024లో వీటి కాలుష్యాన్ని పీల్చుకునే సామర్థం తగ్గిందని ప్రపంచ వాతావరణ సంస్థ చెబుతోంది. వీటికి తోడుగా తీవ్రమైన వాతావరణ మార్పులు ప్రకృతి వైపరీత్యాలు కూడా ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి. 2024రికార్డు స్థాయి వేడి, ఎల్ నినో ప్రభావం వల్ల అమెజాన్, ఆఫ్రికా వంటి ప్రాంతాల్లో భయంకరమైన కరువులు, పెద్ద అటవీ మంటలు వచ్చాయి. ఈ మంటల ద్వారా అడవుల్లో నిల్వఉన్న భారీ మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ వాయువు తిరిగి గాలిలోకి విడుదలవ్వడం ఈ పెరుగుదలను మరింత వేగవంతం చేసింది. ఈ రికార్డు పెరుగుదల చూస్తుంటే, వాతావరణ సంక్షోభం నెమ్మదిగా జరగడం లేదు, ఇది తనకు తానుగా వేగాన్ని పెంచే ప్రమాదకరమైన వలయం లోకి మారుతోందనే హెచ్చరిక ఇస్తుంది. ముఖ్యంగా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే కాలుష్యాన్ని పీల్చుకునే కార్బన్ సింక్‌లు బలహీనపడటం. ఉష్ణోగ్రత పెరిగిన సముద్రాలు తక్కువ కార్బన్ డయాక్సైడ్ వాయువును పీల్చుకుంటాయి. అదే సమయంలో అవి ఆమ్లంగా మారి సముద్రంలోని జీవులకు



ప్రమాదంగా మారుతాయి. భూమిపై కూడా, విపరీతమైన వేడి, కరువుల వల్ల మొక్కలు ఒత్తిడికి గురై కాలుష్యాన్ని తక్కువగా పీల్చుకుంటాయి. ఈ ఒత్తిడి తీవ్రమైతే భారీగా చెట్లు చనిపోతాయి. అరణ్యాలు కాలిపోతాయి. దీనివల్లనిల్వ ఉన్న కార్బన్ తిరిగి గాలిలో కలిసి, ఆ అటవీ ప్రాంతం కాలుష్యాన్ని పీల్చుకోవడం మానేసి, కాలుష్యాన్ని విడుదల చేసే ప్రాంతంగా మారుతుంది. ఈ వలయం మనకు ఏం చెబుతోందంటే, మనం కాలుష్యాన్ని తగ్గించినా లేదాఆపినా, ప్రకృతి కూడా తన శక్తిని కోల్పోయి నిల్వ ఉన్న కార్బన్‌ను విడుదల చేయడం మొదలుపెడితే మొత్తం వాతావరణ వ్యవస్థ మరింత వేగంగా వేడెక్కుతుంది. కార్బన్ డయాక్సైడ్ వాయువు చాలాకాలం వాతావరణంలో ఉండే కాలుష్య వాయువు. ఇది గాలిలో శతాబ్దాల పాటు ఉంటుంది. అందుకే 423.9 పీపీఎం స్థాయి అనేది తాత్కాలికం కాదు. ఇది రాబోయే తరాలకు కూడా అధిక ప్రపంచ ఉష్ణోగ్రతలకు దీర్ఘకాలిక కట్టుబాటును సూచిస్తుంది. ఈ వాయువులు పట్టి ఉంచే వేడి, మనం ఉద్గారాలను వెంటనే తగ్గించినా కూడా, భవిష్యత్తులో కరువులు, వరదలు లాంటి వాతావరణ మార్పులను, తీవ్రమైన విపత్తులను పెంచుతూనే ఉంటుంది. ఈ డేటా ప్రకారం పారిస్ ఒప్పందంలో నిర్ణయించిన 1.5డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత పరిమితిని చేరుకోవడం మరింత కష్టమని తెలుస్తోంది. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదిక అంతర్జాతీయ విధానాలకు 'రెడ్ అలర్ట్' గా పనిచేస్తుంది. కాలుష్యాన్ని కేవలం 'తగ్గిస్తాం' అనే మాటలు చాలవు. శిలాజ ఇంధనాలను తక్షణమే పూర్తిగా విడిచిపెట్టాల్సిన అవసరాన్ని ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. ప్రపంచ లక్ష్యాలను పెంచడంతో పాటు, కాలుష్యాన్ని పీల్చుకునే అడవులు, సముద్రాలను కాపాడడానికి కూడా ప్రయత్నాలు చేయాలి. ఈ రికార్డు స్థాయి బొగ్గుపులుసు వాయువు పెరుగుదల మన భారతదేశానికి చాలా పెద్ద ప్రమాద ఘంటిక. ప్రపంచ దేశాలు కలిసి కాలుష్యాన్ని తగ్గించడంలో విఫలం కావడం వల్ల, వాతావరణం మరింత వేడెక్కి, తీవ్రమైన వాతావరణ మార్పులు మొదలయ్యాయి. ఈ మార్పుల వల్ల మన దేశంలోనే ఎక్కువ నష్టం జరుగుతుంది. ఊహించని వరదలు, భరించలేని ఎండలు, రుతుపవనాలలో మార్పులు వంటివి పెరిగి మన వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది. ఇది పేద ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. వాతావరణ న్యాయం కోణంలో చూస్తే ఈ పెరుగుదల మనకు అన్యాయం. మన దేశంలో ఒక్కొక్క మనిషి చేసే కాలుష్యం అంటే తలసరి కాలుష్యం ధనిక దేశాల కంటే చాలా తక్కువ. కానీ పాత కాలం నుండి ఎక్కువ కాలుష్యం చేసిన ధనిక దేశాల తప్పుల వల్ల, ఇప్పుడు ఈ మార్పుల కష్టాన్ని మాత్రం మనమే ఎక్కువ భరించాల్సి వస్తోంది. ఈ పరిస్థితి మన ముందు ఒక పెద్ద సవాలును ఉంచుతోంది. అభివృద్ధి చెందుతున్న దేశంగా, భారతదేశానికి విద్యుత్, పరిశ్రమల కోసం శక్తిచాలా అవసరం. అందుకే మన మొత్తంకాలుష్యం పెరుగుతోంది. దీనిని తగ్గించడానికి మనం 2030 నాటికి 50 శాతం విద్యుత్తును సోలార్, పవన శక్తి వంటి కాలుష్యం లేని వనరుల నుండి పొందాలని అలాగే 2070 నాటికి పూర్తిగా కాలుష్యం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ ప్రయత్నాలు గొప్పవే. కానీ ప్రపంచ స్థాయిలో కాలుష్యం చాలా వేగంగా పెరుగుతోంది. కాబట్టి ధనిక దేశాలు తమ చారిత్రక తప్పులకు పరిహారంగా, మనకు వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి నిధులు, కొత్త టెక్నాలజీ వెంటనే ఇవ్వాలని గట్టిగా డిమాండ్ చేయాల్సిన సమయం ఇది. ఇకపై భారతదేశం వీటిని ఎదుర్కోడానికి చాలా గట్టిగా చేయాలి. కాలుష్యం లేకుండా వేగంగా కొత్త ఇంధన వనరులకు మారాలి. ప్రజలను కాపాడడానికి కరవును తట్టుకునే విత్తనాలు, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు వంటివి నిర్మించాలి. వాతావరణ మార్పులకు ప్రపంచ వేదికపై పోరాడాలి. ధనిక దేశాలను బాధ్యులను చేయాలి. 'కాలుష్యం ఎవరు ఎక్కువ చేశారో, వారే ఎక్కువ తగ్గించాలి' అనే సిద్ధాంతాన్ని గట్టిగా నిలబెట్టాలి. ఈ రికార్డు కాలుష్యం పెరుగుదల అనేది మనమందరం మారాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ●

# ప్రజా సౌకర్యాలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

ఐ.పి.రావు

కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం. విమానాలు, స్కూల్ బస్సులు ప్రమాదానికి గురైనప్పుడు, ట్రావెల్స్ బస్సులు అగ్నికీలల్లో ఆహుతి అయినప్పుడు, ప్రమాదాల్లో పలువురి ప్రాణాలు కోల్పోయినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు, సంబంధించిన శాఖలు ఆగమేఘాలపై విస్తృత తనిఖీలు నిర్వహించడం, పలు కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారిపోయింది. ఇది ఏమాత్రం శ్రేయోష్కరం కాదు అని గ్రహించాలి. ముఖ్యంగా ప్రైవేటు ట్రావెల్స్‌పై నిఘా, తనిఖీలు నామమాత్రంగా జరగడం వల్లనే పలువురు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అసలు ట్రావెల్స్ బస్సులు అన్ని, సంబంధించిన శాఖ ఆడిటింగ్ చేస్తుందా!? ఎన్ని బస్సులు మంచి కండిషన్‌లో ఉన్నాయి. ఎన్ని బస్సుల్లో ఫస్ట్‌ఎయిడ్ బాక్స్, కిట్, హేమర్, అగ్నిమాపక పరికరాలు, నిపుణులైన డ్రైవర్ తదితర రక్షణ పరికరాలు ఉన్నాయో తనిఖీ జరిగిందా? లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కేసులు నమోదు చేశారు. ఏమి చర్యలు తీసుకున్నారు? శ్వేత పత్రం విడుదల చేయాలి. నిబంధనలు పాటించని బస్సులు వివరాలు, ఏమి చర్యలు తీసుకున్నారు, ఏ సెక్షన్ కింద కేసులు నమోదు చేశారు, స్టేటస్ వంటి అంశాలు ప్రతీ సంవత్సరం ప్రజలకు తెలిసేవిధంగా ప్రభుత్వం, సంబంధించిన శాఖలు 'డాక్యుమెంట్' రిలీజు చేయాలి. 'పబ్లిక్ డొమైన్'లో పెడితే, ప్రయాణికులు అవగాహన చేసుకొని, మంచి ప్రమాణాలు పాటిస్తున్న బస్సులు ఎక్కి తమ గమ్యాలను సురక్షితంగా చేరుకోవడానికి వీలు కలుగుతుంది. ముఖ్యంగా పండుగ సమయాల్లో, పండుగ రద్దీసమయాల్లో రకరకాల బస్సులు ఆ మాటకు వస్తే కండిషన్ లేని బస్సులను కూడా నామమాత్రంగా మరమ్మతులు చేసి రంగులు పూసి, స్లీపర్, సెమీస్లీపర్, లగ్జరీవంటి పేర్లతో నడుపుతూ, అధికారుల కళ్లు గప్పి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నడుపుతూ ప్రైవేటు యాజమాన్యాలు అధిక మొత్తంలో ఆదాయం సంపాదించడం జరుగుతుంది. దీనికి ప్రధాన కారణం ఎక్కువ శాతం ఈ ప్రైవేటు ట్రావెల్స్ రాజకీయ నాయకులకు, వారి



బంధువులకు, ధనికులు భూస్వాములు సంపన్నులు కార్పొరేట్ వర్గాలకు చెందినవారివే. దీంతో నిబంధనలు బేఖాతరు చేస్తూ సంవత్సరాలు తరబడి నడపడం జరుగుతుంది. అదే సమయంలో ప్రజలు, ప్రయాణికులు తమ తమ అవసరార్థం డబ్బులుచెల్లించి ప్రయాణాలు చేస్తున్న పరిస్థితి ప్రజల్లో కూడా అవగాహన పెరగాలి. సీజన్ బట్టి డబుల్ చార్జీలు వసూలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వాలు కూడా ప్రజల అవసరతలు తీర్చాలి కదా? విద్యా, వైద్యం, రవాణా సౌకర్యాలు వంటివి ప్రజలకు నాణ్యమైన రీతిలోఅందించే ఏర్పాటు చేయాలి. దురదృష్టవశాత్తూ మన దేశంలో ఇటువంటి పబ్లిక్ ఫెసిలిటీస్ అన్నియు దాదాపు 70డెభై శాతం ప్రైవేటీకరణ జరిగింది. ఇక దీంతో ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు ట్రావెల్స్ పేద మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. దీనికి తోడు కనీసం నియంత్రించే వ్యవస్థ, తనిఖీ అధికారులు అవసరాలకు అనుగుణంగా లేకపోవడం జరుగుతుంది. ఏ శాఖలో చూసిన ఖాళీ పోస్టులే, సిబ్బంది కొరత, సౌకర్యాలు కొరత ఉన్న సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఇక ఏ రవాణా శాఖ కార్యాలయంలో చూసిన ప్రైవేటు సిబ్బందిదే హవా. ఆయా కార్యాలయాలకు వద్దకు వెళ్ళితే, ఆ చుట్టుపక్కల ఉండే ప్రైవేటు వ్యక్తులు, కార్యాలయాలు హడావుడి అంతా ఇంతా కాదు. దీనికి ప్రధాన కారణం, అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ సిబ్బంది, కార్యాలయాలు లేకపోవడమే. ఇకనైనా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. అవసరత మేరకు రవాణా కార్యాలయాలు, సిబ్బంది, తనిఖీ అధికారులు, ఫైర్ సేఫ్టీ అథారిటీ, నిఘా సంస్థలు, పోలీసు పెట్రోలింగ్ వాహనాలు సమకూర్చాలి. కనీసం ప్రజల కనీస సౌకర్యాలు అవసరతలు తీర్చే వ్యవస్థలపై దృష్టి సారించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి.. ప్రభుత్వ నియమనిబంధనలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. ప్రమాదాలు బారిన పడకుండా చూసుకోవాలి.. ముఖ్యంగా ప్రభుత్వాలు నియమనిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలి. మరణించిన సమయాల్లో క్షతగాత్రులకు నష్టపరిహారం చెల్లించడంతో చేతులు దులుపుకోరాదు. పోయిన ప్రాణాలను తిరిగి తేలేం. ప్రాణం విలువైనది అనే భావనతో అందరి శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వాలు, యంత్రాంగం పనిచేయాలని ఆశిద్దాం. ●

# ఆవిష్కరణ ఆధారిత పరిశోధనలకు గుర్తింపు

డాక్టర్ రామకృష్ణ బండారు

ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డులలో నోబెల్ బహుమతి మొదటిది. ఈ బహుమతిని స్వీడిష్ శాస్త్రవేత్త 'ఆల్ఫ్రెడ్ నోబెల్' జ్ఞాపకార్థం 1901 నుంచి ప్రతీ సంవత్సరం ఇస్తున్నారు. శాంతి, సాహిత్యం, వైద్యశాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి ఆరు కేటగిరీల్లో ఈ బహుమతిని అందజేస్తారు. ఈ ఆరు రంగాలలో అత్యుత్తమ కృషి చేసిన వారికి నోబెల్ బహుమతిని అందచేస్తారు. నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న వ్యక్తికి బంగారు మెడల్, డిప్లొమాతో పాటు దాదాపు 11 మిలియన్ స్వీడిష్ క్రోనర్ అంటే భారత కరెన్సీలో సుమారురూ. 8.5 కోట్లు నగదును బహుమతిగా ఇస్తారు. ఈ బహుమతి ప్రదానం రెండు ప్రాంతాలలో జరుగుతుంది. నోబెల్ శాంతి బహుమతి నార్వే రాజధాని ఒస్లోలో ప్రదానం చేస్తారు. మిగిలిన నోబెల్ బహుమతులను స్వీడన్లోని స్టాక్‌హోమ్‌లో ప్రదానం చేస్తారు. నోబెల్ బహుమతి అవార్డులను ప్రకటించడం కోసం రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కమిటీ ఉంటుంది. వచ్చిన నామినేషన్లను పూర్తి స్థాయిలో పరిశీలించి విన్నర్స్‌ను ప్రకటిస్తారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సంవత్సరం జాన్‌క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ ఎం. మార్టినిస్‌లకు భౌతికశాస్త్రంలో, సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్ ఒమర్ ఎం.యాఘీలకు రసాయన శాస్త్రంలో, మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమోన్ సకాగుచిలకు వైద్య శాస్త్రంలో, సాహిత్యంలో విశేష కృషి చేసినందుకు హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నా హెర్కైకు, నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా మచాడోకు, జోయెల్ మోకిర్, ఫిలిప్ అగియోన్, పీటర్ హొవిట్‌లకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతులు లభించాయి. ముఖ్యంగా, ఆర్థిక శాస్త్రంలో జోయెల్ మోకిర్, ఫిలిప్ అగియోన్, పీటర్ హొవిట్‌లకు నోబెల్ బహుమతి రావడం గర్వించదగ్గ విషయం. ఇన్నోవేషన్ ఆధారిత ఆర్థిక వృద్ధి సిద్ధాంతాలను వివరించినందుకు ఈ ముగ్గురు ఆర్థికవేత్తలకు 2025 సంవత్సరానికి గాను ఆర్థిక శాస్త్రంలో నోబెల్ పురస్కారం లభించింది. నూతన ఇన్నోవేషన్స్ 'ఆర్థిక వృద్ధి'నిఎలా ముందుకు తీసుకుపోతాయో అనే అంశం మీద వీరి పరిశోధనలు సాగాయి. జోయెల్ మోర్ అమెరికాఇజ్రాయెలీ ఆర్థికవేత్త. నార్వెస్టర్న్ యూనివర్సిటీలో డచ్‌ఇజ్రాయెలీఅమెరికన్ ఆర్థిక చరిత్రకారుడిగా పనిచేస్తున్నాడు. ప్రతిష్టంభన నుంచి స్వీయ సుస్థిర ఆర్థిక వృద్ధి వైపు సొసైటీ ఎలా పయనించిందో చారిత్రక ఆధారాలను తన పరిశోధనలో తెలియచేసాడు. సాంకేతిక ప్రగతి ద్వారా సుస్థిర అభివృద్ధికి కావాల్సిన అవసరాలను గుర్తించినందుకు మోకిర్‌ని ఈ బహుమతికి ఎంపికచేశారు. ఆయన పరిశోధన పారిశ్రామిక విప్లవం ఎలా ప్రారంభమైంది, అది ఎలా నిరంతర వృద్ధికి దారి తీసిందో వివరించింది. సాంకేతిక ఆవిష్కరణల వెనుక ఉన్న శాస్త్రీయ వివరణలే ఆర్థిక వృద్ధిని దీర్ఘకాలం కొనసాగించడానికి సహాయపడతాయి అని పేర్కొన్నాడు. అలాగే, సమాజం కొత్త ఆలోచనలను, మార్పులను స్వీకరించే సంస్కృతి అవసరమని తన పరిశోధనల ద్వారా తెలియ చేసాడు. ఇన్నోవేషన్ విజయానికి జ్ఞానం సామాజిక అంగీకారం రెండూ కీలకమని నిర్ధారించాడు. అదేవిధంగా, ఫిలిప్ అఘియాన్ ఫ్రాన్స్ దేశానికీ, పీటర్ హెవిట్ కెనడాకు చెందిన ఆర్థికవేత్తలు. ఫిలిప్ అగియోన్ పారిస్లోని ఇన్సెడ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్లో ప్రొఫెసర్గా పనిచేస్తున్నాడు. పీటర్ హెవిట్ యునైటెడ్ స్టేట్స్ లోని బ్రౌన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్గా ఉన్నారు. 'క్రియేటివ్ డిస్ట్రక్షన్' ద్వారా నిరంతర ప్రగతి పై వీరు చేసిన పరిశోధనలకుగాను నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు. అఘియోన్, హెవిట్ ఇద్దరూ 1992లో ప్రచురించిన తమ ప్రసిద్ధ వ్యాసంలో 'సృజనాత్మక విధ్వంసం' అనే భావనను గణితపరంగా వివరించారు. ఈసిద్ధాంతం ప్రకారం, కొత్త ఆవిష్కరణల ద్వారా నూతన సాంకేతికత ఉద్భవిస్తుంది. ఫలితంగా కొత్త పరిశ్రమలు, కొత్త ఉత్పత్తులు పుట్టుకొస్తాయి. పాతపద్ధతులను కొత్త ఇన్నోవేషన్స్ భర్తీ చేసే ప్రక్రియద్వారా ఆర్థికవ్యవస్థ ఎప్పటికప్పుడు ముందుకు సాగుతుందని వీరి సిద్ధాంతం చెబుతుంది. ఈ ముగ్గురు ఆర్థిక వేత్తలుతమ పరిశోధనలవలన నూతన ఆవిష్కరణలు ప్రపంచ పురోగతికి ఎలాదోహదం చేస్తాయో తెలియచేసారు. మానవచరిత్రలో ఎన్నడూలేనివిధంగా ప్రపంచం వృద్ధివైపు పయనిస్తుంది. తద్వారా కోట్ల మంది పేదరికం నుంచి బయట పడటమే కాకుండా ప్రపంచ సంపద పెరుగుదలకు కారణమైనది. ఈప్రపంచ ప్రగతి కారణమైన ఇన్నోవేషన్స్‌ల పాత్ర ను అర్థమయ్యేలా చెప్పడమే వీరి పరిశోధనల సారాంశం. సాంకేతిక పురోగతి, ఇన్నోవేషన్స్ ద్వారా స్థిరమైన వృద్ధిఎలా ఏర్పడుతుందో శాస్త్రీయంగా వీరు నిరూపించారు. వాస్తవానికి, సాంకేతిక పోరోగతి పారిశ్రామికీకరణకే కాకుండా మానవాళి మనుగడకు కూడా దోహదం చేస్తుంది. అలాంటి సాం కేతిక అభివృద్ధితో కూడుకున్న సమాజాలను ఎలా నిర్మించాలో జోయెల్ మోకిర్ తన పరిశోధనతో తెలియ చేసాడు. అంతేకాదు చారిత్రక ఆధారాలతో సాంకేతిక పురోగతికి నిరంతర వృద్ధికి అవసరమైన పరిస్థితులను వివరించాడు. అంతేకాదు, పారిశ్రామిక విప్లవానికి ముందు తరు వాత పరిస్థితులను తన పరిశోధనలతో వివరించడం ద్వారా ప్రస్తుత తరానికి అలాంటి పరిస్థితులను ఎలా అనుకూలం గా మార్చుకోవాలో తెలిసివస్తుంది. మార్కెట్‌లో కొత్త టెక్నాలజీ వచ్చి నప్పుడు పాత టెక్నాలజీ ఉపయోగిస్తున్న కంపెనీలు ఎలా దెబ్బతింటాయో తెలియచేయడం ద్వారా పారిశ్రామిక వర్గా లకు ఎంతో మేలు చేకూరుతుంది. కొత్త ఇన్నోవేషన్స్‌ను సొసైటీ ముందుకు తీసుకెళితే, పాత పద్ధతులు కనుమరు గవడం వల్ల జరిగే నష్టాన్ని 'క్రియేటివ్ విధ్వంసం'గా తెలి యచేయడం ద్వారా పాత పద్ధతుల ప్రాముఖ్యతను తెలియచ్చేసారు. ఇన్నోవేషన్స్ వలన ఆర్థికవృద్ధి స్థిరత్వం ఎలా నియంత్రించవచ్చో ఈ ఆర్థికశాస్త్రవేత్తలు నిరూపించారు. ●

# మూడోసారి పోటీకి ఇష్టమే

## ట్రంప్ మన్‌కీ బాత్!



**వాషింగ్టన్, అక్టోబరు 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ చేసే అంశంపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరంగా అవకాశం లేనప్పటికీ, 2028లో మళ్లీ పోటీ చేసే ఆలోచనను ఆయన తోసిపుచ్చలేదు. తన మాజీ వ్యూహకర్త స్టీవ్ బానన్ చేసిన సూచనపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తూ మీడియాతో మాట్లాడిన ట్రంప్, మూడోసారి పోటీ చేయడాన్ని నేను కచ్చితంగా ఇష్టపడతాను. నాకు మునుపెన్నడూ లేనంత మంచి ఆదరణ ఉందని అన్నారు. అయితే, వెంటనే మాట మార్చుతూ, దాని గురించి నేను నిజంగా ఇంకా ఆలోచించలేదని పేర్కొన్నారు. అమెరికా రాజ్యాంగం ప్రకారం ఒక వ్యక్తి రెండుసార్లకు మించి అధ్యక్షుడిగా పనిచేయడానికి వీల్లేదు. పొలిటికో కథనం ప్రకారం, ట్రంప్ సన్నిహితుడైన స్టీవ్ బానన్, ఆయన మూడోసారి పోటీ చేయాలని బలంగా వాదిస్తున్నారు. దీనికోసం ఒక ప్రణాళిక కూడా సిద్ధంగా ఉందని తన పాడ్‌కాస్ట్‌లో ఇటీవల బానన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో తన తర్వాత రిపబ్లికన్ పార్టీని నడిపించే నాయకులపై కూడా ట్రంప్ స్పష్టత ఇచ్చారు. 2028 అధ్యక్ష ఎన్నికల బరిలో విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాన అభ్యర్థులుగా ఉంటారని సంకేతాలిచ్చారు. మన దగ్గర చాలా మంచి నాయకులు ఉన్నారు. వారిలో ఒకరు ఇక్కడే నిలబడి ఉన్నారంటూ రూబియోను ఉద్దేశించి అన్నారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా అద్భుతమైన వ్యక్తి. వీరిద్దరికీ వ్యతిరేకంగా ఎవరూ పోటీ చేయరని నేను భావిస్తున్నానని ట్రంప్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ట్రంప్ ఆసియా పర్యటనలో ఉన్నారు. మలేషియాలో ఆసియాన్ సదస్సులో పాల్గొన్న ఆయన, తన పర్యటనను విజయవంతంగా ముగించుకుని జపాన్‌లోని టోక్యోకు చేరుకున్నారు. మలేషియా పర్యటన ముగింపు సందర్భంగా అక్కడి అధికారులు, ప్రజలకు ఆయన అభివాదం చేశారు. చాలా గొప్ప, శక్తివంతమైన దేశం మలేషియా నుంచి బయలుదేరుతున్నాను. కీలకమైన వాణిజ్య, రేర్ ఎర్త్ ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అంతకుమించి థాయ్‌లాండ్, కంబోడియా మధ్య శాంతి ఒప్పందం కుదిర్చాం. ఇక యుద్ధం లేదు లక్షలాది ప్రాణాలను కాపాడాం. ఇప్పుడు జపాన్‌కు బయలుదేరానని ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేశారు.

# సరిహద్దులు మళ్లీ ఉద్రిక్తం



లీపా లోయలో కాల్పుల విరమణ ఉల్లంఘన

మోర్టార్ షెల్లింగ్‌కు తెగబడిన పాక్ రేంజర్లు

**శ్రీనగర్,అ క్టోబరు 28:** భారత్, పాకిస్తాన్‌ల మధ్య నియంత్రణ రేఖ వెంబడి దాదాపు 5 నెలలుగా నెలకొన్న ప్రశాంతతకు మరోసారి భంగం కలిగింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ ఏడాది మే 10వ తేదీ నుంచి నిశ్శబ్దంగా ఉన్న సరిహద్దు ప్రాంతం తాజాగా అక్టోబర్ 26,27 మధ్య అర్ధరాత్రి కాల్పుల మోతతో దద్దరిల్లింది. నియంత్రణ రేఖ వెంబడి జమ్మూ కాశ్మీర్‌లోని వ్యూహాత్మక ప్రాంతమైన లీపా లోయలో పాకిస్తాన్ సైన్యం ఈ కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడింది. సరిహద్దుల్లోని భారత స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పాక్ సైనికులు చిన్న ఆయుధాలతో కాల్పులు జరపడంతో పాటు మోర్టార్ షెల్లింగ్‌కు కూడా తెగబడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. చాలా కాలంగా లీపా లోయ వద్ద పాకిస్తాన్ నుంచి భారత్‌లోకి అక్రమంగా చొరబాట్లకు కీలకమైన స్థావరంగా ఉంది. పాకిస్తాన్ సైన్యం ప్రారంభించిన దుశ్చర్యకు భారత సైనికులు గట్టిగా బదులిచ్చారు. పాక్ రేంజర్ల రెచ్చగొట్టే కాల్పులను భారత సైనికులు బలంగా తిప్పికొట్టారు. భారత జవాన్ల దీటైన ప్రతిఘటనతో పాకిస్తాన్ సైనికులు తోక ముడిచి వెనక్కి తగ్గక తప్పలేదని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. భారత్ బ్రహ్మోస్ మిస్సైల్స్‌కు పాక్ సైన్యం అవాక్కైంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి నియంత్రణ రేఖ వెంట మే 10వ తేదీ నుంచి శాంతి యుత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 22వ తేదీన పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించిన తర్వాత ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మే 7వ తేదీన చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్ భూభాగంలో లోపల ఉన్న 9 ఉగ్రవాద శిబిరాలను భారత వైమానిక దళం ధ్వంసం చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ ఆపరేషన్ సిందూర్‌లో వందకు పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్ర సంస్థల స్థావరాలు పూర్తిగా నాశనం అయ్యాయి. కూలిన పాక్ ఫైటర్ జెట్లు ఆపరేషన్ సిందూర్ దెబ్బకు తట్టుకోలేకపోయిన పాకిస్తాన్ భారత్‌పై డ్రోన్, క్షిపణి దాడులకు దిగింది. అయినప్పటికీ భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లు ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాయి. ఫలితంగా.. మే 8వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పాకిస్తాన్‌లోని 11 సైనిక విమాన స్థావరాలపై దాడులు చేయడంతో.. తీవ్రంగా వణికిపోయిన ఇస్లామాబాద్ చివరకు కాల్పుల విరమణ కోసం భారత్‌కు విజ్ఞప్తి చేసింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ స్వయంగా శాంతి కోసం భారత్‌ను అభ్యర్థించిన తర్వాత కూడా తాజాగా లీపా వ్యాలీలో కాల్పుల విరమణను ఉల్లంఘించడం ఆ దేశం వక్రబుద్ధికి, సరిహద్దుల్లో శాంతిని చెదరగొట్టాలనే కుట్రకు నిదర్శనంగా నిలుస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఆగస్టులో పూంఛ్ ప్రాంతంలో కూడా ఇలాంటి ఉల్లంఘనలు జరిగాయని వార్తలు వచ్చినా అప్పట్లో భారత సైన్యం వాటిని ఖండించింది. అయితే తాజా లీపా వ్యాలీ ఘటనతో సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్తత పెరిగింది.

# ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం

- 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- మహిళలకు ప్రతినెలా రూ.2,500
- ప్రభుత్వం వచ్చిన 20రోజుల్లోనే అమలు
- 25 హామీలతో మహాకూటమి మేనిఫెస్టో విడుదల



**పాట్నా, అక్టోబరు 28:** బీహార్‌లోని ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కూటమి రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం మంగళవారం తన ఉమ్మడి మేనిఫెస్టోను విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగాలు, మహిళలకు ఆర్థిక సహాయం హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడిన 20 రోజుల్లోపు ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు నెలనెలా రూ.2,500 ఆర్థిక సహాయం ఇస్తామని పేర్కొంది. అలాగే పాత పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని కూడా మేనిఫెస్టోలో మహా కూటమి హామీ ఇచ్చింది. జీవికా దీదీస్‌కు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని కూడా మేనిఫెస్టోలో పేర్కొంది. కాంట్రాక్టు, ఔట్ సోర్స్ కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులు మారుస్తామని హామీనిచ్చింది. దాదాపు 25 హామీలతో "బీహార్ కా తేజస్వి ప్రాణ్ పత్ర" పేరిట మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహాఘట్ బంధన్ సిఎం అభ్యర్థి, ఆర్‌జెడి అగ్రనేత తేజస్వి యాదవ్, డిప్యూటీ సిఎం అభ్యర్థి, వికాశీల్ ఇసాన్ పార్టీ (విఐపి) చీఫ్ ముకేష్ సాహని, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పవన్ ఖేరా, సిపిఐ(ఎంఎల్) అగ్రనేత దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ మాట్లాడుతూ, తమ మేనిఫెస్టోలో ఆచరణాత్మక హామీలనే తాము పెట్టామని, ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి భారం కాదని పేర్కొన్నారు. అధికార ఎన్‌డిఏ కూటమిపై తేజస్వి విమర్శలు గుప్పించారు. సిఎం నితీశ్‌కుమార్ ఎన్‌డిఏ కూటమిలో బందీ అయిపోయారని, అందుకే సిఎం అభ్యర్థి ఎవరనేది ఇంకా తేల్చడం లేదని ఆర్‌జెడి నేత దుయ్యబట్టారు.

**చిక్కుల్లో ప్రశాంత్ కిశోర్ - బీహార్, బెంగాల్‌లో ఓటరుగా నమోదు - ఇసి నోటీసులు**

ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్ చిక్కుల్లో పడ్డారు. బీహార్‌తోపాటు పశ్చిమబెంగాల్ రెండు రాష్ట్రాల ఓటర్ల జాబితాలో ప్రశాంత్ కిశోర్ పేరు నమోదైంది. బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్న భబానీపూర్‌లో 121, కాళీఘాట్ రోడ్ చిరునామాతో ఓటరు జాబితాలో ప్రశాంత్ కుమార్ పేరుంది. 2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కిశోర్ టిఎంసికి రాజకీయ సలహాదారుగా పనిచేసిన విషయం తెలిసిందే. బీహార్‌లో కర్గాహార్ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ప్రశాంత్ కిశోర్‌కు ఓటుంది. పికెకు ఇసి నోటీసులు బీహార్‌తో పాటు పశ్చిమబెంగాల్ ఓటర్ల జాబితాలోనూ ఆయన పేరు కనిపించడంతో ఎన్నికల కమిషన్ ఈ చర్యలకు దిగింది. బీహార్‌లో రోహ్‌టాస్ జిల్లా ససరాంలోని కర్గాహార్ అసెంబ్లీ నియోజవర్గం రిటర్నింగ్ అధికారి ఈ నోటీసులు పంపారు. కర్గాహార్‌లోని పోలింగ్ బూత్ నెంబర్ 621లో ఎపిక్ (ఓటర్ ఐడి) నంబర్ 1013123718 కింద ఓటరుగా ఆయన పేరు నమోదైందని, ఇదే సమయంలో పశ్చిమబెంగాల్‌లోని భాబనిపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సెయింట్ హెలెన్ స్కూలు పోలింగ్ బూత్‌లో కూడా ఆయన పేరు నమోదై ఉందని ఆ నోటీసులో రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.

## రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు!



**చెన్నై, అక్టోబరు 28:** ప్రముఖ తమిళ నటుల ఇళ్లకు బాంబు బెదిరింపులు వస్తున్నాయి. తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, వర్ధమాన నటుడు ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈమేరకు తైనాంపేట్ పోలీసులకు ఈమెయిళ్లు అందడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ఏకంగా రాష్ట్ర డిజిపి కార్యాలయానికే ఈ మెయిళ్లు రావడం విశేషం. ఈ నటుల ఇద్దరి ఇళ్లు కూడా తైనాంపేట్‌పోలీసు పరిధిలో ఉండటంతో వెంటనే కేసులునమోదుచేసి గాలింపు ప్రారంభించారు. అయితే ఇళ్లకువెళ్లిన తర్వాత తమకు బాంబు స్క్వాడ్ అవసరం ఏమీ లేదని చెప్పారని తేలింది. రెండో హెచ్చరిక సాయంత్రం 6.30 గంటలకు వచ్చింది. రజనీకాంత్ టీమ్ మరోసారి సెక్యూరిటీ తనిఖీలను వ్యతిరేకించింది. అలాగే మరోనటుడు ధనుష్‌ఇంటిని పేల్చేస్తామని కూడా ఇదే తరహా మెయిల్ డిజిపికి వచ్చింది. ఆయన కూడా ఇలాంటి సెక్యూరిటీ తనిఖీలు వద్దని నిరాకరించినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవలికాలంలోప్రముఖ వ్యక్తులు అనేకమందికి ఈ తరహా మెయిళ్లు వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సైబర్‌క్రైమ్ పోలీసులు ఈ వచ్చిన ఈమెయిళ్లను పరిశీలిస్తున్నారు. ఎక్కడినుంచి వచ్చాయన్న వివరాలన ఐపి అడ్రసులను ట్రాకింగ్‌చేస్తున్నట్లు తెలిపారు.


## రాజస్థాన్‌లో ప్రైవేట్ ట్రావెల్ బస్సు దగ్ధం

### ఘటనలో ముగ్గురు మృతి, పలువురికి గాయాలు



**జైపూర్, అక్టోబర్ 28:** కర్నూలులో ఘోర బస్సు ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 19 మంది సజీవదహనమయ్యారు. ఈ ఘటన మరువకముందే దేశంలో మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. రాజస్థాన్‌లో ప్రైవేట్ ట్రావెల్ బస్సు దగ్ధమైంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. జైపూర్, ఢిల్లీ, జాతీయ రహదారిపై మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఉత్తరప్రదేశ్ నుంచి తోడిలోని ఇటుక బట్టీకి కార్మికులను తీసుకెళుతోంది. జైపూర్ గ్రామీణ జిల్లా షాపురా సబ్ డివిజన్‌లోని మనోహర్‌పూర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతం వద్దకు రాగానే ప్రమాదానికి గురైంది. బస్సు రన్నింగ్‌లో ఉండగా హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలాయి. వెంటనే భారీ శబ్దం వచ్చి మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందారు. సుమారు 12 మంది గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో బస్సు మొత్తం దగ్ధమైంది. సమాచారం అందున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.





## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో బస్సుదగ్ధం!

**న్యూఢిల్లీ,అక్టోబరు 28:** ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ మధ్యాహ్నం పెను ప్రమాదం తప్పింది. టెర్మినల్ 3 వద్ద ఎయిరిండియా విమానానికి కొన్ని మీటర్ల దూరంలో ఆగి ఉన్న ఓ బస్సులో అగ్నిప్రమాదం సంభవించింది. బస్సు పూర్తిగా మంటల్లో చిక్కుకుని దగ్ధమైంది. అయితే, ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. టెర్మినల్ 3 వద్ద బే 32 సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ బస్సు పలు విమానయాన సంస్థలకు గ్రౌండ్ సర్వీసులు అందించే సాట్స్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే థర్డ్‌పార్టీ సంస్థకు చెందినది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో ప్రయాణికులు ఎవరూ లేరు. సమాచారం అందుకున్న వెంటనే విమానాశ్రయ అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి, నిమిషాల వ్యవధిలోనే మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయ యాజమాన్యం స్పందించింది. ఇదొక సాధారణ ఘటనేనని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఎక్స్ వేదికగా తెలిపింది. "ప్రయాణికులు, సిబ్బంది భద్రతకే మా ప్రథమ ప్రాధాన్యత. విమాన సర్వీసులన్నీ యథాతథంగా కొనసాగుతున్నాయి" అని స్పష్టం చేసింది. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు గానీ, లగేజీ గానీ లేదని పోలీసులు తెలిపారు. అయితే, బస్సులో డ్రైవర్ మాత్రమే ఉన్నాడని, అతనికి ఎలాంటి గాయాలు కాలేదని పేర్కొన్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై సాట్స్ సంస్థ దర్యాప్తు ప్రారంభించిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రమాద కారణాలను తెలుసుకునేందుకు బస్సును క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

## ట్రంప్‌ను 'శాంతి'కి నామినేట్ చేస్తా

**- జపాన్ ప్రధాన మంత్రి సనాయి తకైచి - టోక్యోలో ట్రంప్‌తో చర్చలు**



**టోక్యో, అక్టోబరు 28:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరును ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ చేస్తానని జపాన్ ప్రధానమంత్రి సనాయి తకైచి పేర్కొన్నారు. ఇదే విషయాన్ని వైట్‌హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. మంగళవారం ఉదయం టోక్యోలోని అకసకా ప్యాలెస్‌లో ప్రధానమంత్రి తకైచితో ట్రంప్ భేటీ అయ్యారు. ఇరు దేశాల ఆర్థిక, భద్రతా, ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ఈ భేటీ సందర్భంగా, నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ నామినేషన్‌కు తాము మద్దతిస్తామని తకైచీ స్పష్టం చేసినట్లు వైట్‌హౌస్ పేర్కొంది. అయితే, దీనిపై జపాన్ ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ సమావేశంలో అంతర్జాతీయ శాంతి స్థాపన కోసం ట్రంప్ చేస్తున్న కృషిని తకైచీ కొనియాడారు. ముఖ్యంగా థాయ్‌లాండ్- కంబోడియా మధ్య శాంతి ఒప్పందం, గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారని ఆమె ప్రశంసించారు. "అధ్యక్షా, మీరు థాయ్‌లాండ్, కంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని సాధించడంలో విజయం సాధించారు.

అలాగే, మధ్యప్రాచ్యంలో మీరు ఇటీవల కుదిర్చిన ఒప్పందం అపూర్వమైనది, చారిత్రాత్మకమైనది" అని తకైచీ అన్నారు. ఆసియాలో అమెరికాకు జపాన్ అత్యంత విశ్వసనీయ మిత్రదేశంగా ఉంది. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ మూలకాలపై ఒప్పందాలు జరిగాయి. ఆసియా పర్యటనలో భాగంగా ట్రంప్ తొలుత మలేషియాలో పర్యటించి ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు.

## రీల్స్ చేయబోయి నదిలోపడిన బిజెపి ఎమ్మెల్యే




**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దేశరాజధాని ఢిల్లీలో అధికార బీజేపీకి చెందిన ఓ ఎమ్మెల్యేకి ప్రమాదకర అనుభవం ఎదురైంది. యమునా నది శుభ్రతపై రీల్స్ చేస్తూ కాలుజారి నదిలో పడిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఛట్ పూజ వేడుకల నేపథ్యంలో యమునా నది శుభ్రతపై అధికార బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. తాము అధికారం చేపట్టిన తర్వాత యమునా శుభ్రమైందంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. అయితే, బీజేపీ ప్రచారాన్ని ఆప్ తిప్పికొడుతోంది. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ క్రమంలో యమునా నది శుభ్రతపై అవగాహన కల్పించేందుకు పత్పర్‌గంజ్ బీజేపీ ఎమ్మెల్యే రవీందర్ సింగ్ నేగి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగానే నది ఒడ్డున రీల్ చిత్రీకరిస్తుండగా.. అదుపుతప్పి నదిలోకి పడిపోయారు. 19 సెకన్ల నిడివి ఉన్న ఆ వీడియోలో, ఎమ్మెల్యే నేగి రెండు బాటిళ్లను చేతిలో పట్టుకుని యమునా నది ఒడ్డున మోకాళ్లపై కూర్చుని ఉంటారు. అక్కడి నుంచి లేవడానికి ప్రయత్నించగా అదుపుతప్పి ఒక్కసారిగా నీటిలో పడిపోయారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. దీనిపై ఆప్ నేత సంజీవ్ ఝా తీవ్రంగా స్పందిస్తూవ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీజేపీ నాయకులకు తప్పుడు వాగ్దానాలు చేయడం ఓ వృత్తిగా మారిందంటూ వ్యాఖ్యానించారు. బహుశా అబద్ధాలు, ప్రచార రాజకీయాలతో విసిగిపోయిన యమునా స్వయంగా వారిని పిలిపించుకున్నట్టుంది అన్నారు.

## అమెరికా, రష్యా మధ్య ప్లుటోనియం ఒప్పందం రద్దుచేసిన పుతిన్

**మాస్కో, అక్టోబర్ 28:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉ న్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ రద్దు చేసుకున్నారు. దీనికి సంబంధించిన చట్టంపై తాజాగా పుతిన్ సంతకం చేశారు. ఈ పరిణామం మళ్లీ అణు ఉద్రిక్తతలకు దారి తీస్తుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఒబామా హయాం లోనే2000 సంవత్సరంలో అమెరికా, రష్యాల మధ్య ప్లుటోనియం నిర్వహణపై ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2010లో ఈ ఒప్పందాన్ని సవరించారు. దీని ప్రకారం రష్యా తమ వద్ద నిల్వ ఉన్న 34 మెట్రిక్ టన్నుల ప్లుటోనియంను అణ్వాయుధాల తయారీకి వాడకూడదు. ఈ నిల్వలను పౌర అణు విద్యుత్ తయారీ కోసం వినియోగించుకోవాలని ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. దీంతో దాదాపు 17 వేల అణ్వాయుధాల తయారీని అడ్డుకున్నట్లు అప్పట్లో అమెరికా అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒబామా హయాంలో 2016 సంవత్సరం అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయి. దీంతో ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ నిలిపివేశారు. తాజాగా ఈ అగ్రిమెంట్‌ను పూర్తిగా రద్దు చేసుకుంటూ చట్టంపై సంతకం చేశారు.

## సంక్షిప్తంగా..

### తుర్కియేలో తీవ్రస్థాయి భూకంపం



**అంకారా, అక్టోబరు 28:** తుర్కియేలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. నేటి వేకువజామున దేశంలోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.1గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ భూప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. గాఢ నిద్రలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా భూమి కంపించడంతో ఉలిక్కిపడి లేచారు. ఏం జరుగుతోందో తెలియని ఆందోళనతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప కేంద్రం, ప్రభావితమైన ప్రాంతాల పూర్తి వివరాలను అధికారులు ఇంకా వెల్లడించలేదు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం అందనప్పటికీ, కొన్ని భవనాలకు స్వల్ప నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. భూకంపం సంభవించిన వెంటనే అప్రమత్తమైన అధికార యంత్రాంగం సహాయక చర్యలను ప్రారంభించింది.

### ఆర్‌ఎస్‌ఎస్‌పై కర్ణాటక సర్కార్‌కు హైకోర్టు షాక్

**బెంగళూరు, అక్టోబరు 28:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాల వ్యవహారంలో కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో ఆరెస్సెస్ తదితర సంస్థల కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు మంగళవారం మధ్యంతర స్టే విధించింది. తదుపరి విచారణను హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ నవంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. ఆరెస్సెస్ ఏర్పడి వందేళ్లయిన నేపథ్యంలో భారీస్థాయిలో కవాతులు నిర్వహించేందుకు రాష్ట్ర బీజేపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ తరుణంలో సిద్ధరామయ్య ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేటు సంస్థలు, సంఘాలు తమ కార్యకలాపాల కోసం ప్రభుత్వ మైదానాలు, రహదారులు, బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల ఆవరణలను వినియోగించుకోవాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి చేసింది.

### దుబాయ్‌లో ఎన్‌ఆర్‌ఐల కోసం పాస్‌పోర్టు సేవా ప్రోగ్రామ్

**దుబాయ్, అక్టోబరు 28:** ఎన్‌ఆర్‌ఐల కోసం దుబాయ్‌లోని భారత కాన్సులేట్ జనరల్.. పాస్‌పోర్టు సేవా ప్రోగ్రామ్ 2.0ను ఆవిష్కరించింది. ఆధునికీకరించిన ఈ ప్రోగ్రామ్ మంగళవారం నుంచి అమలులోకి వచ్చింది. పాస్‌పోర్టు సేవలను రిజిస్టర్ చేసుకోవడానికి, దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తుదారులు కొత్తగా లాంచ్ అయిన్ ఆన్‌లైన్ పోర్టల్‌ను వినియోగించాల్సి ఉంటుంది. అప్లికేషన్ ప్రాసెస్, సర్వీస్ సెంటర్లలో ఎదురుచూపులు తగ్గించేందుకు ఈ సేవను అందుబాటులోకి తీసుకువచ్చారు. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ 2.0 కింద ఇ-పాస్‌పోర్టులను తీసుకువచ్చారు. ఈ సాంకేతికతతో ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌లు వేగవంతం కానున్నాయి. భారత్ అందించే సేవలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మారనున్నాయి. వీసా అవసరాలకు తగ్గట్టుగా ఫొటో, సంతకం, ఇతర పత్రాలను నేరుగా ఆ పోర్టల్‌లోకి అప్‌లోడ్ చేసుకోవచ్చు. దాంతో బిఎల్‌ఎస్ ఇంటర్నేషనల్ సెంటర్లలో ప్రాసెసింగ్ టైమ్ తగ్గే అవకాశం ఉంటుంది.

### కెనడాలో సిక్కునేత దారుణ హత్య

**టొరంటో, అక్టోబరు 28:** కెనడాలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కానమ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు దర్శన్ సింగ్ సాహ్సి (68) కాల్పుల్లో మరణించారు. బ్రిటిష్ కొలంబియాలోని అబాట్స్‌ఫోర్డ్‌లో ఆయన నివాసం వెలుపల ఈ ఘటన జరిగింది. కారులో కూర్చుంటున్న సమయంలో ఓ దుండగుడు ఆయనపై కాల్పులు జరిపి పారిపోయినట్లు తెలుస్తోంది. అబాట్స్‌ఫోర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్ వివరాల ప్రకారం, సోమవారం ఉదయం 9:22 గంటలకు రిడ్జ్‌వ్యూ డ్రైవ్‌లో కాల్పులు జరిగినట్లు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునేసరికి, కారులో ఉన్న సాహ్సి తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. ప్రథమ చికిత్స సిబ్బంది వెంటనే వైద్య సహాయం అందించినప్పటికీ ఫలితం లేకపోయింది.

### ఢిల్లీ బయట రిజిస్ట్రేషన్ వాహనాలకు ఇకపై నో ఎంట్రీ!

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దేశ రాజధాని ఢిల్లీ లోకి నగరం బయట రిజిస్టర్ అయిన కమర్షియల్ వాహనాల ప్రవేశంపై నిషేధం విధించారు. నవంబర్ 1 నుంచి ఈ నిషేధం అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు. 'ది కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అయితే బీఎస్6 నార్మ్స్ కు లోబడి ఉన్న వాహనాలను మాత్రం ఈ నిషేధం నుంచి మినహాయించారు. బీఎస్6 నార్మ్స్‌కు లోబడి వాహనాలు కాలుష్య కారకాలను తక్కువగా విడుదల చేస్తాయని, కాలుష్య నియంత్రణలో ఇవి తోడ్పడుతాయని అధికారులు చెప్పారు. ప్రమాణాలకు లోబడి బీఎస్6 వాహనాలకు 2026 అక్టోబర్ 31 వరకు మాత్రమే ఢిల్లీలోకి అనుమతి ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్6 కమర్షియల్ వాహనాలతోపాటు సీఎన్‌జీ, ఎల్ఎన్‌జీ, ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా తాజా నిషేధథం నుంచి మినహాయింపు ఇచ్చారు.



## తుపాను నష్టాన్ని తగ్గించాలి

నూజివీడు, అక్టోబరు 28 ప్రభాతవార్త: తుపాను సహాయక కార్యక్రమాలలో ప్రభుత్వ ప్రతిష్ట ఇనుమడింపచేసేలా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పార్ధసారధి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం సాయంత్రం తుపాన్ పరిస్థితి, సహాయక చర్యలపై అధికారులతో మంత్రి పార్ధసారధి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ... జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపు ప్రమాదం ఉన్న ప్రతీ ప్రాంతంలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని, వారికి నాణ్యమైన భోజనం, వసతి అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. తుపాన్ కారణంగా జరిగిన పంట నష్టం అంచనాలను రూపొందించాలన్నారు. కూలిన చెట్లను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, తెగిన విద్యుత్ వైర్ల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కూలిన విద్యుత్ స్తంభాల స్థానే కొత్త స్తంభాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సబ్ కలెక్టర్ బొల్లపల్లి వినూత్న, డిఎస్పీ కె.వి.వి. ఎన్.వి. ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులను కాపాడుకుందాం

### రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

సచివాలయం, అక్టోబరు 28 ప్రభాతవార్త: మొంథా తుపాన్ నుంచి బిసి హాస్టళ్ళ, ఎంజెపి స్కూళ్ళో చదువుకునే విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుందామని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంజెపి స్కూల్ కార్యదర్శి మాధవీలతతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. బిసి హాస్టళ్ల విద్యార్థుల రక్షణకు తీసుకున్న చర్యల గురించి జిల్లాల వారీగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే అందివ్వాలన్నారు. విద్యుత్ కోతలుండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చిలైట్లు, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను పెద్దమొత్తంలో ముందు జాగ్రత్తగా సమకూర్చుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై నివేదిక ఇవ్వాలని బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణను, ఎంజెపిస్కూల్ కార్యదర్శి మాధవీలతను మంత్రి సవిత ఆదేశించారు. హాస్టళ్ళ విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని స్పష్టం చేశారు.



సున్నపు కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## మొంథా తుపానుతో స్తంభించిన జనజీవనం

శ్రీకాళహస్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త: తుపాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించింది. మంగళవారం ఉదయం నుంచి ఒకటే ధారగా వర్షం కురుస్తుంది. దాంతో పట్టణంలో ఎప్పుడూ రద్దీ ఉండే వ్యాపార కూడళ్లు మూతపడ్డాయి. కాలువలు పొంగి రాకపోకలకు అంతరాయం కల్గింది. తుపాను ప్రభావం తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లో అధికంగా కనబడింది. సదాశివ కోన ప్రాజెక్టు నిండింది. అలాగే స్వర్ణముఖి నుంచి సుమారు 7వేల క్యూసెక్కుల నీరు సాగుతుండగా కాళంగి రిజర్వాయర్‌కు సంబంధించి గేట్లు, మల్లిమడుగు డ్యాంకు సంబంధించి గేట్లు తెరవటంతో పలు రాకపోకలకు అంతరాయంగా మారింది. ఏర్పేడు మండలంలోని పలు గిరిజన కాలనీల్లోని ఇళ్ళు నేలకొరిగాయి. పలు రోడ్లు ధ్వంసమయ్యాయి. రాకపోకలకు వీలు కాని విధంగా మారాయి. అక్టోబర్ నెల చివరి వారంలో ఈ ప్రాంతాల్లో 580 మి.మీల వర్షం నమోదైంది. దాంతో చెరువులు నిండాయి. అయితే తుపానుతో తల్లడిల్లుతున్న ప్రజలను పలకరిస్తూ దెబ్బతిన్న చెరువులు రోడ్లను వర్షంలోనే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పర్యటించి పరిశీలించారు. అధికారులకు సూచనలు ఇచ్చారు. ఏర్పేడు మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించారు. ముళ్ళపూడి, దొమ్మరపాళెం ప్రాంతాల్లో నిరుపేదలను శాసనసభ్యుడు పలకరించారు. సాయంత్రం వర్షంలోనే సున్నపు కాలువ స్థితిని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పరిశీలించారు. పలు చెరువులను పరిశీలించారు. ఎమ్మెల్యేతో పాటు రంగినేని చెంచయ్యనాయుడు, అంక్షితల కృష్ణయాదవ్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి అధికారులున్నారు.

# పరిపాలనా సౌలభ్యం కోసమే జిల్లాల పునర్ వ్యవస్థీకరణ



- ప్రజల ఆకాంక్షల మేరకు విభజన
- మంత్రివర్గ ఉపసంఘంతో సీఎం
- గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతోనే సమస్య: చంద్రబాబు

అమరావతి, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో చేపట్టిన జిల్లాల పునర్ వ్యవస్థీకరణతో ప్రజల ఆకాంక్షలు నెరవేరి, పరిపాలనా సౌలభ్యం కలగాలని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటుతో తలెత్తిన సమస్యలు పరిష్కారం కావాలని, అదే సమయంలో కొత్త ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై ఈ ఏడాది జులై 22న ఏడుగురు సభ్యులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిపై సచివాలంయలో నిర్వహించిన సమీక్షకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు... ఉప సంఘంలోని మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రాథమిక నివేదిక సిద్ధం చేశామని మంత్రులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జరిగిన కొత్త జిల్లాల ఏర్పాటును సరిదిద్దేలా జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపైనా, కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపైనా సీఎం చర్చించారు.

**గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతోనే సమస్య**

కొత్త జిల్లాల ఏర్పాటుపై గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం ప్రాంతీయ విభేదాలకు కారణమైందని, ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మరోవైపు భవిష్యత్‌లో చేపట్టే నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని జిల్లాల పునర్ వ్యవస్థీకరణ జరగాలని నిర్దేశించారు. రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణను ప్రత్యేకంగా చేపట్టాలన్నారు. పోలవరం పూర్తయిన తర్వాత ముంపు మండలాల ప్రజలు ఏ రెవెన్యూ వార్డు, ఏ నియోజకవర్గంలో ఉంటారనేదానిపైనా అధ్యయనం చేసి... దానికి అనుగుణంగా పునర్ వ్యవస్థీకరణ జరపాలన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు ఆ ప్రాంత చిరకాల వాంఛ అని సీఎం ప్రస్తావించారు. తమ పరిశీలనకు వచ్చిన అంశాలను, ఆయా వర్గాల అభిప్రాయాలను మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంగళవారం జరిగిన తొలి సమావేశంలో పలు అంశాలు చర్చించిన సీఎం... ప్రతిపాదనలపై తదుపరి చర్చలకు వారంలో మరోసారి సమావేశం అవుదామని తెలిపారు.

## అంతర్గత జలమార్గాల అభివృద్ధికి చర్యలు

- పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి




అమరావతి, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాతో ఎపి ఇన్ వాటర్ వేస్ అథారిటీ కుదుర్చుకున్న ఒప్పందం వల్ల రాష్ట్రంలో అంతర్గత జల మార్గాల అభివృద్ధికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ముంబయిలో జరుగుతున్న ఇండియా మారిటైమ్ వీక్-2025లో భాగంగా మంగళవారం ఈ ఒప్పందం జరిగినట్లు మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో అంతర్గత జలమార్గాల అభివృద్ధితో సరుకు రవాణా వ్యయం భారీగా తగ్గనుందని తెలిపారు. ఈ ఒప్పందం వల్ల ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ.150 కోట్లకుపైగా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు సముఖత వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం వెస్సెల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ (విటిఎంఎస్), నావిగేషనల్ ఎయిడ్‌లను అందించాల్సి ఉండగా, రివర్ క్రూయిజ్ టూరిజం విటిఎంఎస్‌కు ఆన్‌షోర్ సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం భూమిని కేటాయించాల్సి ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్రంలో అంతర్గత జలమార్గాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా దాదాపు రూ.150 కోట్లకు పైగా ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు ఈ ఎంవోయూ ద్వారా అంగీకారం...

ఈ ఎంవోయూ ద్వారా కేంద్ర ప్రభుత్వం వెస్సెల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (విటిఎంఎస్), నావిగేషనల్ ఎయిడ్‌లను అందించాల్సి ఉండగా.. రివర్ క్రూయిజ్ టూరిజం, విటిఎంఎస్ ఆన్ షోర్ సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన భూమిని అందించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో జాతీయ జలమార్గాలలో డ్రెడ్జింగ్‌కు కేంద్రం సొంత నిధుల ద్వారా లేదా ఆసక్తిగల ఆపరేటర్‌తో పిపిపి ఏర్పాటు చేయడంతో అవసరమైన ఫెయిర్‌వేను అందించాల్సి ఉండగా.. డ్రెడ్జింగ్ మెటీరియల్‌ను డంపింగ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన భూమిని చూపించాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని జాతీయ జలమార్గాలలో రివర్ క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి కేంద్రం తగిన సహకారం అందించాల్సి ఉండగా.. ప్రతిపాదిత రివర్ క్రూయిజ్ టెర్మినల్స్, స్టేషన్లకు చివరి మైలు కనెక్టివిటీని రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సి ఉందన్నారు. నిబంధనల మేరకు అంతర్గత జల మార్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఓడలు ట్రాఫిక్‌ను నియంత్రించాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, ఎపి ఎయిర్ పోర్టు అథారిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి ప్రవీణాదిత్య, మారిటైమ్ బోర్డు సిఇఒ అభిషేక్ కుమార్, ఎపి ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జడ్. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### నవంబరు 10 నుంచి


## జనగణన

### - రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా నవంబరు 10 నుండి 30వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని ఎంపిక చేయబడిన ప్రాంతాల్లో హౌస్ లిస్టింగ్ మరియు హౌసింగ్ సెన్సస్ ప్రక్రియను చేపట్టనున్నట్టు కేంద్ర రిజిస్ట్రార్ జనరల్ మరియు సెన్సస్ కమీషనర్ నోటిఫికేషన్ జారీ చేయగా అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జిఓఎంస్ సంఖ్య 114 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. సెన్సస్ 2027 భారత జనాభా గణన కోసం ప్రీటెస్ట్ (మొదటి దశ ఇళ్ల జాబితా మరియు గృహ గణన) నిర్వహణకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. జనాభా లెక్కల చట్టం, 1948 (1948లో 37) లోని సెక్షన్ 17తి ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, 1990 జనాభా లెక్కల నియమాల్లోని నిబంధన 6దీ తో చదవబడిన కేంద్ర ప్రభుత్వం, 2027 భారత జనాభా లెక్కల మొదటి దశ ముందస్తు పరీక్ష నిర్వహణ కోసం ఆ చట్టంలోని నిబంధనలను దీని ద్వారా పొడిగించింది. ఎంపిక చేయబడిన నమూనా ప్రాంతాలలో గృహ జాబితా మరియు గృహ గణన అయిన భారత జనాభా లెక్కల మొదటి దశ ముందస్తు పరీక్ష నవంబర్ 10 నుండి30 వరకు అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో నిర్వహించబడుతుంది. ఈ నోటిఫికేషన్‌కు అనుగుణంగా నవంబర్ 1 నుండి 7 వరకు స్వీయ గణన కోసం కూడా ఒక ఎంపిక ఉంటుంది.

## ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ల కల్పనపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి


- కర్ణాటకలో అమలు తీరును అధ్యయనం చేసి నివేదిక అందజేయాలని హైకోర్టు ఆదేశం




విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ఉద్యోగాల్లో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ల కల్పనపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రానికి ఆదేశించింది. ట్రాన్స్‌జెండర్లకు కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఒక శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నందున రాష్ట్రంలోనూ అదే తరహా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని చెప్పింది. కర్ణాటకలో అమలు తీరును అధ్యయనం చేసి, రిజర్వేషన్ కల్పనపై నివేదిక అందజేయాలంది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ ఎ హరిహరనాథ శర్మతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. 2018 నవంబర్లో జారీ చేసిన ఎస్ఐ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ కల్పన అంశం లేదంటూ ట్రాన్స్ జెండర్ గంగా భవానీ ఆ తర్వాత ఏడాది హైకోర్టును ఆశ్రయించారు. ఎస్ఐ పోస్టుకు ఇచ్చిన దరఖాస్తు కాలమ్‌లో స్త్రీ, పురుష ఐచ్ఛికాలు మాత్రమే ఉన్నాయని, ట్రాన్స్‌జెండర్ కాలమ్ లేదని, దీంతో తాను స్త్రీగా ఐచ్ఛికం ఇవ్వాల్సి వచ్చిందని భవానీ పిటిషన్‌లో వివరించారు. రాత పరీక్షలో 35 శాతం మార్కులు వచ్చినప్పటికీ అధికారులు తదుపరి ప్రక్రియకు తనను అనర్హురాలిగా ప్రకటించారన్నారు. దీనిపై పిటిషన్‌ను సింగిల్ జడ్జి కొట్టేయడంతో అప్పీల్ దాఖలు చేయాల్సి వచ్చిందని వివరించారు. గంగా భవానీకి ఉద్యోగం కల్పించే విషయంలో నిర్ణయం తీసుకోవాలని హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజీతిని గతేడాది బెంచ్ ఆదేశించింది. ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్ వాదిస్తూ, పిటిషనర్‌కు 28 శాతమే మాత్రమే మార్కులు వచ్చాయన్నారు. అర్హతకు 35 శాతం మార్కులు రావాలన్నారు. కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్ జెండర్లకు ఒక శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని చెప్పారు.

## ఢిల్లీలో కృత్రిమ వర్షం

### క్లౌడ్ సీడింగ్ ప్రక్రియ పూర్తి చేసిన ప్రభుత్వం



న్యూఢిల్లీ, అక్టోబరు 28: దేశ రాజధాని ఢిల్లీని తీవ్ర వాయుకాలుష్యం వేధిస్తోంది. దీపావళి అనంతరం పరిస్థితులు మరింత దిగజారాయి. మంగళవారం ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 306గా నమోదు అయినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. ఇది తీవ్రమైన కాలుష్య కేటగిరిలోకి వస్తుంది. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు స్థానికంగా కృత్రిమ వర్షం కురిపించేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను పూర్తి చేసింది. ఐఐటి కాన్పూర్ నుంచి బయల్దేరిన ఎయిర్ క్రాఫ్ట్ సిల్వర్ అయోడైడ్, పొటాసియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను వివిధ ప్రాంతాల్లోని మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను పూర్తి చేసింది. దీంతో మరికొన్ని గంటల్లో వర్షం పడే అవకాశం ఉంది. నగరంలో అయిదు క్లౌడ్ సీడింగ్ ట్రయల్స్ నిర్వహించడానికి ఢిల్లీ ప్రభుత్వం సెప్టెంబర్ 25న ఐఐటి కాన్పూర్‌తో ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం అక్టోబర్ 1 నవంబర్ 30 మధ్య ఎప్పుడైనా ట్రయల్స్ నిర్వహించడానికి పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్ అనుమతిచ్చింది. ఈ ప్రక్రియను నిర్వహించడానికి కావాల్సిన రూ.3.21 కోట్ల బడ్జెట్‌ను ఢిల్లీ మంత్రివర్గం మేలో ఆమోదించింది. అయితే ప్రతికూల వాతావరణం, రుతుపవన పరిస్థితుల కారణంగా ఈ ప్రక్రియ పలుమార్లు వాయిదా పడింది. తొలుత శాస్త్రవేత్తలు కృత్రిమ వర్షానికి అనువైన మేఘాలను గుర్తిస్తారు. వాటిలో సరిపడా తేమ ఉంటుంది. కానీ, వర్షించేందుకు అనువైన పరిస్థితులు ఉండవు. అలాంటి సందర్భంలో సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. ఇవి మేఘాల్లోని తేమను కరిగించి, వర్షపు బిందువుల రూపంలో కింద పడేందుకు సహకరిస్తాయి. కొన్నిసార్లు పొడి మంచును కూడా వినియోగిస్తారు. దీనివల్ల మేఘాలు చల్లబడి వర్షం కురిసేందుకు వీలుంటుంది.

## ప్రయాణికుల భద్రతపై దృష్టి కేంద్రీకరించాలి

### మొంథా తుపాన్ సంసిద్ధతపై దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ సమీక్ష




హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 28 ప్రభాతవార్త: ప్రయాణికులకు ఉత్తమ భద్రతను కల్పించే ప్రయత్నాలపై దృష్టి పెట్టాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారులకు సూచించారు. మొంథా తుపాను పరిస్థితిని ఎదుర్కోవడానికి సంసిద్ధత దిశగా రైలు కార్యకలాపాల భద్రత, కార్యాచరణ ప్రణాళికపై మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం నుండి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతో పాటు మొత్తం 6 డివిజన్లైన సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రాబోయే మోంతా తుఫాన్ దృష్ట్యా అన్ని విభాగాల ప్రధానాధిపతులతోపాటు పాటు ముఖ్యంగా విజయవాడ, గుంటూరు డివిజన్లతో కూడా వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ తుఫానును ఎదుర్కోవడానికి రైల్వేలు తీసుకుంటున్న వివిధ చర్యలను సమీక్షించారు. వివిధ డిపోలలో రుతుపవనాల సంసిద్ధత కోసం చేసిన నిల్వల స్థితిని ఆయన సమీక్షించారు. వివిధ ప్రదేశాలలో తగినంత నిల్వలను మోహరించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను మార్గాన్ని నిశితంగా పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్) బృందాలతో సన్నిహితంగా వ్యవహరించి, ట్రాక్ మరియు రైలు కార్యకలాపాల భద్రతను నిర్ధారించడానికి ఈ విభాగంలో రైల్వే ప్రభావిత ట్యాంకుల స్థానాన్ని పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రభావితమయ్యే విభాగాలలో ట్రాక్‌లపై పెట్రోలింగ్ ఉండేలా చూడాలని కూడా ఆయన ఆదేశించారు. వాస్తవ సమయ సమాచారాన్ని పొందడానికి అన్ని వంతెనలు, ప్రదేశాలలో స్టేషనరీ వాచ్‌మెన్‌లను కూడా నియమించాలని తెలిపారు.

**ఎంప్లాయీ ఆఫ్ ది మంత్ అవార్డులను అందజేసిన జీఎం**

జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సిబ్బందికి 'ఎంప్లాయీ ఆఫ్ ది మంత్' భద్రతా అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డుగ్రహీతలలో స్టేషన్ మాస్టర్స్, లోకో పైలట్లు, పాయింట్స్ మ్యాన్, కీ మ్యాన్ వంటి వంటి వివిధ కేటగిరి లకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు. వారి విధులను అత్యంత అంకితభావంతో నిర్వర్తించడంలో వారి నిబద్ధతను అభినందించారు.

## రాజకీయ ఉద్దేశంతో ఇసి నిర్ణయాలు

- 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ అమలు నిర్ణయం సరైంది కాదు
- సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్




హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త: జాతీయ ఎన్నికల కమిషన్ (ఇసిఐ) రాజకీయ ఉద్దేశంతో నిర్ణయాలు తీసుకుంటోందని, 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్‌ను అమలు చేయాలని నిర్ణయించడం సరైంది కాదని సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్‌కరత్ విమర్శించారు. ఎస్ఐఆర్‌పై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు మాత్రమే ఇచ్చిందనీ, ఇంకా తుదితీర్పును వెల్లడించలేదని గుర్తు చేశారు. ఇసి స్వతంత్రంగా వ్యవహరించాలనీ, ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 23 నుంచి హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైన సిపిఎం అఖిల భారతస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ప్రకాశ్‌కరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకోవడంతో పాటు రాజకీయంగా, సైద్ధాంతికంగా బలోపేతం కావాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, హిందూత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గుప్పెట్లో పెట్టుకుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ నిర్వహించాలని ఇసి ప్రకటించిందని, రెండు నెలల క్రితం ఎస్ఐఆర్‌ను బీహార్ లో నిర్వహించిందని గుర్తుచేసిన ప్రకాశ్‌కరత్.. లౌకిక, ప్రతిపక్ష పార్టీలన్నీ ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశాయన్నారు. ఇసి తీరుపై అనుమానాలు వస్తున్నాయన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు సిద్ధాంత, రాజకీయ అవగాహనను పెంచడం కోసమే ఈ శిక్షణ తరగతులను నిర్వహించామని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు చెప్పారు. రాబోయే కాలంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు తమ పార్టీ శ్రేణులను సంసిద్ధం చేస్తామన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న విద్యార్థి సంఘాల రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

# నేటి నుంచే పత్తి కొనుగోళ్లు

**● కనీస మద్దతు ధర రూ.8,110 ● 30 సిసిఐ కొనుగోలు ఏర్పాటు ● మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి**



విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను బుధవారం నుంచే ప్రారంభించాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో, రైతులు నష్టపోకుండా ఉండేందుకు, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే ప్రత్తి సేకరణ చేపట్టాలని సిసిఐ, సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, 2025-26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగైనట్లు, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/ కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

**రైతులు ఆందోళన చెందవద్దు**

మొంథా తుపాన్ తీవ్రత అధికంగా ఉండబోతున్నా, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయ మరియు ఉద్యాన పంటల ప్రాథమిక నష్టం అంచనా నివేదికలు ఇప్పటికే సేకరించామని, ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు నష్టనివారణ చర్యలు చేపట్టామని వివరించారు. రైతుల కోసం ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా 24 గంటల సలహా, సూచనలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. తుపాన్ అనంతరం నష్టం వాటిల్లిన ప్రతి రైతును ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఈ క్లిష్ట సమయంలో రైతులు ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వం మీతో ఉంది, అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



ఆకాశదీపాన్ని ఆవిష్కరిస్తున్న గుర్రప్ప శెట్టి దంపతులు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆకాశ దీపం

శ్రీకాళహస్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రతి రోజూ ఆకాశ దీపాన్ని వెలిగించే సంప్రదాయం ఉంది. ఆలయ ఆవరణలోని కోటమండపం వద్ద ప్రత్యేంగా ఏర్పాటు చేసిన దీపపు స్తంభంపై దీపాన్ని ఆవిష్కరించటం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయ ఆవరణలో శ్రీకాళహస్తిలోని ఆర్యవైశ్య సంఘానికి చెందిన వాకచర్ల గుర్రప్పశెట్టి దంపతులు ఆకాశదీపాన్ని వెలిగించి ఆవిష్కరించారు. ఏర్పాట్లును ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.



## వైభవంగా కార్తీకమాస పూజలు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 28 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం వేదోక్తంగా సహస్ర లింగార్చన జరిగింది. శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయంవద్ద జరిగిన సహస్ర దీపాలంకరణలో ఇఒ, చైర్మన్, పాలకమండలి పాల్గొన్నారు. కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఒ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఒ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఒ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

దుర్గమ్మవారిని మంగళవారం సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఒ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. న్యాయమూర్తి సహస్ర దీపాలంకార సేవలో పాల్గొన్నారు.

## 3న నీలకంఠాపురంలో ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రి ప్రారంభం



మదకశిర టౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త: మదకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలో నూతంగా నిర్మించిన డాక్టర్ శ్రీమతి శాంతా డాక్టర్ జయరాం ఎల్‌వి ప్రసాద్ కంటి అస్పత్రి ప్రారంభించనున్నట్లు మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు, నీలకంఠాపురం దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రఘువీరరెడ్డి మాట్లాడుతూ నీలకంఠాపురంలో 2022లో ఎల్‌వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన వైద్య సంస్థ ఆధ్వర్యంలో కంటి ఆస్పత్రిని ఏర్పాటు చేసిన విషయం తెల్పిందేనన్నారు. స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీరామ రెడ్డి కుటుంబ సభ్యులు కంటి అస్పత్రి ఏర్పాటుకు ఉచితంగా స్థలం విరాళంగా దానం చేసిన విషయం తెల్సిందేనన్నారు. ఈ స్థలంలో భారీ వ్యయంతో నూతంగా నిర్మించిన ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రిని అన్ని హంగులతో నవంబర్ 3న సోమవారం ప్రారంభించనున్నట్లు రఘువీరారెడ్డి వెల్లడించారు. ఆధ్యాత్మిక కేంద్రంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నీలకంఠాపురంలో ఇక నుంచి పేదలకు కంటి వైద్యం అందుబాటులోకి రానున్నదన్నారు. ముఖ్యంగా కరువు కటాకలకు నిలయమైన, మారుమూల ప్రాంతం మదకశిర నియోజకవర్గం ప్రజలు కంటి సమస్యలకు హైదరాబాద్ వెళ్లాల్సిన పనిలేదన్నారు. ఎల్ వి ప్రసాద్ కంటి ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రజలు తరలి రావాలని రఘువీరారెడ్డి విజ్ఞప్తి చేసారు.

# ఎస్సీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

### శాసనసభ కమిటీ అధ్యక్షుడు వర్ల కుమార్ రాజా



షెడ్యూల్డ్ కుల సంఘాల నేతలు, కార్యకర్తల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్న రాజా

అనంతపురం, అక్టోబరు 28 ప్రభాతవార్త బ్యూరో: ఎస్సీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ అధ్యక్షుడు వర్ల కుమార్ రాజా స్పష్టం చేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్‌లతో కలిసి ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ అధ్యక్షుడు వర్ల కుమార్ రాజా పాల్గొనగా.. కమిటీ సభ్యులు కావలి గ్రీష్మ ప్రసాద్, ఎమ్మెస్ రాజు, విజయ్ కుమార్ బి.ఎన్ రోషన్ కుమార్ సొంగ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ కమిటీ అధ్యక్షుడు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే అనంతపురం జిల్లాలో పర్యటించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన ప్రజలు మరియు షెడ్యూల్డ్ కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు మరియు కార్యకర్తలు ఇచ్చే వినతి పత్రాలు స్వీకరించావమని, వాటిని మినిట్స్ రూపంలో రికార్డ్ చేసి శాసన సభకు అందజేస్తామన్నారం. సంక్షేమ పథకాల అమలు, పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసుల స్థితి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ స్థితి తదితర అంశాలపై నివేదికలను అందిస్తామన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా సీరియస్‌గా దృష్టి సారించారని, ఎస్సీల అభివృద్ధి కోసం 20,000 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించిందని, వారి కోసం ఎస్సీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి వారి అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు.

అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు పునరావాసం కల్పించడం, ఆర్థికంగా ఆదుకోవడం లాంటి చర్యలను సీరియస్ గా తీసుకోవాలని, తీవ్రత ఎక్కువ ఉన్న కేసులకు సంబంధించి వారి కుటుంబాలకు భూమిని నిబంధనల మేరకు కేటాయించాలని ఆదేశించారు. జిల్లాలో ఎస్సీల అభివృద్ధి కోసం బాగా పనిచేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను అభినందించారు. అనంతరం పాత్రికేయలతో మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు, సమావేశంనకు సంబంధించిన నివేదికను శాసనసభకు అందజేస్తామన్నారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల వారి రక్షణ కోసం ఏర్పాటు చేసిన అట్రాసిటీ చట్టం లక్ష్యం నెరవేరేలా పోలీసులు పనిచేయాలని, ఎలాంటి ఒత్తిడికి తలొగ్గరాదని, తప్పుడు కేసులు నమోదు కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అట్రాసిటీ కేసు తీవ్రతను బట్టి బాధితులకు ఆర్థిక సహాయం, స్థలం ఇవ్వాలన్నారు. మూడు నెలల తర్వాత శాసనసభ కమిటీ ఇక్కడికి మళ్లీ రావడం జరుగుతుందని, ఆలోపు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఒ ఏ.మలోల, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు వసంతబాబు, కేశవనాయుడు, శ్రీనివాస్, డిఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రవికృష్ణ, శ్రీనివాస్, సిపిఓ అశోక్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, జిల్లా వ్యవసాయ అధికారు ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, డిఈఓ ప్రసాద్ బాబు, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, హార్టికల్చర్ డీడీ ఉమాదేవి, జడ్పీ సీఈవో శివశంకర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామునాయక్, ఏఎస్డబ్ల్యువోలు రామ్మోహన్, శ్రీనివాసులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో ఇన్నర్ రింగ్ రోడ్డు

**● సిఎం ఆదేశాలు... రూ.30 కోట్లు మంజూరు... ● ప్రభుత్వ ఉత్తర్వులు**


కుప్పం, అక్టోబరు 28 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణం సరిహద్దుల మీదుగా అంతర్గత రహదారి (ఇన్నర్ రింగ్‌రోడ్)కు రూ.30 కోట్ల నిధులు మంజూరుచేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మొవ్వ తిరుమల కృష్ణబాబు పాలనాపరమైన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో 2/4కి.మీ. నుంచి 4/8కి.మీ. వరకు అంతర్గత రహదారిని అభివృద్ధి చేయనున్నారు. గతంలోనే కుప్పం పట్టణం చుట్టూ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక విజలాపురం సర్కిల్ నుంచి గుత్తార్లపల్లి సమీపం దాకా, అక్కడ నుంచి డికెపల్లి చెరువు కట్ట నుంచి డికెపల్లి పార్కు మీదుగా పలార్లపల్లి మార్గంలో చీలేపల్లి వరకు, అన ంతరం అక్కడ నుంచి స్థానిక ఇండస్ట్రియల్ ఏరియా (ఏకార్లపల్లి) దాకా ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. అప్పట్లో చాలావరకు మట్టిరోడ్డు పనులు సైతం పూర్తయ్యాయి. అయితే తదనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఈ రింగ్‌రోడ్డు నిర్మాణం ముందుకు సాగలేదు. మరలా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి సిఎం చొరవతో రింగ్‌రోడ్డు పనుల పూర్తికి నిధులు మంజూరు అయ్యాయి.



## సిఎంతో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ భేటి

విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మంగళవారం ఎపి మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఆమె పలు అంశాలపై వారితో చర్చించారు. మహిళా సాధికారత దిశగా కమిషన్ భవిష్యత్ ప్రణాళికను ముఖ్యమంత్రికి వివరించారు. అదే విధంగా మొంథాన్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్త చర్యల్లో భాగంగా గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించి.. వారికి వైద్యసాయం అందించడంలో ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధను మహిళా కమిషన్ తరపున ఆమె సిఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. చైర్‌పర్సన్‌గా పదవిలోకి వచ్చిన అనతికాలంలోనే మహిళా కమిషన్‌కు మంచిపేరు తెచ్చిన శైలజను సీఎం చంద్రబాబు అభినందించారు.

## ముఖ్యమంత్రితో బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి సమావేశం



విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ జాతీయ కమిటీ సభ్యులు ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి అమరావతిలోని సచివాలయంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గూగుల్ సంస్థ నుంచి విశాఖపట్నంలోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమరావతిలో నిర్మాణాలు వేగవంతం కావడంపై సిఎంని అభినందించా నని ఈ సందర్భంగా అందించిం దన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతాల సురేష్, భాజపా మీడియా ప్రతినిధి చిన్నపరెడ్డి రవీంద్రరెడ్డి తదితరులు ఉన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ పెట్టుబడుల ద్వారా రాష్ట్ర యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నిజమైన డబుల్ ఇంజన్ పాలన

## బుక్ ఎగ్జిబిషన్ రావాలని సిఎంకు ఆహ్వానం



విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: దక్షిణ భారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విజయవాడ బుక్ ఎగ్జిబిషన్‌కు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆహ్వానించింది. 2026 జనవరి 2 తేదీన విజయవాడలో నిర్వహించనున్న ఈ 36వ బుక్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి హాజరు కావాల్సిందిగా సొసైటీ అధ్యక్షుడు టి.మనోహర్ నాయుడు, ఎపి ప్రింటర్లు, పబ్లిషర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ మోహన్, ఆంధ్రా ఆర్ట్స్ గోళ్ళ నారాయణరావు సిఎంను ఆహ్వానించారు. వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 7 తేదీ వరకు బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్టు బుక్ ఫెస్టివల్ సొసైటీ పేర్కొంది. దక్షిణ భారత దేశంలోని పుస్తక పబ్లిషర్లు, ప్రింటర్లు, పాఠకులు పెద్దఎత్తున హాజరు కానున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు. అందరిలో పుస్తక పఠనంపై ఆసక్తి పెరిగేలా బుక్ ఎగ్జిబిషన్ నిర్వహించటంపై బుక్ ఫెస్టివల్ సొసైటీని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.



## బస్సులు ఢీ: 23 మందికి గాయాలు

పుంగనూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం గూడూరుపల్లి గ్రామం సమీపంలో మంగళవారం ఉదయం భయానక రోడ్డు ప్రమాదం సంభవించింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ఆర్టీసీ బస్సులు, ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో మృత్యువు తలపించిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సుల్లో ప్రయాణిస్తున్న 22 మంది ప్రయాణికులు, ట్రాక్టర్ డ్రైవర్ సహా మొత్తం 23 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఆరుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఘటనపై పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అలాగే ఎంవిఐ సుప్రియ సంఘటన స్థలాన్ని సందర్శించి, బస్సుల రికార్డులు పరిశీలించి, ప్రమాదానికి కారణాలపై విచారణ చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## యస్.బి.ఐ ఫౌండేషన్ సహకారంతో గరీమా ప్రాజెక్ట్ ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: గోశాలలో వాసవ్య మహిళా మండలి నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి యస్.బి.ఐ ఫౌండేషన్ సహకారంతో గరీమా ప్రాజెక్ట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌బిఐ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ ప్రకాష్ మాట్లాడుతూ... గరీమా ఆన్ ప్రాజెక్ట్ ద్వారా భందం (వృద్ధాశ్రమంలో) హోమ్‌లో ఉన్న బామ్మలు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు ఇది ఉపయోగ పడుతుందన్నారు. మహిళల సాధికారత కొరకు పనిచేయడమే కాకుండా వారు సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుదలకు వాసవ్య చేస్తున్న సేవలు తనను ప్రభావితం చేసాయన్నారు. వాసవ్య మహిళా మండలి అధక్ష్యరాలు డాక్టర్ బి.కీర్తి మాట్లాడుతూ గత 56 సంవత్సరాల నుండి మహిళలు గౌరవంగా, భద్రత తో జీవించాలని అనేక కార్యక్రమాలను రూపకల్పన చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజారామ్ చవాస్, ఉమెన్ వెల్ఫేర్ అండ్ లైవ్లిహుడ్, ఎస్.బి.ఐ ఫౌండేషన్, కుమారి అశిలేష, ప్రాజెక్టు మేనేజర్, ఎస్‌బిఐ ఫౌండేషన్, అర్చన మిటల్ వాసవ్య అడ్వైజర్, వాసవ్య మహిళా మండలి నుండి డాక్టర్ పి.దీక్ష, ఉపాధ్యక్షులు, జి. రష్మి, కార్యదర్శి, వాసవ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబర్ నుండి పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 4.0

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 28 ప్రభాతవార్త: కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 4.0ని నవంబర్ 1 నుండి 30వరకు నిర్వహిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రైల్వే పెన్షనర్లు తమ పెన్షన్ కొనసాగింపు నిమిత్తం నవంబంలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవలసి ఉంటుంది. పెన్షనర్లకు సాధికారత కల్పించడానికి, లైఫ్ సర్టిఫికెట్‌లను సమర్పించే ప్రక్రియను మరింత సజావుగా, సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవడానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పెన్షనర్లందరికి ముఖ్యంగా సీనియర్ పెన్షనర్లకు డిజిటల్‌గా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే సౌలభ్యాన్ని అందించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుంది.



## పారాది కాజ్‌వే కష్టాలు తీరేదెప్పుడు?

### అధికారులు నిర్లక్ష్యం... నిర్మాణంలో లోపాలు

బొబ్బిలి, అక్టోబరు 28 ప్రభాతవార్త: బొబ్బిలి మండలం పారాది వద్ద బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నది. దాని ప్రక్కనే అప్రోచ్ కాజ్వే నిర్మాణం లోప భూయిష్టంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నిసార్లు ఈ కాజ్‌వే మరమ్మత్తులు చేపట్టినా ఫలితం లేకుండా పోతున్నదని ఆయా గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాజ్ వే నిర్మాణం చేపట్టిన ఎన్నిసార్లు కొట్టుకుపోయినా, పూర్తిస్థాయి పనులు చేపటడం లేదు. దీనిపై ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్ వెంకటరమణతో సంప్రదించగా అసహనంగా మాట్లాడారు. బొబ్బిలి ఆర్ అండ్ బి ఏఈ రాజుతో మాట్లాడితే, దీనిపై పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. సుమారు రూ.2 కోట్లు ఖర్చుపెట్టిన ఈ కాజ్‌వే నిర్మాణంలో లోపాలున్నాయని, అధికారులు మామూళ్లు తీసుకుని చేతులు దులుపుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## తుపాను ప్రభావిత జిల్లాల్లో వాహనాలు నిలిపివేత

### అధికారుల ముందస్తు చర్యలు

విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: తుపాను ప్రభావం రాష్ట్రంలోని కృష్ణ, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరు సీతారామరాజు జిల్లాలోని చింతూరు, రంపచోడవరం డివిజన్లలో అధికంగా ఉంటుందని ఆర్‌టిజిఎస్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ ఏడు జిల్లాలలో మంగళవారం రాత్రి 8:30 నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు వాహనాలను నిలిపివేశారు. అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లేవారికి మాత్రం మినహాయింపు ఇచ్చింది.

## విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటాం

### - బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్



రేపల్లె, అక్టోబరు 28 ప్రభాతవార్త: రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ హెల్ప్ డెస్క్‌లో నిర్వహిస్తున్న రికార్డును పరిశీలించి ఫిర్యాదు వివరాలను, తీసుకున్న చర్యలను నమోదు చేయాలన్నారు. రేపల్లె సర్కిల్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల వివరాలను తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతా ల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తీసు కుంటున్న ఏర్పాట్లుతో పాటు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడితే వెంటనే వాటి తొలగింపునకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై తగిన సూచనలిచ్చారు. తుపాన్ విపత్కర పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోవాల న్నారు. సచివాలయాల పరిధిలో పోలీస్ సిబ్బందిని నియమించి ముందస్తు చర్యల్లో భాగంగా కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిధిలో 2884 బోట్లు ఉన్నాయన్నారు. వర్షాలకు ఉధృతంగా ప్రవ హించే కాలువలు, వాగుల వద్ద పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో గస్తీ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ బి.ఉమామహేశ్వర్ వెల్లడించారు.

## సహాయక చర్యలు చేపట్టండి

### పార్టీ శ్రేణులకు పిసిసి చీఫ్ షర్మిల పిలుపు



విజయవాడ, అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు భాగస్వామ్యం కావాలని పిలపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా మన వంతు సహాయక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు, సురకత ప్రాంతాలకు తరలించే విషయంలో నాయకులు ముందు నిలవాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# దక్షిణాఫ్రికా సిరీస్‌కు టీమిండియాలో నంబర్ 4?

## శ్రేయస్ ప్లేస్‌కై ముగ్గురు పోటీ



సంజు సామ్సన్




రియాన్ పరాగ్



తిలక్ వర్మ

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తుండగా టీం ఇండియా బ్యాట్స్‌మన్ శ్రేయాస్ అయ్యర్ గాయపడ్డాడు. ఆయన కోలుకోవడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. దీంతో దక్షిణాఫ్రికా సిరీస్‌కు అతని స్థానంలో ఎవరు వస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే పలువురు ప్లేయర్లు ఈప్లేస్‌కోసం పోటీ పడుతున్నారు. దక్షిణాఫ్రికాతో భారత్ తదుపరి వన్డే సిరీస్ నవంబర్ 30న స్వదేశంలో ప్రారంభమవుతుంది. అయ్యర్ స్థానంలో ఎవరు వస్తారనే దానిపై సెలక్షన్ కమిటీ ఇప్పటికే కసరత్తు చేస్తోంది. ఈ ప్లేస్‌కు ప్రధానంగా ముగ్గురు పోటీ పడుతున్నారు. వీరిలో సంజు సామ్సన్ ఉన్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో సంజు ఆఫార్మాట్‌లో పైవరుసలో బ్యాటింగ్ చేస్తాడని ప్రకటించడంతో అతనికి ఆ సిరీస్‌లో అవకాశం రాలేదు. ఇప్పుడు నంబర్ 4 ప్లేస్ ఖాళీగాఉంది కాబట్టి, సంజుకు అవకాశం ఇవ్వాలి. ముఖ్యంగా గత వన్డే సిరీస్‌లో అతను ప్రదర్శించిన ఫామ్‌ను పరిశీలిస్తే, ఇప్పటివరకు 16 వన్డేలు ఆడి 56.66 సగటుతో 510 పరుగులు చేశాడు. అతని పేరులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలుకూడా ఉన్నాయి. అయ్యర్ ప్లేస్‌లో సులభంగా నాలుగో స్థానంలోకి వచ్చి ఎక్కువ పరుగులు చేయగలడు. మరొకరు తిలక్ వర్మ. గత నెలలో ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌తో తిలక్ వర్మ ఓవర్‌నైట్ స్టార్ అయ్యాడు. 2023లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డేలో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 4 మ్యాచ్‌ల్లో కేవలం 68 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆసియా కప్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, అతను మంచి ఫామ్‌లో ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగే సిరీస్‌లో తిలక్ 4వ స్థానంలో బ్యాటింగ్‌ను బలోపేతం చేయగలడు. ఇక రియాన్ పరాగ్ గత ఏడాది శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. అయితే, గాయం కారణంగా అతను జట్టుకు దూరంగా ఉన్నాడు. కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఆడి తొమ్మిది ఓవర్లలో 15 పరుగులు చేసి 3 వికెట్లు తీసుకున్నాడు. అతను భారత్ తరపున తొమ్మిది టి20లు కూడా ఆడగా, ఆరు ఇన్నింగ్స్‌లలో 106 పరుగులు చేసి 4 వికెట్లు తీసుకున్నాడు. పరాగ్ నాల్గవ స్థానంలో బ్యాటింగ్ చేయగలగడంతో పాటు, అదనపు బౌలింగ్ కాకుండా జట్టుకు సమతుల్యతను అందిస్తాడు.

# పారా క్లైంబింగ్ ప్రపంచ కప్‌లో.. మణికందన్‌కు స్వర్ణం



**న్యూఢిల్లీ:** పారా క్లైంబింగ్ ప్రపంచ కప్-2025లో మణికందన్ కుమార్ స్వర్ణం సాధించాడు. ఫ్రాన్స్‌లోని లావల్‌లో జరిగిన పురుషుల ఆర్పీ2 విభాగంలో ఈ భారత ఆటగాడు అత్యున్నత స్థానాన్ని సంపాదించాడు. అక్టోబర్ 24-26 వరకు ఫ్రాన్స్‌లోని లావల్‌లో జరిగిన ఐఎఫ్ఎస్‌సి పారా క్లైంబింగ్ వరల్డ్ కప్ చివరి రోజున భారతదేశానికి చెందిన మణికందన్ కుమార్ 2025 సీజన్‌లో తన తొలి ప్రపంచ కప్ స్వర్ణాన్ని సాధించాడు. పురుషుల ఆర్పీ2 పోటీ పడుతున్న మణికందన్ అసాధారణ ప్రదర్శనతో జర్మనీకి చెందిన ఫిలిప్ ఫ్రోజెక్‌ను 44+ నుండి 44 తేడాతో ఓడించాడు. ఆస్ట్రియాకు చెందిన డేనియల్ వీనర్ 40 కాంస్య పతకాలతో రెండో స్థానంలో నిలిచాడు. కాగా మణికందన్ ఈ ఈవెంట్‌లో పలుసార్లు పతకం గెలుచుకున్నాడు. వాటిలో ఇటలీలోని ఆర్కోలో జరిగిన 2024 ఎడిషన్‌లో స్వర్ణం కూడా ఉంది. ఈ ఈవెంట్ యొక్క చివరి పతకాల పట్టికలో రికార్డు స్థాయిలో 18 దేశాలు చోటు దక్కించుకున్నాయి. ఫ్రాన్స్ ఐదు స్వర్ణాలు, రెండు కాంస్యాలతో అగ్రస్థానంలో నిలిచింది, జర్మనీ ఎనిమిది పతకాలతో అత్యధికంగా ఒక స్వర్ణం, ఐదు రజతాలు, రెండు కాంస్యాలు సాధించింది.

# ఆసియా యూత్ గేమ్స్.. రికార్డు బద్దలు కొట్టిన ధీనిధి



**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్ 2025లో భారత స్విమ్మర్ ధీనిధి దేశింగు 400 మీటర్ల ఫ్రీస్టైల్ రికార్డును బద్దలు కొట్టింది. ఫైనల్‌లో ఐదవ స్థానంలో నిలిచి తన రికార్డును మూడు సెకన్ల తేడాతో మెరుగుపరుచుకుంది. బహ్రెయిన్‌లో జరిగిన ఆసియా యూత్ గేమ్స్‌లో ధినిధి కొత్త జాతీయ రికార్డును నెలకొల్పింది. ధీనిధి 4:21.86 సెకన్లలో పూర్తి చేసి ఫైనల్‌లో ఐదవ స్థానంలో నిలిచింది. ఆమె 4:24.60 సెకన్ల రికార్డును మెరుగుపరుచుకుంది. ఇదే ఈవెంట్‌లో, దేశానికే చెందిన అదితి సతీష్ హెగ్డే 4:32.00 సెకన్లతో ఏడో స్థానంలో నిలిచింది. భారత బాలికల 4+100 మీటర్ల ఫ్రీస్టైల్ రిలే 4:05.73 సెకన్ల సమయంతో ఫైనల్‌లో చివరి స్థానంలో నిలిచింది. ఇక బాలురలో నితీశ్‌సాయి హరినాథ్ 50 మీటర్ల ఫ్రీస్టైల్ ఫైనల్‌లో 23.72 సెకన్లతో ఐదవ స్థానంలో నిలిచాడు. 400 మీటర్ల ఫ్రీస్టైల్ ఫైనల్‌లో ఈత కొట్టిన ధక్షన్ శశికుమార్ 4:00.87 సెకన్లతో ఏడో స్థానంలో నిలిచాడు. 100 మీటర్ల బటర్‌ఫ్లైలో, వేదాంత్ టాండలే 56.31 సెకన్లతో ఏడో స్థానంలో నిలిచాడు.

## ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్.. నవంబర్ 14 నుంచి

# గ్రేటర్ నోయిడాలో పోరు

**హైదరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. నవంబర్ 14 నుంచి 21 వరకు గ్రేటర్ నోయిడాలోని షహీద్ విజయ్ సింగ్ పథిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ మెగా ఈవెంట్ జరగనుంది. మొత్తం 18 దేశాల నుంచి 140 మందికి పైగా అగ్రశ్రేణి బాక్సర్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. వీరిలో ముగ్గురు ఒలింపిక్ పతక విజేతలు కూడా ఉండటం విశేషం. ఈ టోర్నమెంట్‌లో 20 మంది (10 మంది పురుషులు, 10 మంది మహిళలు)తో కూడిన బలమైన జట్టుతో భారత్ బరిలోకి దిగుతోంది. ఈ జట్టుకు మాజీ ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్ (51 కిలోలు), ప్రస్తుత ప్రపంచ చాంపియన్లు జాస్మిన్ లంబోరియా (57 కిలోలు), మీనాక్షి (48 కిలోలు), రెండుసార్లు ఆసియా చాంపియన్ పూజా రాణి (80 కిలోలు) వంటి స్టార్ మహిళా బాక్సర్లు నాయకత్వం వహిస్తున్నారు.

పురుషుల విభాగంలో ఈ సీజన్ ప్రపంచ కప్ టోర్నీల్లో పతకాలు సాధించిన హితేష్ (70 కిలోలు), అభినాష్ జమ్వాల్ (65 కిలోలు) వంటి బాక్సర్లు ఉన్నారు. జాదుమణి సింగ్ (50 కిలోలు), పవన్ బర్త్వాల్ (55 కిలోలు), సచిన్ (60 కిలోలు), సుమిత్ (75 కిలోలు), లక్ష య చాహర్ (80 కిలోలు), జుగ్నూ (85కిలోలు), నవీన్ కుమార్ (90కిలోలు), నరేందర్ (90+ కిలోలు) వంటి ఇతర భారత బాక్సర్లు కూడా తమ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు. మహిళల్లో ప్రీతి (54కిలోలు), పర్వీన్ (60కిలోలు), నీరజ్ ఫోగట్ (65కిలోలు), అరుంధతి చౌధరి (70కిలోలు) పోటీ పడుతున్నారు.

ఈ ఫైనల్స్‌లో మూడు పారిస్ ఒలింపిక్ పతక విజేతలైన దక్షి ణ కొరియాకు చెందిన ఏజి ఇమ్, చైనీస్ తైపీకి బాక్సర్లు వూ షిహ్‌యీ, చెన్ నీన్‌చిన్ బరిలో నిలిచారు. వీరితో పాటు వివిధ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో స్వర్ణాలు సాధించిన పలువురు కూడా బరిలో నిలవడంతో పోటీ స్థాయి మరింత పెరగనుంది. ప్రపంచంలోని అత్యుత్తమ బాక్సర్లు స్వదేశంలో పోటీ పడటం మన దేశ బాక్సర్లకు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఒక అద్భుతమైన అవకాశమని బీఎఫ్ఐ అధ్యక్షుడు అజయ్ సింగ్ పేర్కొన్నారు.

ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌కు ఆతిథ్యం ఇవ్వడం భారత బాక్సింగ్‌కు గర్వకారణం. ప్రపంచ స్థాయిలో మేము ఎంత ఎదిగామో ఇది ప్రతిబింబిస్తుంది. ప్రపంచంలోని అత్యుత్తమ దేశాలను, ఒలింపిక్ పతకవిజేతలను ఇక్కడ పోటీకి తీసుకురావడం కేవలం గౌరవం మాత్రమే కాదు, బాక్సింగ్ పవర్‌హౌస్‌గా భారత్ పెరుగుతున్న స్థాయికి నిదర్శనం అని అన్నారు. ఈ వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్ సీజన్ మొత్తంలో జరిగిన గ్లోబల్ సిరీస్‌కు ముగింపు పలకనుంది. సీజన్‌లో అత్యధిక ర్యాంకు సాధించిన అథ్లెట్లు పది వెయిట్ కేటగిరీల్లో ట్రోఫీ కోసం పోటీపడతారు.

# వరల్డ్ టేబుల్ టెన్నిస్-2025 ఫైనల్స్‌కు మనుష్-దియా అర్హత

## తొలి భారతీయ జంటగా రికార్డు



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్-2025 ఫైనల్స్‌కు అర్హత సాధించిన తొలి భారతీయ జంటగా మనుష్ షా-దియా చిటాలే నిలిచారు. ఇది భారత టేబుల్ టెన్నిస్‌కు చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. మంగళవారం తాజా వరల్డ్ టేబుల్ టెన్నిస్ సిరీస్ ఫైనల్స్ రేస్ ర్యాంకింగ్స్ ప్రకారం, మనుష్-దియా జంట డిసెంబర్ 10 నుండి 14 వరకు చైనాలోని హాంకాంగ్‌లో జరిగే సంవత్సరాంతపు ఈవెంట్‌లో స్థానం నిర్ధారించిన ఐదవ మిక్స్‌డ్ డబుల్స్ జట్టుగా నిలిచింది. అలాగే స్టార్ కంటెండర్ మస్కట్ (నవంబర్ 17-22) ముగింపులో డబ్ల్యూటిటి సిరీస్ ఫైనల్స్ రేస్ ర్యాంకింగ్‌లు డబ్ల్యూటిటి ఫైనల్స్‌కు స్వయంచాలకంగా అర్హత సాధించే ఏడు జతలను నిర్ణయిస్తాయి. ఎనిమిదవ స్థానాన్ని హోస్ట్ వైల్డ్‌కార్డ్ జత తీసుకుంటుంది. ఈ సీజన్‌లో, షా మరియు చిటాలే ట్యూనిస్‌లో డబ్ల్యూటిటి కాంటెండర్ టైటిల్‌ను గెలుచుకున్నారు. అలాగే బ్రెజిల్‌లోని ఫోజ్ డో ఇగువాకులో జరిగిన డబ్ల్యూటిటి స్టార్ కాంటెండర్ ఈవెంట్‌లో రన్నరప్‌గా నిలిచారు. తాజా ఐటిటిఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఈ భారత జంట ఎనిమిదో స్థానంలో ఉంది. డబ్ల్యూటిటి ఫైనల్స్ మొదటిసారి 2021లో జరిగాయి. మొదటి నాలుగు ఎడిషన్ల మాదిరిగానే, ఈ సంవత్సరం ఈవెంట్‌లో కూడా సింగిల్స్ విభాగాలలో టాప్ 16 మంది పురుషులు, మహిళలు పోటీపడతారు. అయితే, 2023, 2024 ఎడిషన్లలో భాగమైన పురుషులు, మహిళల డబుల్స్ విభాగాలను హాంకాంగ్‌లో మిక్స్‌డ్ డబుల్స్ ద్వారా భర్తీ చేయనున్నారు.


కృషి మరియు రైతుల కళ్యాణ మంత్రాలయం
భారత ప్రభుత్వం

"ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వాతావరణ విపత్తుల నుండి కష్టపడి పనిచేసే మన రైతు సోదరులు మరియు సోదరీమణుల ప్రయోజనాలను రక్షించడంలో చాలా ప్రభావవంతంగా ఉందని రుజువు చేస్తోంది. కోట్లాది మంది రైతులు దాని ప్రయోజనాలను పొందుతున్నారు."
– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి






నా పాలసీ నా చేతిలో

- ఖరీఫ్ 2025 పంట బీమా పాలసీని పొందండి
- రాబోయే రబీ సీజన్‌లో కూడా పంట బీమా పొందేలా చూసుకోండి

పంటల బీమా చేయించుకోండి, రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసుకోండి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన 9 ఏళ్ళలో సాధించిన విజయాలు
- 82+ కోట్ల రైతుల దరఖాస్తులు వచ్చాయి
- ₹1.93+ లక్షల కోట్ల విలువైన క్లెయిమ్‌లు స్వీకరించబడ్డాయి, అందులో ₹1.89+ లక్షల కోట్లు రైతులకు చెల్లించబడ్డాయి.
- 23+ కోట్ల రైతుల దరఖాస్తులకు పంట బీమా ప్రయోజనాలు లభించాయి
- జాతీయ పంట బీమా పోర్టల్ ద్వారా పారదర్శక మరియు త్వరిత క్లెయిమ్ పరిష్కారం

దేశవ్యాప్తంగా హెల్ప్‌లైన్ 14447

నా పాలసీ నా చేతిలో
పాలసీ రసీదు పంపిణీ కార్యక్రమం
01 అక్టోబర్ నుండి 31 అక్టోబర్, 2025

మీ గ్రామంలో నిర్వహించబడే శిబిరం మరియు పంటల బీమా పాఠశాలలకు హాజరు కావాలి
- మీ పంట బీమా పాలసీని పొందండి
- పంట నష్టం, క్లెయిమ్‌లు మరియు ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను నివేదించే ప్రక్రియను తెలుసుకోండి
- రాబోయే రబీ సీజన్‌లో పంట బీమా కోసం పూర్తి ప్రక్రియ మరియు మార్గదర్శకత్వాన్ని కూడా పొందండి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన

బీమా భాగస్తులు AIC | Chola MS | ICICI Lombard | Kshema | Oriental Insurance | RELIANCE GENERAL INSURANCE | SBI general | Universal Sompo General Insurance

యోజనకు సంబంధించిన మరింత సమాచారం కోసం సంప్రదించండి

సమీప వ్యవసాయ శాఖ కార్యాలయం | జనసేవా కేంద్రం | క్రాప్ ఇన్సూరెన్స్ యాప్ https://play.google.com | పోస్ట్ ఆఫీస్ | బ్యాంక్ బ్రాంచ్ | @PMFBY

యోజనకు సంబంధించిన అధిక వివరాల కోసం QR కోడ్ స్కాన్ చేయండి


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# సంఘంపాలెంలో పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే



**కొత్తపేట , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :** మొంథా తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రజల ప్రాణాలు, ఆస్తులు సురక్షితంగా ఉండేలా ప్రతి స్థాయిలో ముందస్తు చర్యలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాబోయే విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధమైందని ఆయన తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే మండలంలోని వానపల్లి శివారు సంఘంపాలెం పునరావాస కేంద్రాలను ఆర్డీవో శ్రీకర్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పూరిగుడిసెలు, రేకు షెడ్లు, శిథిల ఇళ్లలో నివసిస్తున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో మొత్తం 111 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, అందులో రావులపాలెంలో 42, ఆత్రేయపురం లో 21, ఆలమూరు లో 22, కొత్తపేటలో 26 కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఇక నియోజకవర్గ ప్రజలతో పాటు ఇతర జిల్లాలకు చెందినవారిని కూడా ఈ కేంద్రాలకు తరలిం చినట్లు చెప్పారు. రావులపాడు పునరావాస కేంద్రంలో నంద్యాల జిల్లాకు చెందిన 90 కుటుంబాలు ఆశ్రయం పొందుతున్నాయని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నవారికి స్వయంగా ఎమ్మెల్యే భోజనం వడ్డించారు. శిథిల ఇళ్లలో ఉన్నవారు వెంటనే పునరావాస కేంద్రాలకు తరలివచ్చి సురక్షితంగా ఉండాలని సూచించారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులు తమ పశువులను సురక్షిత ప్రాం తాలకు తరలించాలని సూచించారు. మంగళవారం రాత్రి తుఫాను తీరం దాటనున్న నేపథ్యంలో అన్ని ముం దస్తు చర్యలు పూర్తయ్యాయని, ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి కార్యకర్తలందరికీ ఆయన సూచించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలి. ఎవరికైనా సహాయం అవసరమైతే నన్ను నేరుగా సంప్రదించవచ్చు,అంటూ ఎమ్మెల్యే సెల్ నెంబర్ లు 98492 43777,80082 43777 తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, కంఠంశెట్టి శ్రీనివాస్, పల్లి భీమరావు, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్‌కు 800 ఎకరాల్లో మినప పంట నష్టం : వ్యవసాయశాఖాధికారి లక్ష్మి



**గండేపల్లి , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :** గండేపల్లి మండలం తాళ్లూరు,యల్లమిల్లి గ్రామాల్లో మొంథా తుఫాన్ కారణంగా వర్షాలకు దెబ్బతిన్న మినప పంటను మండల వ్యవసాయ శాఖాధికారి జె.లక్ష్మి రైతులతో కలిసి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ గండేపల్లి మండలంలో 1037 ఎకరాల్లో మినుము పంట సాగు చేయగా ఇప్పటికీ సుమారు 200 ఎకరాలలో పంట పూర్తికాగా 800 ఎకరాలకు పైగా సాగు వర్షానికి గురవుతున్నట్లు ప్రస్తుతానికి అంచనా వేయడం జరిగిందని తెలిపారు.అందులో భాగంగా యల్లమిల్లి తాళ్లూరు గ్రామాల్లో సందర్శించినప్పుడు అక్కడక్కడ మినుము మొక్కలు గింజల నుంచి రావడం గమనిం చడం జరిగిందని దానికి శాస్త్రవేత్తలను సలహా మేరకు వర్షం తగ్గినతర్వాత 5శాతం ఉప్పు ద్రావణాన్ని పైరు మీద పిచికారి చేసుకుంటే మొలక శాతం తగ్గుతుందని సూచించారని దీనిని రైతులు గమనించి వర్షం తగ్గు ముఖం పట్టగానే తప్పనిసరిగా పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో యల్లమిల్లి రైతు సుంకవల్లి వీరవెంకట సత్యనారాయణ (సి.ఎం), తాళ్లూరు రైతులు ఏఈఓ చంద్రమౌళి,విఏఏ శ్రీను,విహెచ్ ఏలావణ్య పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించలేదు

**- మత్స్యకారులు ఆవేదన**
**- భోజనాలు వచ్చేస్తున్నాయి ఆగండి**



**యు.కొత్తపల్లి , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :** వెూంథా తుఫాను ప్రభావంతో మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో సౌకర్యాలు కల్పించలేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు తరలి రావాలని విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే ఉప్పాడ శివారు మాయ పట్నంలోని మత్స్యకారులకు పునరావాస కేంద్రాలలో తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయ లేదని, పిల్లలకు, వృద్ధులకు పాలు ఆహారం ఏర్పాటు చేయలేదన్నారు. పునరావాస కేంద్రంలో అన్ని వసతులు ఏర్పాటు చేశామని చెప్పడంతో వెళ్లడం జరిగిందని, అల్పాహారంగా ఇచ్చే ఉప్మా కూడా మరొక చోటకు తరలించడం జరిగిందని చెప్పారన్నారు. మూలపేట జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో భోజనాలు అరాకొరగానే అందించారని కేంద్రం వద్దకు వచ్చిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. భోజనాలు వచ్చేస్తున్నాయి ఆగండి ఆగండని అధికారులు చెప్పడంతో పునరావాస కేంద్రానికి వచ్చిన వారు విస్మయం వ్యక్తం చేశారు.

# పునరావస కేంద్రాలలో సహాయక చర్యలు ముమ్మరం

**- తుఫాను బాధితులతో కలిసి ఎమ్మెల్యే నానాజీ భోజనం**
**- లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు**



**కాకినాడ రూరల్ , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :** "మొంథా తుఫాన్ ప్రభావం పునరావస కేంద్రాలలో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరంగా చేయడమే కాకుండా లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజల సురక్షిత నివాసమే లక్ష్యంగా తుఫాను బాధితులను కలిసి వివరాల సేకరించారు. మంగళవారం రూరల్ మండలం తూరంగి, పగడాల పేట ,పగడాల పేట గల పునరావాస కేంద్రంలో ఉన్న తుఫాన్ బాధితులతో కలిసి భోజనం చేశారు. జన సైనికులతో కలిసి తుఫాన్ షెల్టర్ల వద్ద ఏర్పాటుచేసిన పునరా వాస కేంద్రాలను స్వయంగా పరిశీ లించారు. ఎమ్మార్వో కుమారి గారు ఇప్పటికే తరలించిన కుటుంబాల సంఖ్య, షెల్టర్ కేంద్రానికి చేరుకున్న ప్రజల వివరాలు, ఆహారపానీయాల సరఫరా వంటి అంశాలపై పూర్తి సమాచారం సేకరించారు. ప్రస్తుతం తుఫాన్ తీవ్రత దృష్ట్యా లోతట్టు ప్రాం తాల వారు పునరావాస కేంద్రం లో సురక్షితంగా నివసిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, పంచాయతీ, వైద్య, విద్యుత్, పోలీసు శాఖల సమన్వయంతో త్రాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు, ఆహారం, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆయన వెంట మండల ప్రజాపరిషత్ అధికారి పసుపులేటి సతీష్, డిప్యూటీ ఎండిఓ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు పిడుగు పాండురంగా రావు,ఓటమికార్యకర్తలు పాల్గొన్నారు.

# తీరంపై మొంథా పంజా

**- కోతకు గురైన తీరం**
**- దెబ్బతిన్న ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్**



**యు.కొత్తపల్లి , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :** మండలంలోని తీరప్రాంత గ్రామాలపై మొంథా తుఫాను పంజా విసిరింది. తుఫాను ప్రభావంతో ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలు తీరప్రాంతంపై విరుచుకుపడింది. దీంతో మత్స్యకారులు గృహాలు కూడా కోతకు గురయ్యాయి. కెరటాల తాకిడితో బీచ్ రోడ్ కు రక్షణగా వేసిన బండరాళ్ళు సైతం రోడ్డు పై చెల్లాచెదురుగా పడ్డాయి. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రహదారులతోపాటు గ్రామాల్లోని వీధులు చెరువులను తలపిస్తున్నాయి. అధికారులు, స్థానిక నాయకులు అప్రమత్తంగా నిరంతరం తీరప్రాంతంలో పర్యటించి పర్యవేక్షించారు. మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు తరలించారు. భోజనాలు, పలహారం సౌకర్యాలు కల్పించి పర్యవేక్షించారు.

# రౌతులపూడిలో జెసిబితో కచ్చా డ్రైన్ ఏర్పాటు



**రౌతులపూడి , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :** మండల గ్రామమైన రౌతులపూడి ఎస్సీ కాలనీలో జలమయమైన రోడ్లు ను జెసిబి సహాయంతో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీరామచంద్రమూర్తి పర్యవేక్షణలో చర్యలు చేపట్టారు.

కాల్వనుతీసి నీటిని మళ్ళించారు. ఆ కాలనీలో ఉన్న ఇళ్లను, డ్రైనేజీ పనులను తహసిల్దార్ ఎస్.వి.నరేష్ పరిశీలించారు.

# మొంథా తుపాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎంపీ, ఎమ్మెల్యే



**తుని , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :** తుని నియోజకవర్గంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే యనమల దివ్య, సీనియర్ నాయకులు యనమల రాజేష్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, విస్తృత పర్యటనలు చేసి ప్రజలందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని ప్రజలందరూ అధికారులకు నాయకులకు సహకరించాలన్నారు .మొంథా తుఫాన్ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తుని నియోజకవర్గ అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమీక్షలు నిర్వహించి, విస్తృతమైన ఏర్పాట్లు చేశారన్నారు . లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ ఎటువంటి పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని ప్రభుత్వ విప్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య పేర్కొన్నారు. తుని నియోజకవర్గ పరిధిలో గల మూడు మండలాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తొండంగి మండల వ్యాప్తంగా మొత్తం 37 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, తాగునీరు, భోజన ఏర్పాట్లకు సంబంధిం చి అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. తుఫాను పట్ల మత్స్యకారులు అజాగ్రత్తగా ఉండొద్దని తక్షణమే ఆయా గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. తుఫానుతీవ్రత అధికంగా ఉంటుందనే వాతావరణ కేంద్రాల హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకార గ్రామాల ప్రజలు తుఫాన్ ప్రభావాన్ని తేలికగా తీసుకోవద్దని ఆమె సూచించారు. తుని నియోజకవర్గంలో తుఫాన్ సహాయక చర్యల పరిరక్షణకు సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల్లో జనరేటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం రాకుండా విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెనుగాలుల బీభత్సానికి కూలి పోయే చెట్లను తొలగించేందుకు జెసిబిలను ఏర్పా టు చేస్తామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను, పాడుపడ్డ ఇళ్లలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎవ్వరు భయపడవద్దని, అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. తాండవ నది తీరం వెంబడి నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రెల్లి పేట, ఇసుకలపేట తదితర ప్రాంతాల్లో ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగిన సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. కోటనందూరు మండలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తుఫాన్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తు న్నారు. తెలుగుదేశం నాయకులు, అధికారులు తాండవ నది తీరం వెంబడి గల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ప్రజలెవరు బయటకు రావద్దని ఇంటి వద్ద సురక్షితంగా ఉండాలని సూచించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రభుత్వ యంత్రాంగం మీ కోసమే పని చేస్తుంది : ఎమ్మెల్యే గిడ్డి**



**అంబాజీపేట, ( పి.గన్నవరం ) , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త )** మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఎదురుగాలుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ అధైర్యపడవద్దని, అధికార యంత్రాంగం అంతా మీ కోసమే పని చేస్తుందని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. నియోజవర్గంలోని అంబాజీపేట,పి.గన్నవరం, మామిడికుదురు, అయినవిల్లి మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఎమ్మెల్యే గిడ్డి మంగళవారం పరిశీలించారు.పి.గన్నవరం మండలంలోని ముంగండ హై స్కూల్, పి.గన్నవరం ఎంపీపీ స్కూల్లో మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో ఉన్న వాళ్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ప్రజలకు సంభవించగల నష్టాల గురించి వివరించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో తప్పనిసరిగా ఉండాలని ప్రజలకు సూచించారు. అనంతరం బాధితులకు స్వయంగా భోజనం వడ్డించివారి పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. గంగలకుర్రు అగ్రహారంలో ఏర్పాటు చేసిన పనుల శిబిరంలో సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ అల్లాడ రవి ఆధ్వర్యంలో 150 మందికి సాయంకాలం అల్పాహారం ఏర్పాటు చేశారు.

# అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డి.జి.ఎం పవన్ కుమార్**



**గండేపల్లి , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :** అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూరంపాలెం పవర్ గ్రిడ్ డీజీఎం పవన్ కుమార్ అన్నారు.అవినీతి అవగాహన వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు - 2025 లో భాగంగా ఉద్యోగస్తులకు కళాశాల,హైస్కూల్ విద్యార్థులకు "విజిలెన్స్ మనందరి సంయుక్త భాద్యత" అనే అంశంపై వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గ్రామస్తులకు అవగాహనా సదస్సులు నిర్వహించి జాగృతం చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ఉద్యోగస్తులందరితో అవినీతి నిర్మూలనపై సమీకృత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

# అధిక వర్షాలకు రైతులు జాగ్రత్తలు పాటించండి : ఏరువాక శాస్త్రవేత్తలు



**నిడదవోలు , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు, వివిధ దశల్లో ఉన్న సార్వా వరికి శాస్త్రీయ పద్ధతులు పాటించి, పంటను కాపాడుకోవాలని, పంటకు తీసుకోవలసిన జాగ్రత్తలను జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహారావు వివరించారు. నిడదవోలు మండలంలో సమిశ్రగూడెం, రావిమెట్ల, నిడదవోలు, కంసలిపాలెం, శింగవరం తదితర గ్రామాల్లో ఏరువాక శాస్త్రవేత్తలు డా. చల్లా వెంకట నరసింహారావు, డా. మానుకొండ శ్రీనివాస్, ఏ ఓ సత్యనారాయణ, వి ఏ ఏ బాలాజీ, గ్రామ రైతులు సంయుక్తంగా పలు గ్రామాల్లో సార్వా వరి పంటలను పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు

# సమన్వయంతో తుఫాన్ ను సమర్థంగా ఎదుర్కొంటాం

**- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**



**కె గంగవరం , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త )** ప్రకృతి విపత్తు సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అండగా ఉండి ప్రజలను ఆదుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలోని పామర్రు, కూళ్ల, సుందరపల్లి, మసకపల్లి తదితర గ్రామాల్లో తుఫాను ప్రభావిత ప్రాంతాలు, పునరావాస శిబిరాలను మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం పరిశీలించారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ సలాది రమేష్, గంగవరం మండల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, రామచంద్రపురం పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, మరివాడ సూరిబాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పురావాస శిబిరంలో ఉన్న బాధితు లతో మాట్లాడి అక్కడ అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తుఫాన్ సహాయక చర్యలను స్వయంగా పరిశీలించారు. ఈ రాత్రికి వాయుగుండం తీరం దాటే అవకాశం ఉన్నందున అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. ముందస్తు రక్షణ చర్యలుగా తుపాను ముప్పు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ప్రజలకు ధైర్యం చెప్పారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ పునరావాస కేంద్రంలో వైద్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా వృద్ధులకు, పిల్లలకు, గర్భిణీ స్త్రీల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందన్నారు.

**సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రొట్టెలు, దుప్పట్లు, బిస్కెట్లు పంపిణీ**

తుఫాను పునరావాస శిబిరాల్లో ఉన్న బాధితులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సమకూర్చిన దుప్పట్లు,రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు, తినుబండారాలు పంపిణీ చేశారు. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఈ వస్తువులు పంపిణీ చేసినట్టు సత్యం తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ పాలు పంచుకుంటుందన్నారు.

ఈ వస్తువుల కిట్టు ను మంత్రి సుభాష్, పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తుఫాన్ ను సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికారులు, కూటమి నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముందస్తు చర్యలుగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మొంథా తుఫానుకు అతలాకుతలమైన దృశ్యాలు



ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్డు



రాజోలు మెయిన్ రోడ్డు లో బిల్డింగ్ పై పడిన చెట్టు



పుల్లేటికుర్రు గ్రామం కదలి వారి పాలెం లో రోడ్డు పై పడిన కొబ్బరిచెట్టు

## ప్రభావం మొదలు అయ్యింది


ఈదురు గాలులకు అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామం కదలి వారి పాలెం లో కొబ్బరి చెట్టు రోడ్డు పై పడిన దృశ్యం... ట్రాఫిక్ స్థంభించడంతో రోడ్డుపై నిలిచిన వాహనాలు



పాసర్లపూడి గ్రామంలో కొండాలమ్మ చింత సెంటర్లో చెట్టు కూలడంతో ధ్వంసమైన ఆటోలు




మొగలికుదురు గ్రామంలో చెట్టు పడడంతో ధ్వంసమైన కారు



అప్పనపల్లి పాసర్లపూడి మెయిన్ రోడ్ పై భారీ చెట్లు నేలకూలిని దృశ్యం



ఉప్పాడ లో ఎగసిపడుతున్న అలలు



అమలాపురం పద్మిని పేటలో ఇంటి పై పడిన కొబ్బరి చెట్టు




నగరం గ్రామంలో యూనియన్ బ్యాంకు సమీపంలో కొబ్బరి చెట్టు విద్యుత్ తీగలపై పడడం తో విరిగిన విద్యుత్ స్తంభం



జొన్నాడ వారి పేటలో నేలకొరిగిన పూరిల్లు



పిఠాపురం చర్చి సెంటర్లో విరిగి పడిన చెట్టు





## తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తగిన చర్యలు

**- ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి : జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు**



**ఆత్రేయపురం, అక్టోబర్ 28 ( ప్రభాతవార్త )**

మొంథా తుఫాను విపత్తును ఎదుర్కోవడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వ ంలో ముందస్తు చర్యల్లో భాగంగా అధికార యంత్రాంగాన్నంతా సమాయత్తం చేయటం జరిగిందని ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, మంగళవారం మండలంలోని ప్రతి గ్రామంలో పాఠశాలలో తుఫాను పునరావాస కేంద్రాలకు తాటాకు ఇళ్లు లో ఉన్న వారిని ఆత్రేయపురం మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు వెచ్చా అనిల్ కుమార్,లతో కలసి భోజన వసతి కల్పించారు. అనంతరం కరుటూరి మాట్లాడుతూ ఇప్పటికే పూరి గుడిసెలు,రేకు షెడ్లలో,శిథిలమైన ఇళ్లలో ఉంటున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు.అలాగే చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వృద్ధులు, వ్యాధిగ్రస్తులు కావలసిన మందులను దగ్గర ఉంచుకోవాలన్నారు. ఎం పి డి వొ,బి కే ఎస్ ఎస్ వెంకట రామన్ మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లో 21చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. మంగళవారం రాత్రి తుఫాను తీరం దాటనున్న నేపథ్యంలో అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అధికారులతో పాటు కూటమి నాయకులు, అంకంపాలెం, మెర్లపాలెం, ఆత్రేయపురం, ఉచ్చిలి, వద్దిపర్రు, వెలిచేరు, బొబ్బర్లంక గ్రామాల్లో సర్పంచులు గెద్దం సుధా రాజు, జుజ్జువరపు శ్యామల శ్రీహరి, వేముల శ్రీనివాస్, నరాల శెట్టి సుబ్బలక్ష్మి వెంకన్న, ముత్తా బత్తుల రాజు, మెర్ల శ్రీరామ చంద్రమూర్తి, ఉర్రింకల త్రిమూర్తులు మిరమ్మ, ఎంపీటీసీ మట్ట వెంకటేశ్వర ప్రసాద్ లక్ష్మీ, తెలుగు యువత ఉపాధ్యక్షులు సల్లపూడి పవన్, గ్రామ పార్టీ అధ్యక్షులు వాకలపూడి పవన్, ముదునూరి నరేంద్ర కుమార్, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, కుటమి నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు అందరూ ప్రజల సేవలో నిమగ్నమై ఉన్నారు.

## వాడపల్లి కి భారీ వర్షంలోనూ తగ్గనిభక్తులు..మొంథా తుపాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి : డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రదరరావు

**ఆత్రేయపురం , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :**

కోనసీమ తిరుమలగా వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి మంగళవారం వర్షాన్ని చైతం లెక్కచేయకుండా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఏడువారాలు పూర్తి అయిన భక్తులు వసంత మండపంలో అష్టోత్తర పూజలు, నిత్య కళ్యాణం లలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం అన్నప్రసాదాలు స్వీకరించారు.మొంథా తుపాను పట్ల ఆలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని భోజనం వసతికి ప్రత్యేక ఏర్పాట్లు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆదేశాలతో పాత అన్నదాన భవనంలో భోజనాలు వడ్డన చేసారు. దీంతో భక్తులు ఆనందం వ్యక్తం చేసారు.అలాగే ఆలయంలో లోపల గాని మాడ వీధుల్లో గాని టెంట్లు ఎక్కడ కూడా భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రాజమండ్రికి చెందిన నాదేళ్ల



సుబ్రహ్మణ్యం లక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకా నికి రూ. 50, 116లు. విరాళంగా అందించారు. వారికి ఆల య అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సీనియర్ అసిస్టెంట్ మనోజ్, స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

## పునరావాస కేంద్రాల ను పర్యవేక్షించిన ఎంపీ సానా ,ఎమ్మెల్యే కొండబాబు

**- తీర ప్రాంతంలో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :**

మొంథా తుఫాను నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఇతర అధికారులతో కలిసి కాకినాడ పట్టణం ఏటిమొగ, దుమ్ములుపేటబీ పర్లోవపేట ఏఎంజీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం, తాళ్ళరేవు మండలం గాడిమొగ ఇతర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాకినాడ పట్టణంలో పునరావాసక కేంద్రాలకు తరలించిన ప్రజల కోసం కాకినాడ సూర్యకళామందిరం ప్రక్కన సిద్ధం చేసిన భోజన పదార్థాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం కాకినాడ పట్టణం దుమ్ములుపేట తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజల కోసం పర్లోవపేట ఏఎంజీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ప్రజలకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు స్వయంగా మధ్యాహ్నం భోజనం వడ్డించారు. అనంతరం కాకినాడ జిల్లా తాళ్ళరేవు గాడిమొగ ధీరుబాయ్ అంబానీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు భోజన పదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ మొంథా తుఫాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో 18 మండలాల్లో 67 గ్రామాలు, 5 పట్టణ ప్రాంతాల్లో తుఫాను ప్రభావం ఉందన్నారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసేమన్నారు. జిల్లా వ్యాప్తంగా 401 పునరావాస కేంద్రాలు సిద్ధం చేయగా, ఇప్పటికే 76 కేంద్రాలు ప్రారంభించా మన్నారు. కాకినాడ పట్టణంలో 16 పునరావాస కేంద్రాల్లోకి లోతట్టు ప్రాంత ప్రజలను తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారయంత్రాంగం పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారులతో సహకరించి, ప్రజలు పునరావాస కేంద్రాలకు



వెళ్లాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాల్లోని ప్రజలు ఇబ్బందులు పడకుండా నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాను కారణంగా మంగళవారం సాయంత్రం నుంచి అధిక వర్షాలు, అధిక వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు పునరావాస కేంద్రాలను విడిచి వెళ్ళరాదన్నారు. తీరం సమీపిస్తున్న కొద్ది తుఫాను తీవ్రత అధికంగా ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ప్రజలేవరు బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సూచించారు. ఈ పరిశీలనలో కాకినాడ కమిషనర్ కెపీ.సుధాకర్, జిల్లా కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, తాళ్ళరేవు తహసీల్దార్ పి.త్రినాథ్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలకు ధైర్యం కల్పిస్తున్నాం..పునరావాస కేంద్రాలను పరిశీలించిన నియోజకవర్గ ప్రత్యేక అధికారి జయచంద్ర గాంధీ

**అంబాజీపేట , అక్టోబర్ 28 ( ప్రభాతవార్త ) :**

మెంథా తుపాను తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలకు మనోధైర్యం కల్పించే బాధ్యత అధికారులదేనని, గ్రామాల్లో ప్రమాదభరితంగా ఉన్న గృహాలను గుర్తించి ఆయా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకున్నామని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్డిఏ పీడీ, నియోజకవర్గం ప్రత్యేక అధికారి జయచంద్ర గాంధీ తెలిపారు. అంబాజీపేట మండలంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను ఆయన జిల్లా వ్యవసాయాధికారి బోసు బాబు,తహసిల్దార్ బి. చినబాబులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జయచంద్ర గాంధీ విలేకర్లతో మాట్లాడుతూ నియోజవర్గంలోని అయినవిల్లి,అంబాజీపేట,పి. గన్నవరం మండలాల పరిధిలో 280 పునరవాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం మూడు మండలాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో 300 కుటుంబాలకు పైగా ఉన్నట్లు ఆయన తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి విద్యుత్, తాగునీరు, వైద్యం,భోజన వసతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. తుఫాన్ తీవ్రత అధికంగా ఉండడంతో రహదారులు భవనాలు, భవనాలు, ఇళ్లపై చెట్లు విరుగుపడుతున్నాయని తక్షణమే తొలగించేందుకు విద్యుత్ శాఖ, ఆర్అండ్బీ, పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖలు పనిచేస్తున్నాయన్నారు. అనంతరం పుల్లేటికుర్రు జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి నివాసితులతో మాట్లాడారు. ప్రత్యేకాధికారి వెంటఎంపీడీవో బి.మమత, డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్, ఎస్ఐ కె. చిరంజీవి,సర్పంచ్ జల్లి బాలరాజు, అధికారులు, వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, కోటమ నాయకులు దాసరి వెంకట సత్యనారాయణ, పబ్బినీడి రాంబాబు, పెదపూడి శ్రీను, దొమ్మేటి



సురేష్,వీరా రవి, బొరుసు రాజా, నేదునూరి పెద్దిరాజు, దాసరి శ్రీను, తదితరులు ఉన్నారు.

**కూలిన పూరిపాక, నేలకొరిగిన చెట్లు :**

తుఫాన్ ప్రభావంతో బలంగా వీస్తున్న గాలులకు మండలం పల్లి గ్రామాల్లో కొబ్బరి చెట్లతో పాటు భార్య వృక్షాలు నేలకొరుగుతున్నాయి. రహదారులపై బడిన కొబ్బరి చెట్లను తొలగించేందుకు సహాయక సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps